నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సోమవారం | 26 మార్చి 2018 | విజయవాడ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత రుతువు, చైత్ర మాసం, శుక్ల పక్ష తిథి : దశమి తె. 2.28, పునర్వసు మ.12.24, వర్జ్యం రా.7.51 నుంచి 9.21 వరకు, రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ. 2.46 నుంచి 3.34 వరకు సూర్యోదయం : ఉ.6.19 గం; సూర్యాస్తమయం: సా. 6.25 గం.

ఆరోగ్య భారతావనే లక్ష్యం

అంబేడ్కర్ కృషి మనకు స్ఫూర్తి : మన్‌కీ బాత్‌లో నరేంద్ర మోడీ

- రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి
- 14 నుంచి మూడు వారాల పాటు గ్రామ స్వరాజ్ అభియాన్
- జూన్ 21న ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం
- యువకులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి
- 'ఎగ్జామ్ వారియర్' స్పందన నా హృదయాన్ని తాకింది: మోడీ



న్యూఢిల్లీ : దేశ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు చెబుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆల్ ఇండియా రేడియోలో 'మన్ కీ బాత్' ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయం, ఆరోగ్యం, పంటల గిట్టుబాటు ధరలు, యోగా తదితర అంశాల గురించి ఆయన ప్రస్తావించారు. సరికొత్త భారతావని సృష్టించడానికి దేశ ప్రజలందరూ సహకరించాల్సిందిగా ఆయన పిలుపు ఇచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల సాధన కోసం మన వంతు కృషి చేయాలని అన్నారు.

మోడీప్రస్తావించిన పలు అంశాలు ఆయన మాటల్లోనే.. ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవాలకు హాజరైన ఆసియాన్ దేశాల కళాకారులు రామాయణాన్ని ప్రదర్శించేందుకు ఆసక్తి చూపారు. రామాయణం మన దేశ ప్రజలకు మాత్రమే కాదు. ఆసియన్ రీజియన్ వారికి కూడా స్ఫూర్తి అన్నారు. 1930-40 కాలంలో ప్రపంచమంతా రెండో ప్రపంచ యుద్ధం, విభజన, ప్రచ్ఛన్న యుద్ధం గురించి మాట్లాడుకున్నారని, ఒక వ్యక్తి మాత్రం ఐక్యత గురించి మాట్లాడారు. ఆయనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్. ఆశయ సాధన కోసం ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆయన జయంతికి నివాళిగా గ్రామ స్వరాజ్ అభియాన్‌ను దేశమంతా ఏప్రిల్ 14 నుంచి మే 5 వరకు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా పట్ల అవగాహన కలిగేలా ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలి. యోగా వల్ల ఫిట్‌గా ఉండడమే కాదు.. ఆరోగ్యంగా కూడా ఉంటామని మోడీ అన్నారు. యోగేశ్ భద్రేష అనే వ్యక్తి యువత ఆరోగ్యం గురించి 'మన్ కీ బాత్'లో ప్రస్తావించాల్సిందిగా కోరారని గుర్తు చేసిన ప్రధాని, అందుకే తాను ఫిట్ ఇండియా గురించి మాట్లాడాలని నిర్ణయించుకున్నాను. యువత తమ ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకునేందుకు ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించాలని సూచించారు. 'ఎగ్జామ్ వారియర్ (రచయిత మోడీ) పుస్తకానికి వచ్చిన స్పందన నా హృదయాన్ని తాకింది. అసోంలోని కరీంజంగ్ ప్రాంతానికి చెందిన రిక్షా తొక్కే వ్యక్తి అహ్మద్ అలీ. పేద చిన్నారుల కోసం ఆయన తన కష్టార్జితంతో తొమ్మిది పాఠశాలలను కట్టించారు. భారతీయుడి శక్తి ఏమిటనేది ఆయన నిరూపించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. 13 ఏళ్ల క్రితం కోలకతాకు చెందిన క్యాబ్

మిగతా 6లో



శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మా పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజంట్లకు శుభాకాంక్షలు.
- సూర్య యాజమాన్యం

ముస్తాబైన భద్రాద్రి

- నేడు భద్రాచాలంలో సీతారామ కల్యాణం
- ఏపీలో పలు ప్రాంతాల్లో ముగిసిన నవమి వేడుకలు
- వేములవాడలో ఘనంగా సీతారాముల కల్యాణం
- ఒంటిమిట్టలో ఘనంగా ధ్వజారోహణం
- 30న స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లు



రాజన్న సిరిసిల్ల: శ్రీరామనవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్రములో ఘనంగా సీతారాముల కల్యాణం జరిగింది. ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దేశం నలుమూలల నుంచి హిజ్రాలు ఈ మహోత్సవానికి తరలివచ్చారు. హిజ్రాలు ప్రత్యేకంగా ముత్యాల తలాంబ్రాలను స్వామివారికి అందజేశారు. దీంతో సీతారాముల కళ్యాణ ఘట్టంలో హిజ్రాల కోలాహలం

మిగతా 6లో

ట్యాంపరింగ్ కలకలం

స్టీవ్ స్మిత్‌పై ఆసీస్ వేటు



- బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలతో ఆస్ట్రేలియా టీమ్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌లపై వేటు
- గవర్నింగ్ బాడీతో చర్చల అనంతరం క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయం
- తాత్కాలిక కెప్టెన్‌గా వికెట్‌కీపర్ టిమ్ పైనీ

వివరాలు 11లో

రాజకీయ గందరగోళం

- ఎవరు ఎటువైపు?
- ఏపీలో కూటములు...రెండా మూడా?
- ఏపీ హోదా..హక్కులపై వైసీపీ సొంత అజెండా
- హస్తం సైతం అదే బాటలో
- బీజేపీకి దూరమైన టీడీపీతో జతకట్టేదెవరు?
- ఇప్పటికే రంగంలోకి దిగిన పవన్-ఒంటరి బాటేనని ఇటీవల స్పష్టీకరణ
- దోస్తీ కడితే పవన్ వైసీపీతోనా మరో ప్రత్యేక కూటమితోనా?
- బీజేపీతో వైసీపీ...టీడీపీ దూరం?
- ఎవరు ఎవరితో కలుస్తారు?
- జనసేన రూటు తేలితే మూడో కూటమిపై మరింత స్పష్టత
- త్వరలో ఏపీలో సీబీఐ మాజీ జే.డీ. లక్ష్మినారాయణ రాజకీయ రంగ ప్రవేశం?
- అనూహ్యంగా మారుతున్న రాజకీయ పరిణామాలు?
- వచ్చే సాధారణ ఎన్నికల్లో కలిసొచ్చేది ఎవరికి?



(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : గతానికి భిన్నంగా ఏపీలో ప్రస్తుతం రాజకీయ గందరగోళ వాతావరణం నెలకొంది. అన్ని పార్టీలకు ప్రత్యేక హోదాయే ప్రధాన అజెండాగా మారినా ఏ పార్టీ ఎవరితో కలుస్తుంది, అన్ని ప్రతిపక్షాల మధ్య ఐక్యత ఎంతవరకు సాధ్యం అన్నది స్పష్టంకాని పరిస్థితులు నెలకొన్నాయి. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి ఏపీలో ప్రతిపక్షాలన్నీ ఏక దాటిపైకి వస్తాయా లేక పలు కూటములుగా పోటీచేస్తాయా...? ఒక వేళ ఏపీలో ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న సైద్ధాంతిక విభేదాలా వల్ల రెండు లేక మూడు కూటములు ఏర్పాటయ్యే అవకాశముందా...? అంటే కాదని మాత్రం చెప్పలేమని, ఎన్నికలు సమీపించే కొద్దీ దీనిపై ఓ స్పష్టత వస్తుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన బిల్లులోని హామీల అమలు అంశాలు సెంటిమెంటుగా మారుతున్న తరుణంలో ఏపీలో వేడెక్కుతున్న రాజకీయా పరిణామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడే పలు కూటములకు సంకేతాలిస్తున్నాయి. బీజేపీతో టీడీపీ తెగదెంపులు చేసుకోవడం, ప్రత్యేక హోదా సెంటిమెంటు కారణంగా వైసీపీ కూడా కమలంతో దూరంగా ఉండాల్సిన పరిస్థితులు ఉత్పన్నంకావడం, జనసేనాని ప్రత్యేకబాట పట్టడంతో ఆయన ఎవరితో కలుస్తారు అన్నది స్పష్టత లేకపోవడతో వచ్చే సాధారణ ఎన్నికల నాటికి ఏపీలో ఎన్ని కూటములు ఏర్పడుతాయోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి తాజాగా సీబీఐ మాజీ జే.డీ. లక్ష్మినారాయణ సైతం తన పదవీకి రాజీనామా చేశారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారని సమాచారం. ఏపీలోనే ఆయన రాజకీయ రంగ ప్రవేశముంటుందని విశ్వసనీయ సమాచారం. అలా కాకుండా ఏపీకి ప్రత్యేక హోదా,

మిగతా 6లో

శంషాబాద్ వరకూ మెట్రో

- శంషాబాద్ వరకు మెట్రో రైలు
- ఇందుకోసం కొత్త కంపెనీ ఏర్పాటు
- హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్' కొత్త కంపెనీ
- చైర్మన్‌గా సీఎస్ ఎస్‌కే జోషి, ఎండీగా ఎన్వీఎస్ రెడ్డి
- ఉత్తర్వులు జారీ

6లో





సూర్య వెబ్‌సైట్



సూర్య ఈ - పేపర్

నాలుగేళ్ల క్రితమే నిలదీశాం

రెక్కలు విరిచి ఎగరమంటే ఎలా? బీజేపీని ప్రశ్నించిన చంద్రబాబు

- రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నాం
- మాల్యాకు ఓ న్యాయం విజయసాయికి మరో న్యాయమా?



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తాజా రాజకీయ పరిస్థితులపై ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా లేఖకు అసెంబ్లీలోనే సమాధానం ఇచ్చానని చంద్రబాబు తెలిపారు. బీజేపీతో మనం పొత్తు పెట్టుకుందే రాష్ట్రం కోసం, ప్రజా ప్రయోజనాల కోసమని పేర్కొన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా హామీలను నెరవేర్చాలని మనం అడగడం ఆ పార్టీకి నచ్చడంలేదా? అని ప్రశ్నించారు. హోదాకు సమానంగా ఇస్తామంటేనే ప్రత్యేక ఆర్థిక సాయానికి ఒప్పుకున్నామని చంద్రబాబు స్పష్టంచేశారు. హోదా ఎవరికీ ఇవ్వొద్దని ఆర్థిక సంఘం చెప్పిందని వక్రీకరిం చారని సీఎం ఆగ్రహించారు. ఈఏపీలకు నిధులు ఇస్తామని చెప్పి కనీసం మెమో కూడా ఇవ్వలేదని తెలిపారు. నాలుగేళ్లయ్యాక ఇప్పుడు స్పెషల్ పర్పస్ వెహికల్ అంటున్నారని టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు తెలిపారు. హోదా లేదని మనకు చెప్పి ఈశాన్యరాష్ట్రాలకు 90:10నిధులు కొనసాగిస్తున్నారని, జీఎస్టీలో ఆ రాష్ట్రాలకు ప్రత్యేక లబ్ది చేకూరుస్తున్నారన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చేవన్నీ ఏపీకి కూడా ఇవ్వడం బీజేపీకి ఇష్టంలేదన్నారు. తొలి బడ్జెట్‌లోనే రెక్కలు విరిచి ఎగరమంటే ఎలా అని

మిగతా 6లో

నిజామాబాద్‌లో ఘోర ప్రమాదం

ఆటో బావిలో పడి 11 మంది మృతి

- ముప్కాల్ నుంచి మెండోరా వెళుతున్న ఆటో
- మృతుల్లో ముగ్గురు మహిళలు, ఆరుగురు చిన్నారులు
- కొనసాగుతున్న సహాయకచర్యలు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్, వైసిపి అధినేత జగన్





నిజామాబాద్, నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డుప ప్రమాదం ప్రమాదం జరిగింది. మెండోరా సమీపంలో అదుపుతప్పిన ఓ ఆటో బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 11 మంది మృత్యువాత పడ్డారు. ముప్కాల్ నుంచి మెండోరా వెళ్తుండగా ఈ ఘోరం చోటుచేసుకుంది. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఆరుగురు చిన్నారులు ఉన్నట్టు సమాచారం. రంగంలోకి దిగిన గజ ఈతగాళ్లు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ప్రమాదం సమయంలో ఈ ఆటోలో 14 మంది ప్రయాణికులు ఉండగా, కొందరు సురక్షితంగా బయటపడినట్టు పోలీ సులు తెలిపారు. తొలుత ఓ మహిళ

మిగతా 6లో

అంతా ఇంతే!



ఈ సారి రాముడి పేరు చెప్పనిదే ఓట్లు పడేలా లేవు

నరేంద్ర మోడీ యాప్‌తో డేంజర్

- సంచలన విషయాలు వెల్లడించిన ఫ్రాన్స్ నిపుణుడు
- నమో యాప్ యూజర్ల వ్యక్తిగత వివరాలు రహస్యంగా అమెరికా సంస్థ చేతికి
- వ్యక్తిగత వివరాలు, ఫోటోలు సహా చేరుతున్న సమాచారం
- ఆందోళనకరమన్న ఫ్రాన్స్ సెక్యూరిటీ నిపుణుడు ఎల్డర్సన్
- యూజర్ల సమాచారాన్ని పక్కదారి పట్టిస్తున్న నరేంద్ర మోడీ యాప్
- రాహుల్ గాంధీ విమర్శలు
- నరేంద్ర మోడీ యాప్ నుంచి యూజర్ల సమాచారం మూడో పక్షానికి
- ఫ్రెంచ్ సంస్థ ఎలియట్ ఆల్డర్సన్ ఆరోపణలు
- వీటి ఆధారంగా ట్విట్టర్‌లో రాహుల్ గాంధీ వ్యంగ్య వ్యాఖ్యలు

పారిస్/న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ పేరుతో ప్రభుత్వం రూపొందించిన నమో యాప్‌తో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫ్రాన్స్‌కు చెందిన సెక్యూరిటీ నిపుణుడు ఇలియట్ ఎల్డర్సన్ హెచ్చరించారు. ఈ యాప్ ఉపయోగించే యూజర్ల సమాచారం రహస్యంగా అమెరికాకు చెందిన క్లెవర్ ట్యాప్ అనే సంస్థకు చేరుతోందనే సంచలన విషయాన్ని వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ ద్వారా తెలిపారు. యూజర్ల సమాచారం ఎవరికీ తెలియకుండా క్లెవర్ ట్యాప్ డొమైన్ అయిన ఇన్‌డాట్ డబ్ల్యూ జెడ్‌ఆర్‌కేటీ డాట్ కామ్‌కు వెళ్లిపోతోందని వివరించారు. నమో యాప్‌ను వినియోగిస్తున్న వారి వ్యక్తిగత వివరాలు సహా ఫోటోలు కూడా ఆ సంస్థకు చేరుతున్నాయన్నారు. క్లెవర్

మిగతా 6లో



నేడు ఎంపీలతో జగన్ భేటీ

ప్రజాసంకల్పయాత్ర 120వ రోజు సాగిందిలా

- గుంటూరు జిల్లాలో కొనసాగుతున్న జగన్ పాదయాత్ర
- పార్లమెంట్‌లో పాటించాల్సిన వ్యూహంపై జగన్ దిశానిర్దేశం

గుంటూరు, మేజర్‌న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలతో సోమవారం భేటీ కానున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు, అవిశ్వాస తీర్మానం అంశాలపై ఎంపీలతో వైఎస్ జగన్ చర్చించనున్నారు. మంగళవారం నుంచి పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు ఆయన దిశా నిర్దేశం చేయనున్నారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న వైసీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై వరుసగా అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే, పార్లమెంట్ ఉభయసభల్లో ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో గందరగోళ పరిస్థితులు నెలకొవడం సమావేశాలు వరుసగా వాయిదాపడుతుండటం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు, జాతీయ స్థాయిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై పార్టీ ఎంపీలతో వైఎస్ జగన్ చర్చించనున్నారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు శ్రీరామనవమి పర్వదినం

మిగతా 6లో



పాలనపై పట్టు కోల్పోయిన చంద్రబాబు


కేంద్ర మాజీ మంత్రి జే.డీ. శీలం

అమరావతి, మేజర్‌న్యూస్ : అవినీతి వల్లే పరిపాలన మీద ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పట్టు కోల్పోయారని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రహదారులకు, విశాఖ ఉక్కు పరిశ్రమకి పెట్టిన ఖర్చు రాష్టానికి ఇచ్చిన నిధులుగా ఎలా చెప్తారని ప్రశ్నించారు. చట్టంలో లేకుండానే ఉత్తరాఖండ్ రాష్ట్రానికి హోదా ఇచ్చారని గుర్తుచేశారు. ఉత్తరాఖండ్‌కి ఇచ్చినట్టే ఏపీకి హోదా ఇద్దామని విభజన సమయంలో చర్చ జరిగిందని తెలిపారు. మూడు సార్లు చట్టంలో సవరణలు చేసినపుడు హోదా అంశం కూడా ఎందుకు బీజేపీ చేర్చలేదని ప్రశ్నించారు. చెప్పిన దానికన్నా ఎక్కువే ఏపీకి చేశామన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నాడు క్యాబినెట్లో పెట్టినవే అడుగుతున్నాం తప్ప కొత్తవి ఏమీ కాదని వ్యాఖ్యానించారు. అమిత్ షా వక్రీకరించి మాట్లాడారని చెప్పారు. మట్టి నీరు తీసుకుని వచ్చినప్పుడే చంద్రబాబు నోరెత్తివుంటే నేడు ఈ పరిస్థితి ఉండేది కాదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. అధికార దాహంతో హామీలను బీజేపీ అమలు చేయదని తాము ముందే ఊహించలేక పోయామని అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ లేకుండా ప్రభుత్వం ఏర్పాటు జరగదని, ప్రజల నాడి తెలుసుకున్నామని వివరించారు.



చంద్రబాబుపై ముప్పేట దాడి

- సీఎంపై అన్ని ప్రతిపక్షాల విమర్శల తూటాలు
- బీజేపీ సైతం దూకుడు పెంచుతున్న వైనం
- కక్కలేక, మింగలేని పరిస్థితిలో టీడీపీ
- రాష్ట్ర రాజకీయాలలో ఒంటరవుతున్న టీడీపీ
- బీజేపీ ప్రతిదాడితో మరింత ఇరకాటంలోకి అధికార పార్టీ
- టీడీపీని ఇరకాట స్థితిలోకి నెట్టే వ్యూహం అమలవుతోందా
- ముమ్ముందు ప్రత్యేక హోదా అంశమే ప్రతిపక్షాలను ఏకం చేయనున్నదా?
- వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయాలు?



(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : ఎన్నికలకు ఏడాదిలో ఏపీ సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష పార్టీలు ముప్పేట దాడిని మమ్మురం చేస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాలు ఓ వైపు వేడెక్కుతుంటే ఏపీలో టీడీపీ ఒంటరైపోతోంది. అన్ని పార్టీల టార్గెట్ సీఎం చంద్రబాబు అవుతున్నారు. మొన్నటి వరకు తన మిత్రపక్షంగా ఉన్న బీజేపీ సైతం చంద్రబాబుపై నేరుగా విమర్శలను ఎక్కిపెడుతోంది. ఇక ప్రధాన ప్రతిపక్షం వైసీపీతో సహ జనసేన, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సీపీఎం ఇలా నిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. దీంతో ఎటూపాలుపోని పరిస్థితిని అధికార టీడీపీ ఎదుర్కొంటోందని తెలుస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయం వెలుగులోకి రావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కడమే కాకుండా పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ మాటల తుటాలు ఎలా ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ వ్యాఖ్యలు, జేఎఫ్‌సీ ఏర్పాటు చేసి అన్ని ప్రతిపక్షాలను ఏకం చేస్తున్న పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు పరిశీలిస్తే మాత్రం కొత్త రాజకీయ సమీకరణకు బీజం పడుతుందా అన్న అనుమానం కలగకమానదు. ఈ విషయాన్ని రాజకీయ వర్గాలు సైతం ధృవీకరిస్తున్నాయి. ఏపీకి కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరగడంతో ఏపీలో కొత్త రాజకీ సమీకరణలకు బీజం పడింది. మొన్నటి వరకు చెట్టపట్టాలేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, బీజేపీల మధ్య బందం బీటలువారింది. మరో ఏడాదిలో రాష్ట్ర అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలకు సమయం ఆసన్నమవ్వడంతో కొత్త పొత్తులు, నూతన వేదికలు తెరపైకి వస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి మద్దతు పలికిన జనసేనాని పవన్ కళ్యాణ్ సైతం తాజాగా వేస్తున్న అడుగులు ఆసక్తిరేపుతున్నాయి. ఇటీవల ఏడాది నుంచి కేంద్రంపై మండిపడుతున్న పవన్ కళ్యాణ్, తాజాగా టీడీపీకి కూడా దూరంగా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రంపై అవిశ్వాస తీర్మానపెట్టాలి అని ఇచ్చిన పిలుపే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడమే తడువుగా అందుకు మేం సైం మీ పార్టనర్ చంద్రబాబును ఒప్పించండి అని జగన్ ప్రతిసవాల్ వదిలారు. ఒకప్పుడు చంద్రబాబు, బీజేపీ పార్టనర్‌గా పవన్ కళ్యాణ్ వ్యవహరించిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ ఓ విషయం ఆలోచించాలి. కేంద్రంపై అవిశ్వాసతీర్మానం పెట్టాలన్న పవన్ డిమాండ్‌ను ఓ సారి పరిశీలిస్తే ఇందుకు రాష్ట్రంలో అధికారంలోనున్న టీడీపీయే ప్రధానంగా చొరవతీసుకోవాల్సి ఉంటుంది. అంటే పవన్ సవాల్ టీడీపీతోపాటు వైసీపీకి వర్తించినా మొత్తంగా చూసుకొంటే తెలుగుదేశం పార్టీ అందుకు ముందడుగు వేయాలన్న అర్థం ధ్వనిస్తుంది. ఇక అవిశ్వాసానికి మేం సై అని వై.ఎస్.జగన్ చేసిన ప్రతి సవాల్ కూడా టీడీపీని ఎక్కువగా టార్గెట్‌చేసిన విషయం అర్థమవుతుంది. ఈ అవిశ్వాసా తీర్మానానికి మద్దతు పలకాలి, ప్రత్యేక హోదా కోసం తమతో కలసి రావాలని కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీలు సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టార్గెట్ చేస్తున్నాయి. ఇలా పవన్. వై.ఎస్.జగన్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం ఇలా అందరి టార్గెట్ మాత్రం చంద్రబాబుయే అన్నట్లుగా తెలుస్తోంది.

ఉక్కిరి...బిక్కిరి అవుతున్న టీడీపీ...?

సాధారణ ఎన్నికలు మరో ఏడాది ఉన్న నేపథ్యంలో ఇప్పటి ప్రతి రోజు ఓ కీలకమైన రోజు అన్ని రాజకీయ పార్టీలకు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటాలని చూస్తున్న ఏపీలోని అన్ని రాజకీయ పార్టీలు ఏపీ సీఎం చంద్రబాబు టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తున్నారు. ఒంటరి పోరు అని చెబుతున్న జనసేన సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్‌ను నేరుగా టార్గెట్ చేసుకొని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ అధినేతతోపాటు, ఆయన పార్టీ నేతలు సైతం సీఎం చంద్రబాబు టార్గెట్‌గా నేరుగా విమర్శలు చేయడంతోపాటు నారా లోకేష్‌పై, రాష్ట్ర మంత్రులపై అవినీతి విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే పంథాలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు సీఎం చంద్రబాబు లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇలా ఒక పార్టీ చేసిన విమర్శలను ప్రతి దాడితో ఎదుర్కొనే లోపే మరో పార్టీ మరో వేదికపై నుంచి సీఎం, ఆయన తనయుడిని టార్గెట్ చేస్తోంది. దీంతో అన్ని పార్టీలను ఒంటరిగా ఎదుర్కోలేక టీడీపీ ఉక్కిరి బిక్కిరి అవుతోందని తెలుస్తోంది. పక్కలోబెల్లంలా రాష్ట్రానికి చేసిన సహాయంను ప్రస్తావిస్తూ కేంద్రం నిధులను చంద్రబాబు తన స్వార్థం కోసం వాడుకొన్నట్లుగా బీజేపీ చేస్తున్న విమర్శలు మరింత సీఎం చంద్రబాబును ఇరకాటంలోకి నెడుతున్నాయి. మొన్నటి వరకు తన మిత్రపక్షంగా ఉన్న బీజేపీ ఒక్కసారిగా ఇలాంటి ప్రతిదాడిచేయడంతో టీడీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇలా ప్రతిపక్షాల ముప్పేటదాడితో టీడీపీ నాయకత్వం నిస్సహాయస్థితిని ఎదుర్కొంటోంది.

ఎన్టీఆర్ అభిమానులు ప్రతిరోజు ఏడుస్తున్నారు

వైసీపీ అధికార ప్రతినిధి సుధాకర్ బాబు

విజయవాడ, మేజర్‌న్యూస్ : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన దుర్మార్గంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అభిమానులు ప్రతిరోజు ఏడుస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుధాకర్ బాబు అన్నారు. చంద్రబాబు కుట్రను ఎన్టీఆర్ అభిమానులు ఎన్నటికీ మర్చిపోరని, ఏపీ సీఎంతో రాజకీయ విలువలు ఉంటే చేసి చూపించాలని సూచించారు. చంద్రబాబును దొంగ అన్న మాటలు ఎన్టీఆర్ వీడియోలో ఉన్నాయి. నందమూరి వారసులు ఏమయ్యారు, నారా లోకేశ్ టీడీపీకి వారసుడా అని ప్రశ్నించారు. మీకు విలువలు ఉంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే నారా వారి పార్టీ అని పెట్టి రెండు సీట్లు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. చంద్రబాబు తన అనుకూల మీడియా ద్వారా తిమ్మినిబిమ్మిని చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఉద్యమం గురించి ప్రజల దృష్టిని మరల్చడానికి చంద్రబాబు యత్నిస్తున్నారని చెప్పారు. ఏపీని ఓ గుడ్డి ముఖ్యమంత్రి పరిపాలిస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ఉండటం ఏపీ దౌర్భాగ్యమన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు ఎప్పుడు తీరుస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు కుట్ర రాజకీయాలు ఏపీ ప్రజలకు అర్థమయ్యాయి. ఆయన చేతిలో మళ్లీ మోస పోయేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఎన్డీఏతో భుజం భుజం కలిపి తిరిగింది ఏపీ ప్రజలు మరిచిపోరని, అందుకే ఎదుటివారిపై చంద్రబాబు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

చంద్రబాబు చుట్టే ఆర్థిక నేరగాళ్లు

టీడీపీ నేతలు సుజనా చౌదరి, దీపక్‌రెడ్డి ఆర్థిక నేరగాళ్లు కాదా, 10 ఏళ్ల ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి ఎందుకు పారిపోయి వచ్చారు. తెలంగాణ ఎమ్మెల్యేకి రేవంత్ రెడ్డి ఇవ్వబోయిన రూ.50 లక్షలు ఎవరివి అంటూ సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. తెలంగాణ సీఎం కేసీఆర్‌కు, చంద్రబాబుకు ఉన్న లోపాయికారి ఒప్పందం ఏంటో తెలియడం లేదన్నారు. రాజకీయ విలువల గురించి చంద్రబాబు మాట్లాడుతున్నారు. మీ దగ్గర ఏ విలువలు నేర్చుకోవాలి, కేసీఆర్‌తో కుమ్మక్కైన రాజకీయాలు నేర్చుకోవాలా అంటూ చంద్రబాబును ఎద్దేవా చేశారు.



వలసలు వెళ్లిన వాళ్లు సీఎం కేసీఆర్ పాలనలో వెనక్కివస్తున్నారు

రాష్ట్ర భారీనీటిపారుదలశాఖమంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ , మేజర్‌న్యూస్ : గతంలో ఉపాధివకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలసపోయిన ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తిరిగి స్వగ్రామాలకు చేరుకుంటున్నారని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మార్చి నెలలో కూడా చెరువులు మత్తడి పోస్తున్నాయని అన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులపై ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చంద్రసాగర్ కాల్వను తవ్వాలన్న ప్రతిపాదన ఉందన్నారు. చంద్రసాగర్ లిఫ్ట్ పెట్టి అమ్రాబాద్‌కు నీళ్లు ఇస్తామని తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు అందించే విషయం పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ ఎత్తిపోతలకు సంబంధించి డీపీఆర్ తుది దశలో ఉందని పేర్కొన్నారు. ఉప్పునూతల, అచ్చంపేట మండలాల్లోని పలు గ్రామాలకు సాగునీరు అందిస్తామన్న ఆయన, అచ్చంపేట నియోజకవర్గంలో వీలైనచోట్ల చెక్ డ్యామ్‌ల ఏర్పాటు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 70 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామన్నారు. జల విజయయాత్ర పేరిట మర్రి జనార్ధన్‌రెడ్డి పాదయాత్ర చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో సాగునీటి కష్టాలు తీర్చేందుకు ఆయన కృషి ఎనలేనిది అని తెలిపారు. మార్చిలో కూడా నాగర్‌కర్నూల్ జిల్లాలో చెరువులు మత్తడి దూకుతున్నాయన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీటి కొదవలేదని రైతులు అంటున్నారని మంత్రి తెలిపారు. సింగూరు ప్రాజెక్టు కింద అందోల్, పుల్కల్ మండలాల్లో 40 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామన్నారు. పటాన్‌చెరు, ఆర్‌సీపురం పరిధిలో ఉండే కూలీలు 750 మంది మళ్లీ తమ సొంత గ్రామాలకు వచ్చి ఇక్కడే రేషన్‌కార్డులు ఇస్తే వ్యవసాయం చేసుకుంటామని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే బీజేపీ నేత కిషన్‌రెడ్డి తట్టుకోలేకపోతున్నాడని మంత్రి విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కోర్టులు, ట్రైబ్యూనళ్లలో పిటిషన్లు వేస్తున్నారని మండిపడ్డారు.



తాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వత చర్యలు

మంత్రి కేటీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నగరంలో తాగునీటి ఎద్దడి లేకుండా శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా తాగునీటి సమస్యపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. నగరంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేసేందుకు ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఇంటర్ కనెక్టివిటీ గ్రిడ్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటర్ కనెక్టివిటీ గ్రిడ్ ద్వారా అటు కృష్ణా, ఇటు గోదావరి నీటిని కలిపి నగరంలో ఉన్న 21 లక్షల కుటుంబాలకు తాగునీరు అందిస్తామని చెప్పారు. ప్రతి వ్యక్తికి రోజుకు 150 లీటర్ల నీటిని సరఫరా చేస్తామన్నారు. గోదావరి, కృష్ణా, సింగూరు, మంజీరా నుంచి మొత్తం 448 ఎంజీడీల నీటిని తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు.

బాబు-బీజేపీలది డ్రామా

విజయవాడ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదా విషయంలో టీడీపీ-బీజేపీలు ఇంకా డ్రామాలు ఆడుతున్నాయని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు 5 కోట్ల ప్రజలను నమ్మించి దారుణంగా మోసం చేశాయని, ప్రజలు ఇంకా వారిని నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై విజయవాడలో ఆదివారం రఘువీరారెడ్డి మీడియాతో మాట్లాడారు. "అమిత్‌షా, చంద్రబాబు ఇద్దరూ నాటకాలాడుతున్నారు. 4 ఏళ్ళు కలిసి ఉండి ఇప్పుడు ఒకరికొకరు బద్ధ శత్రువుల్లా మారినట్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. తాడేపల్లిగూడెంలో అమిత్‌షా రూ. 1.40లక్షల కోట్ల లెక్కలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాల్సింది. ఇప్పుడు నిలదీయటం వ్యర్థం. ప్రధాని మోదీ-అమిత్‌షాలు అబద్ధాలకోరులు, వారికీ విశ్వసనీయత లేదు." అని రఘువీరా పేర్కొన్నారు.

కాంగ్రెస్ త్యాగం చేసింది : విభజన సమయంలో ప్రత్యేక హోదా హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని చిత్తశుద్ధితో పోరాడే చివరకు 2019లో హోదాను ఇచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీనేనని రఘువీరా చెప్పారు. ప్రత్యేక హోదా ఇస్తే కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందనే టీడీపీ-బీజేపీ కుట్ర చేశాయన్నారు. విభజనతో కాంగ్రెస్ రాజకీయంగా నష్టపోయింది. కానీ, రాష్ట్రానికి అన్నివిధాలా న్యాయం చేయడానికి ప్రయత్నించింది. ఏపీకి కాంగ్రెస్ వడ్డించిన విస్తరి ఇస్తే దాన్ని బీజేపీ-టీడీపీలు అవకాశవాద రాజకీయాలతో కుక్కలు చింపిన విస్తరి చేశాయి. ఏపీ ప్రజల ఆత్మగౌరవాన్ని మోడీ దెబ్బతీస్తే చంద్రబాబు 5 కోట్ల ప్రజల హక్కులను కేంద్రం కాళ్ళ దగ్గర పెట్టారు అని చెప్పారు. ఇంక తప్పించుకోలేరు, కాంగ్రెస్ పార్టీపై ఇంకా నిందలేసి ఇక బీజేపీ, టీడీపీలు తప్పించుకోలేవని, వాస్తవాలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయని, ప్రజలు అర్థం చేసుకుంటున్నారని రఘువీరా అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అమలు చేయమనే ఇవాళ అందరూ అడుగుతున్నారు. హోదాతోసహా ఏపీ పునర్విభజన చట్టంలోని అంశాలన్నీ అమలైతే రూ. 5 లక్షల కోట్ల విలువైన ప్రయోజనాలు ఏపీకి నెరవేరతాయి. అసత్యాల అమిత్ షా, మోసకారి మోదీ, వెన్నుపోటు చంద్రబాబు వీరంతా ఏపీని ముంచినోళ్లే అని రఘువీరా ఆక్షేపించారు



వచ్చే ఎన్నికలపై నిజామాబాద్ జిల్లా 'వారసుల' గురి

- అధికార, విపక్షమన్న తేడా లేనే లేదు
- రానున్న ఎన్నికల్లో పోటీకి వారసులు ఆసక్తి
- తండ్రుల సహకారంతో పోటీ సై అంటున్న కుమారులు
- రాజకీయాల్లో డీఎస్, పోచారం, షబ్బీర్, బాజిరెడ్డి తనయులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రానున్నా ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లోకి వారసులు ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటు న్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలన్న తేడా లేకుండా, జిల్లాకు చెందిన సీనియర్ నేతలంతా, తమ వారసులను రానున్న ఎన్నికల్లో రంగంలోకి దించాలని భావిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు వయోభారంతో ఇబ్బందులు పడుతుండడంతో, పార్టీ నాయకత్వాన్ని ఒప్పించి తమ రాజకీయ వారసులకు టికెట్లిప్పించుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రత్యేకత స్థానం ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఈ జిల్లాకు చెందిన నాయకులు కీలక పాత్ర పోషిస్తూ ఉంటారు. ఆనాటి అర్గుల్ రాజారాం నుంచి నేటి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వరకూ మంత్రివర్గంలో కీలకభూమిక పోషించారు. సంతోష్‌రెడ్డి, ఏలేటి మహిపాల్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, డి.శ్రీనివాస్, మండవ వెంకటేశ్వరరావు, షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కేశ్‌పల్లి గంగారెడ్డి, మధుయాష్కి, కవిత ఇలా చెప్పుకుంటే పోతే చాలామంది నిజామాబాద్ నేతలు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో చక్కటి గుర్తింపు పొందారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన నేతలు పలువురు ప్రస్తుతం వయోభారంతో ఇబ్బందులు పడుతుండడం వల్ల, 2019 ఎన్నికల్లో తమ వారసులను బరిలోకి దించాలని నిర్ణయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ అధ్యక్షుడిగాను, మంత్రిగాను పని చేసి ప్రస్తుతం ఎంపీగా కొనసాగుతున్న డి.శ్రీనివాస్ తనయులు సంజయ్, అర్వింద్‌లు చట్టసభలకు అడుగు పెట్టాలని ఉవ్విళ్లూరుతున్నారు. సంజయ్ ఇప్పటికే నగరపాలక సంస్థ మేయర్‌గా కూడా పనిచేశారు. డీఎస్ చిన్న కుమారుడు ఏకంగా తన తండ్రి కొనసాగుతున్న పార్టీని కాదని బీజేపీలో చేరారు. నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి రానున్నా ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేయాలని భావిస్తున్నారు. సంజయ్ టీఆర్ఎస్ తరుపున పోటీ చేయాలని చూస్తున్నారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుమారులు సైతం రానున్నా ఎన్నికల్లో పోటీకి సై అంటున్నట్లు తెలుస్తోంది. పోచారం చిన్న కుమారుడు భాస్కర్ ఇప్పటికే రాజకీయాల్లో కొనసాగుతుండగా, అటు పెద్ద కుమారుడు సురేందర్‌రెడ్డి కూడా రాజకీయాలపై ఆసక్తితో ఉన్నారు. తండ్రి పోచారం శ్రీనివాసరెడ్డి,క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్నప్పుడే ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని చట్టసభలకు వెళ్ళాలన్న భావనలో ఈ ఇద్దరు అన్నదమ్ములూ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లో సీనియర్ నేత మండలి ప్రతి పక్ష నాయకుడు షబ్బీర్ అలీ తన కుమారుడు ఇలియాస్‌ను రాజకీయ వారసుడిగా బరిలోకి దించాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలియాస్ కూడా యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తన కుమారుడు ఇలియాస్‌ను గత ఎన్నికల్లోనే కామారెడ్డి నుంచి పోటీలో నిలిపేందుకు ప్రయత్నించినా, చివరి నిమిషంలో ఎడ్లరాజిరెడ్డికి పార్టీ నాయకత్వం అవకాశం కల్పించింది. ఈసారి పార్టీ అధిష్ఠానం యువతకే పెద్దపీట వేస్తామని ప్రకటించడంతో తన వారసున్ని కామారెడ్డి నుంచి లేకపోతే ఎల్లారెడ్డి నుంచి బరిలోకి దింపేందుకు షబ్బీర్‌అలీ ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ వర్గాలంటున్నాయి.





బాబు సచ్ఛీలతను నిరూపించుకోవాలి

వైసీపీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : అవినీతి అక్రమాలతోపాటు, కేంద్రం నిధుల దుర్వినియోగంపై బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు తన సచ్ఛీలతను నిరూపించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి డిమాండ్ చేశారు. వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దేశంలోని సీఎంలలో ఎక్కువ పరిపాలన అనుభవజ్ఞుడిగా చెప్పుకునే చంద్రబాబు తన అనుభవాన్ని అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను దుర్వినియోగం చేశారని, టీడీపీ నాయకులు అవినీతికి పాల్పడుతున్న వైనాన్ని బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు వివరిస్తున్నారని, దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అమిత్‌షా పంపిన నిధుల వివరాల లేఖపై సీఎం ఏమి సమాధానం చెబుతారని నిలదీశారు. కేంద్ర నిధుల వినియోగంపై బీజేపీ, టీడీపీ భిన్న కథనాలు వెలువరిస్తున్న నేపథ్యంలో జ్యుడిషియల్ లేదా సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

వచ్చే సెప్టెంబర్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ, ఖర్చు తగ్గించే తదితర ప్రయోజనాల కోసం వచ్చే సెప్టెంబర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రానిక్ బస్సులను ప్రారంభిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం శాసనమండలిలో ప్రభుత్వ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. రాష్ట్రంలో టీఎస్ ఆర్టీసీ ఫేమ్ ఇండియా పథకం కింద కేంద్ర సహకారంతో 100 ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులను ప్రవేశపెట్టనుందని చెప్పారు. అందులో తొలిదశలో 40 బస్సులను ప్రారంభించేందుకు నిర్దేశాలు అందించామని తెలిపారు. అలాగే రెండో దశలో మరో 60బస్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. వీటిని నడుపడానికి ఆపరేటింగ్ సంస్థలను టెండర్ విధానం ద్వారా పిలిస్తే 5 సంస్థలు పాల్గొనగా..సిద్ధార్థ్ ఇన్ ఫ్రాటెక్ అండ్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తొలి విడత 40 బస్సులను నడిపే బ్రిడ్ దక్కించుకోగా వారికి బిడ్డర్ అప్పగించమైందని మంత్రి పేర్కొన్నారు. ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులను ఒక్కసారి చార్జ్ చేస్తే కనీసం 4గంటలు పనిచేస్తుందని, ఇలా 250 కి.మీ దూరాన్ని 60కి.మీ వేగంతో ప్రయాణం చేసే సామర్థ్యం ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ బస్సులతో పర్యావరణం కాపాడటంతో పాటు తక్కువ ఖర్చుతో ఆర్టీసీ నష్టం తగ్గించుకోవచ్చునేది వీటి ప్రధాన లాభాలుగా ఉన్నాయని మంత్రి మహేందర్ రెడ్డి చెప్పారు.

టీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారు : కిషన్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అంశం లేవనెత్తితే చర్చకు రానివ్వకుండా టీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని బీజేపీ ఫ్లోర్ లీడర్ కిషన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. తెలంగాణాలో ఉన్న 5 లక్షల మంది ఉద్యోగులకు పీఆర్సీ బకాయిలు 43 శాతం అని ప్రకటించారు, కానీ ఫిట్‌మెంట్ బకాయిలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పెన్షన్ విషయంలో పాత పద్ధతిలోనే కావాలని ఉద్యోగులు అడుగుతున్నారని, వారి న్యాయమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో అంశమైనప్పటికీ టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఆర్డర్ సర్వ్ పేరిట ఇక్కడి ఉద్యోగులను రాష్ట్రం నుంచి పంపారని, వారిని కూడా ఇక్కడికి రప్పించాలని కోరారు. ఉద్యోగులు, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌లను, ఆరోగ్యశ్రీలో కలపకూడదని కోరారు. లక్ష ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయలేదని, జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టిస్తానన్న హామీ ఎటుపోయిందని ప్రశ్నించారు. జిల్లాల్లో, హైదరాబాద్‌లో కూడా హామీ ఇచ్చారని అందుకే వారికి సొంత ఇల్లు ప్రభుత్వం ఇవ్వాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.


వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నాం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నగరంలో 40 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి వెల్లడించారు. ఆదివారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా బస్తీ దవాఖానాల ఏర్పాటుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఏప్రిల్ నుంచి 15 బస్తీ దవాఖానాలు అందుబాటులోకి వస్తాయన్నారు. బస్తీ దవాఖానాలను పర్‌ఫెక్ట్‌గా నడిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణాల్లోని బస్తీల్లో బస్తీ దవాఖానాలను దశల వారీగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ప్రభుత్వ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

2019లో చంద్రబాబు ఎవరికి మద్దతిస్తే వారే ప్రధాని

అమిత్ షా లేఖలో ప్రత్యేక హోదా ప్రస్తావనే లేదు



అమరావతి,సూర్యబ్యూరో: ఏపీకి న్యాయం చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై కేంద్ర ప్రభుత్వం ఎదురుదాడి ప్రారంభించిందని టీడీపీ నేత డొక్కా మాణిక్య వరప్రసాద్ మండిపడ్డారు. ఇందులో భాగంగానే చంద్రబాబుకు అమిత్ లేఖ రాశారని చెప్పారు. బాహుబలి సినిమాలో కాలకేయుడు రాసినంత నీచంగా అమిత్ షా లేఖ ఉందని విమర్శించారు. అమిత్ షా లేఖలో ఏపీకి ప్రత్యేక హోదా ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు. 5 కోట్ల మంది ప్రజల కోసం ఏపీలో పోరాటం జరుగుతోందని చెప్పారు. మోదీకి సలాం కొడుతూ వైసీపీ నేతలు రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని అన్నారు. 2019లో చంద్రబాబు ఎవరికి మద్దతిస్తే వారే ప్రధాని అవుతారని చెప్పారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది చాలా తక్కువని కానీ, చెప్పుకునేది మాత్రం చాలా ఎక్కువని మాణిక్య వరప్రసాద్ అన్నారు. ప్రధాని మోదీ అరాచకాలను ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం ఆనవాయతీగా మారిందని విమర్శించారు

చంద్రబాబు సీఎంగా ఉన్నంత వరకు ప్రత్యేక హోదా రాకపోవచ్చు

బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు



అమరావతి,సూర్యబ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నంత వరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చే అవకాశం ఉండకపోవచ్చని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతే దీనికి కారణమని ఆయన చెప్పారు. మట్టి నుంచి ఇసుక దాకా, పోలవరం నుంచి పట్టిసీమ దాకా ఎక్కడ చూసినా లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు రాష్ట్రాన్ని బలి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అవినీతికి నిలయంగా మారాయని చెప్పారు. ఈ అవినీతి నేపథ్యంలో, చంద్రబాబును కేంద్రం నమ్మే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. అవినీతిపై విచారణ జరగాల్సిందే అని డిమాండ్ చేశారు.



బోదకాలు వ్యాధిగ్రస్థులకు పెన్షన్లు : మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని బోదకాలు వ్యాధిగ్రస్తులకు పెన్షన్లు ఇస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి చెప్పారు. ఆదివారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా బోదకాలు వ్యాధి నివారణపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 40 వేల మందికి పైగా ఈ వ్యాధితో బాధ పడుతున్నారని, వ్యాధి సోకి పని చేసుకోలేని వారిని గుర్తించి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని అరికట్టవచ్చు. దోమలు పెరగకుండా ఎమ్మెల్యేలు.. ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రీలంక దేశాన్ని ఫైలేరియా ఫ్రీ దేశంగా ప్రకటించారు. దేశంలో తెలంగాణను కూడా ఫైలేరియా ఫ్రీ రాష్ట్రంగా తయారు చేసేందుకు సభ్యులందరూ కృషి చేయాలన్నారు. దీనికి సభ్యులందరూ సహకరించాలని కోరారు. వర్షాకాలం వస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో విషజ్వరాలు అధికంగా ఉంటాయి. కానీ ఈసారి విషజ్వరాలు రాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దోమల నిర్మూలనకు, పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దోమలు లేకుండా చేయడం వల్ల విషజ్వరాలను పూర్తిగా అరికట్టవచ్చు. బోదకాల వ్యాధితో బాధపడుతున్న వారు మలవిసర్జన సమయంలో ఇబ్బంది పడుతున్నారు. వారిని దృష్టిలో ఉంచుకొని నరేగా ద్వారా నిర్మించే వెస్ట్రన్ స్టైల్ మరుగుదొడ్డి నిర్మించాలని అధికారులకు ఆదేశలిచ్చామని మంత్రి తెలిపారు.

పవన్ కింకర్తవ్యం

- పార్టీ విధానం ఏమిటో ఇప్పటికీ స్పష్టంచేయని జనసేనాని
- ఏపీకి ప్రత్యేక హోదా అంశం రగులుతున్నా తెరపైకి రాని వైనం
- రోడ్లపైకి వస్తే సమస్య తీరదని జనసేనాని వింత వ్యాఖ్యలు
- ఇకనైనా తన పార్టీ విధానంపై ఓ స్పష్టతతో వస్తారా?
- లేక చివరికి గత పీఆర్‌పీ తరహాలోనే చేతులెత్తేస్తారా?
- మరో ఏడాదిలో ఎన్నికలున్నా తనది ఏ విధానమో స్పష్టత ఇవ్వని జనసేన పార్టీ నాయకత్వం
- ఒంటరిగా ఎన్నికలు సరే క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణ ఏదీ?



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : అవినీతి విషయంలో టీడీపీ సర్కార్‌పై ఒంటికాలుపై లేస్తున్న జనసేనాని తన భవిష్యత్తు కార్యచరణ ఏమిటీ అన్నది మాత్రం నేటికీ స్పష్టంచేయని పరిస్థితి. ఈ నేపథ్యంలోఆయన పయనం ఎటూ...? ఆయన విధానం ఏమిటీ, ఎన్నికల నినాదం ఏంటీ అన్న పలు ప్రశ్నలు రాకీయ వర్గాల్లో ఉత్పన్నమవుతున్నాయి. గత 2014 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి జైకొట్టిన జనసేన పార్టీ వచ్చే సాధారణ ఎన్నికల్లో ఎలాంటి విధానం అవలంభించనున్నది...? మరో ఏడాదిలో రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీకి, దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశమున్నా ఇంతవరకు తన పార్టీ విధానం ఏమిటో జనంలోకి విస్తృతంగా జనసేన పార్టీ తీసుకెళ్లకపోవడంపై రకరకాల చర్చలు రాజకీయ వర్గాల్లో సాగుతున్నాయి. గతంలో మాదిరిగా ఈ సారి సాధారణ ఎన్నికల్లో ఎవరికో ఒకరికి జైకొట్టి ఊరుకొంటారా లేక తనకంటూ ప్రత్యేక ప్రజా విధానాలను తెరపైకి తెచ్చి రాజకీయాలలో ప్రక్షాళనకు పోరాడుతారా అన్న చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే ముందుకెళ్తామని పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టంచేశారు.

అయితే ఆయన తనమాటలపై ఎంతవరకు నిలకడగా ఉంటారు అన్నది కూడా రాజకీయ వర్గాలు సంశయాన్ని వ్యక్తంచేస్తున్నాయి. ఎప్పుడూ రాజకీయ ప్రక్షాళన, నిబద్ధతమైన రాజకీయాలు, దేశ ప్రయోజనాలు చెప్పే జనసేన పార్టీ అధినేత జనసేనాని ఈ విషయాలలో ఇంతవరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. మొన్నటి వరకు ఏపీకి ప్రత్యేక హోదాపై గర్జించిన ఆయన పార్టీ నాలుగవ ఆవిర్భావ సభలో మళ్లీ గర్జించారు. కానీ దానిని నిరంతరంగా సాగించే క్రమంలో ఆయన రోడ్డుపైకి మాత్రం రావడంలేదు. తమ పార్టీకి చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదు కాబట్టి ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పి తప్పించుకోవడం తప్ప ప్రజా ఉద్యమాలకు జనసేన పార్టీ సిద్ధంకావడంలేదని రాజకీయ వర్గాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం పత్రికా ప్రకటనల వల్ల ప్రజల్లో చైతన్యం రాదని, ప్రజా ఉద్యమాలను నిర్మించి ఏ పార్టీఅయినా జనంలోకి వెళ్లినపుడే మార్పు వస్తుందని రాజకీయ విశ్లేషకుల భావన.

ఇంతకీ జనసేన విధానం ఏమిటీ...?

ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుత మార్గంలో ప్రజా ఉద్యమాన్ని నడిపాలి అనే దానిలో ఎవరికి అభ్యంతరాలు ఉండవు. కానీ జనసేన పార్టీ రాష్ట్రంలో అనేక సమస్యలు నెలకొన్నా, ఏపీకి ప్రత్యేక హోదా, విభజన బిల్లులోని హామీల అమలు విషయంలో జాప్యం జరుగుతున్నా ఢిల్లీ కేంద్రంగా గానీ రాష్ట్ర కేంద్రంగా గానీ పోరాడిన దాఖలాలు లేవు. కేవలం అప్పుడప్పుడు పత్రికా సమావేశాలుపెట్టి, ట్విటర్ ద్వారా స్పందించడ తప్పా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల్లోకి రావడంలేదని రాజకీయ వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికలు మరో ఏడాది ఉండటంతో టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైసీపీతో సహా వామపక్ష పార్టీలు సైతం తమ ఉనికిని నిలబెట్టుకొనేందుకు జనంలోకి వెళ్తున్నాయి. అంతేకాకుండా రాష్ట్ర విభజన అపవాదు వల్ల ఏపీలో సర్వంకోల్పోయిన కాంగ్రెస్ పార్టీ కూడా ఈ నాలుగేళ్ల కాలంలో పలు ప్రజా ఉద్యమాలు నిర్మించి తన ఓటుబ్యాంకును పెంచుకొంది, తన గత పరిస్థితి కంటే మెరుగైన స్థితిలోకి వచ్చిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అలాంటిది వచ్చే ఎన్నికల్లో పోటీకి దిగుతామని ప్రకటించిన జనసేన పార్టీ మాత్రం ఇతర ప్రతిపక్షాల స్థాయిలో ఇప్పటికీ జనంలోకి వెళ్లలేదన్న విమర్శలున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదాకోసం కేంద్రం దిగొచ్చేలా చేయాలని ప్రకటించే జనసేన పార్టీ కనీసంగా ఆ దిశగా ఇతర ప్రతిపక్షాలైనా, కేంద్ర, రాష్ట్రాలపైనా స్వయంగా తాను ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం స్వయంగా చేయడంలేదన్న విమర్శలున్నాయి. దీంతో జనసేన పార్టీ నేతలలో ఆ పార్టీ నాయకత్వం ఎంతవరకు విశ్వాసం పెంపొందించ గలుగుతుంది అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. 2009 ఎన్నికల్లో పీఆర్‌పీ హడావుడిగా రాజకీయాల్లో వచ్చినా ఆ తరువాత 18 ఎమ్మెల్యే సీట్లతో సరిపుచ్చుకొని ఆ తరువాత జెండానే పీకేసి కాలక్రమంలో కాంగ్రెస్ పార్టీలో విలీనమైపోయింది. ఎలాంటి భవిష్యత్ కార్యాచరణ, సరైన పార్టీ విధానం లేకపోవడం వల్లే పీఆర్‌పీ పార్టీ చివరగా కాంగ్రెస్‌లో కలవాల్సి వచ్చిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే జనసేన పార్టీని పీఆర్‌పీ తరహాలో కానివ్వనని చెప్పిన పవన్ కళ్యాణ్ తన పార్టీ ఉనికి చాటుకోవడంతోపాటు జనంలో ముద్రవేసుకొనేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నం గానీ ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఓ విధాన ప్రకటన గానీ నేటికీ చేయలేకపోతున్నారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

అయిదు బిల్లులకు 'మండలి' ఆమోదం

డీజీపి నియామక సవరణ బిల్లుకు ఒకే



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ మండలిలో ఐదు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. తెలుగును పదోతరగతి వరకు తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుతో పాటు డీజీపీ నియామకం చట్టసవరణ బిల్లు, పీజీ మెడికల్ విద్యార్థులు ఏడాది పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయాలనే నిబంధనలు తొలగిస్తూ చట్టసవరణ బిల్లు, న్యాయవాదులు, క్లర్కుల సంక్షేమ నిధి చట్టసవరణ బిల్లు, అసైన్డ్ భూముల చట్టసవరణ బిల్లు ఆమోదం పొందాయి. అసైన్డ్ భూముల చట్టసవరణ బిల్లుతో ఎవరి అధీనంలో ఉన్న భూములు వాళ్లకే చెందేలా కొత్త చట్టం రానుంది. అనంతరం అసెంబ్లీ మంగళవారానికి వాయిదా పడింది. అంతకు ముందు బిల్లులపై సభలో వాడివేడీ చర్చజరిగింది. అనంతరం చైర్మన్ స్వామిగౌడ్ సభను మంగళవారానికి వాయిదా వేశారు.

27న ద్రవ్య వినిమయ బిల్లు : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. గత రెండు రోజులుగా పద్దులపై చర్చజరుగుతూనే ఉంది. ఆదివారంనాడు పలు పద్దులపై చర్చించారు. అనంతరం సంబంధిత మంత్రులు జవాబిచ్చారు. దీంతో పద్దులపై చర్చ నేటితో ముగిసింది. ఈ నెల 27న ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. విద్యుత్ సహా పలు అంశాలపై చర్చించిన అనంతరం సభాపతి అసెంబ్లీని మంగళవారానికి వాయిదా వేశారు. శ్రీరామ నవమి సందర్భంగా సోమవారం అసెంబ్లీకి సెలవు కావడంతో మంగళవారం సభ ప్రారంభం కానుంది.

సుపరిపాలనకు శ్రీరాముడు ఆద్యుడు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అష్టకష్టాలు ఎదురైనా ధర్మాన్ని విడిచిపెట్టని శ్రీరామ చంద్రుడు ఆదర్శనీయుడుని, సుపరిపాలనకు ఆయన ఆద్యుడని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లోని తెలుగువారికి ముఖ్యమంత్రి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు విళంబి నామ సంవత్సరంలో జన్మించారని పండితులు చెబుతారని సీఎం గుర్తు చేశారు. కోదండరాముడు సమస్యల నుంచి పారిపోకుండా, సంక్షోభాలను ఎలా ఎదుర్కొని విజయాలు సాధించవచ్చో నిరూపించారని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన ధర్మాన్ని విడిచిపెట్టలేదని చెప్పారు. ధర్మానికి నష్టం వాటిల్లితే ఎంతటి వారినైనా శిక్షించటానికి దశరథ తనయుడు వెనుకాడలేదని చంద్రబాబు చెప్పారు. తండ్రి మాట జవదాటని పితృవాక్య పరిపాలకునిగా రాములవారు ప్రసిద్ధులని, తల్లిదండ్రులను గౌరవించే ఉత్తమ సంప్రదాయ, సంస్కారాలను రామాయణం తెలియజేస్తుందని, అలాంటి రామాయణం నిత్యజీవన పారాయణమని సీఎం అన్నారు. శ్రీరాముని కాలంలో ధర్మం నాలుగు పాదాలా నడిచిందని, నెలకు మూడు వర్షాలు కురిశాయని, రామరాజ్యం సుభిక్షంగా ఉండేదని ఇతిహాస కావ్యాలు చెబుతున్నాయని చంద్రబాబు గుర్తుచేశారు. కడపజిల్లా ఒంటిమిట్టలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీరామనవమి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని, ఈనెల 30న కల్యాణం జరుగుతుందని తెలిపారు. తాము అధికారానికి వచ్చాక ఒంటిమిట్ట ఆలయాన్ని అభివృద్ధి చేశామన్నారు.

వీర్రాజు లేఖపై అమిత్‌షా సంతకం పెట్టినట్టుంది

బీజేపీ జాతీయ అధ్యక్షుడి లేఖపై సోమిరెడ్డి, సీఎం రమేష్ ఆగ్రహం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సాయం, ఎన్డీయే నుంచి టీడీపీ వీడిపోవడం తదితర పరిణామాలపై అమిత్‌షా సీఎం చంద్రబాబుకు నిన్న రాసిన తొమ్మిది పేజీల లేఖపై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. శనివారం సీఎం చంద్రబాబు అసెంబ్లీలో చర్చ సందర్భంగా దాన్నో తప్పుల తడకగా అభివర్ణించగా ఆదివారం మంత్రి సోమిరెడ్డి, ఎంపీ సి.ఎం.రమేశ్ ఆ లేఖపై మండిపడ్డారు. అమిత్ షా రాసిన లేఖ రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మంత్రి సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్డీయే నుంచి బయటకు రాగానే టీడీపీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ప్రభుత్వం విషయంలో జోక్యం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 12 ఆర్థిక నేరాల కేసుల్లో నిందితులు జగన్, విజయసాయిరెడ్డిని అక్కున చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. మరోవైపు టీడీపీ ఎంపీ సి.ఎం. రమేశ్ మాట్లాడుతూ అమిత్‌షా లేఖ తీరు చూస్తుంటే భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు రాసిన లేఖపై ఆయన సంతకం చేసినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ ఆస్తులను ఈడీ, సీబీఐ జప్తు చేస్తే అలాంటి వారికి బీజేపీ కొమ్ముకాస్తోందన్నారు. ఇలాగైతే ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన దేశానికి ఎలా అందిస్తారని నిలదీశారు. ప్రత్యేక హోదా సాధించేవరకూ తమ పోరాటం ఆగదన్నారు.

అమరావతిలో హ్యాపీసిటీస్ అంతర్జాతీయ సదస్సు

విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతిని ఆనంద నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 10 నుంచి రెండు రోజులపాటు రాజధాని ప్రాంతంలో హ్యాపీ సిటీస్ పేరిట అంతర్జాతీయ సదస్సు నిర్వహించనుంది. వివిధ దేశాల రాజధానులు, బహిరంగ ప్రాంతాలకు సంబంధించిన ఆకృతులపై సీఆర్‌డీఏ సూచనలు, సలహాలు స్వీకరించనుంది. దీనికోసం హ్యాపీ సిటీస్ హాకథాన్ నిర్వహించనున్నారు.

బడ్జెట్ కేటాయింపు నిధులు ఖర్చు చేయని ప్రభుత్వం



- ఖజానా మాత్రం ఖాళీ - అమలుకు నోచుకోని ఎన్నికల హామీలు
- ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ
- కలసివచ్చే శక్తులను కలుపుకుపోతాం - రానున్నది టీడీపీ ప్రభుత్వం
- జాతీయ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః నాలుగు బడ్జెట్లలో కేటాయించిన నిధులనురాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయకుండానే, ఖజానా మాత్రం ఖాళీ చేశారని తెలంగాణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ ఎద్దేవా చేశారు. ఆదివారం నాగోల్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ సామ రంగారెడ్డి నిర్వహించిన పాదయాత్ర ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ నాలుగు బడ్జెట్‌లో కేటాయించిన నిధులెన్నీ ఖర్చు చేశారో, టీఆర్‌ఎస్ ప్రభుత్వం లెక్కలు చెప్పాలన్నారు. కేసీఆర్ కుటుంబం స్వార్ధ రాజకీయాలకు పాల్పడుతోందని, కేసీఆర్ కుటుంబ స్వార్ధ రాజకీయాలకు తెలుగుదేశంపార్టీ త్వరలోనే స్వస్తి చెబుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని టీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఎన్నికలకు ముందు లక్షా 14 వేల ఉద్యోగాలిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్, గ్రామానికోక ఉద్యోగాన్ని ఇవ్వలేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టు అంచనాలు పెంచి కమిషన్లు దండుకోవడమే లక్ష్యంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. గతంలో టీడీపీ సీనియర్‌నేత దేవేందర్‌గౌడ్ నేతృత్వంలో చేసిన పోరాట ఫలితంగా 10 వేల కోట్ల వెచ్చించి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పన చేస్తే, టీఆర్‌ఎస్ ప్రభుత్వం దాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు పాలనతోనే తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రాష్ట్రంలోనే తొలి అసెంబ్లీ స్థానాన్ని ఎల్బీనగర్ నుంచి గెల్చుకుంటామని రమణ చెప్పారు. ఎల్బీనగర్ ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీడీపీ కృషి చేస్తుందన్న ఆయన, అధికారపార్టీ పరిష్కరించకపోతే రానున్నా ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చుతామన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో కలిసివచ్చే శక్తులను కలుపుకుపోయి, అధికారాన్ని దక్కించుకుంటామని చెప్పారు. ఎల్బీనగర్ ఎవరన్న కాదన్నా టీడీపీ కంచుకోటని పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాలు, అణారిన వర్గాల ఆశలు నేరవేరాలంటే టీడీపీ పాలన ఎంతో అవసరమన్నారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఏ సమస్యలు పరిష్కారం కాలేదని ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని చూస్తే స్పష్టమవుతుందన్నారు. రంగారెడ్డి జిల్లా టీడీపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎన్నో సమస్యలున్నాయని, అయినా వాటిని పరిష్కారానికి అధికారులు, ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు.

ఏప్రిల్ 30లోపు నూతన రేషన్‌కార్డులు జారీ

మంత్రి ఈటల రాజేందర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఈ ఏడాది ఏప్రిల్ 30 లోపు కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం ఇప్పటి వరకు 89,713 దరఖాస్తులను పరిశీలించామని తెలిపారు. 77,100 కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేశామన్న ఆయన, మరో ఒక లక్షా 66 వేల దరఖాస్తులు పరిశీలించి కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఆహార భద్రత చట్టాన్ని 2015 నుంచి అమలు చేస్తున్నామని రాజేందర్ పేర్కొన్నారు. ప్రభుత్వం మార్వాడీ కొట్టులా ఉండకూడదని, పేదల దుఖాన్ని తీర్చేలా ఉండాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున, 82.64 లక్షల మందికి రేషన్ బియ్యం ఇస్తున్నామని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈపాస్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 175 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 8 మందిపై పీడీయాక్ట్ నమోదు చేయడం జరిగిందని మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : హరీష్‌రావు




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. శాసనసభలో ఆర్థిక పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఆలోచించినంత గొప్పగా గత ముఖ్యమంత్రులు కానీ, ఇతర రాష్ట్రాల సీఎంలు కానీ ఆలోచించలేదు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి మండలస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి జర్నలిస్టులకు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.జర్నలిస్టుల నిధిని ఏర్పాటు చేశాం. రూ. 34 కోట్ల 50 లక్షల రూపాయాలు జర్నలిస్టుల సంక్షేమ నిధికి ఇవ్వడం జరిగింది. మరో రూ. 20 కోట్లు ఈ బడ్జెట్‌లో జర్నలిస్టులకు కేటాయించడం జరిగింది. జర్నలిస్టులకు 8,535 హెల్త్‌కార్డులు ఇవ్వడం జరిగింది. మొత్తంగా తెలంగాణలో జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కలిపి 35,862 హెల్త్‌కార్డులు అందజేయడం జరిగిందన్నారు.

జర్నలిస్టులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నామని పేర్కొన్నారు. 16,793 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. తొలిసారిగా ఆన్‌లైన్‌లో బస్ పాసులు ఇస్తునామని చెప్పారు. తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా 4,427 మంది జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చాం. ప్రమాదంలో గాయపడిన, చనిపోయిన 203 మంది జర్నలిస్టులకు రూ. 2 కోట్ల 19 లక్షల ఆర్థిక సాయం ఇచ్చామని తెలిపారు.

చిన్నపత్రికలకు కూడా యాడ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పెద్ద పత్రికలకే యాడ్స్ ఇస్తున్నారని చెప్పడం అవాస్తవమన్నారు. 100 చిన్నపత్రికలకు రూ. 36 లక్షల చొప్పున యాడ్స్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న మంచి పథకాలను ప్రకటనల ద్వారా దేశవ్యాప్తంగా చెప్పగలుగుతున్నాం. దేశం మొత్తానికి చాటి చెబుతున్నాం. అభివృద్ధి, సంక్షేమం విషయంలో బీజేపీ పాలితరాష్ట్రాలు.. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి నేర్చుకుంటున్నాయని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

వార్డు మెంబర్‌గా కూడా గెలవగలరా

సోము వీర్రాజుకు బుచ్చయ్యచౌదరి సవాల్



రాజమండ్రి, సూర్య ప్రతినిధి : బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సవాల్ విసిరారు. సోము వీర్రాజు కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేరని, ఆయనకు దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తనపై పోటీ చేయాలని సవాల్ చేశారు. ఆదివారం గోరంట్ల మీడియాతో మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సభ కోసం సోము వీర్రాజు బెదిరించి డబ్బు వసూలు చేశారని ఆరోపించారు. పట్టిసీమపై సోము వీర్రాజు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కర్నాటకలోని తెలుగువారు బీజేపీని ఘోరంగా ఓడించబోతున్నారని, మోడీ, అమిత్‌షా నియంతలా వ్యవహరిస్తున్నారని బుచ్చయ్యచౌదరి తీవ్ర స్థాయిలో విమర్శించారు.

మరోసారి బస్సుయాత్ర ద్వారా ప్రజల్లోకి కాంగ్రెస్

- ఏప్రిల్ 1 నుంచి మలి విడత బస్సుయాత్ర
- 10 వరకు కరీంనగర్, వరంగల్, ఖమ్మం పర్యటన
- ఐక్యంగా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయం
- తొలి విడత బస్సుయాత్ర ద్వారా శ్రేణుల్లో ఉత్సాహం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపేందుకు మరోసారి బస్సుయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయించింది. గత నెల 26వతేదీన చేవెళ్ల నుంచి బస్సుయాత్ర ప్రారంభించిన కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. బస్సుయాత్రకు అనూహ్య స్పందన లభించడం, కార్యకర్తల్లో జోష్ పెరగడంతో, ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మలివిడుత బస్సుయాత్ర చేపట్టేందుకు టీ-పీసీసీ నాయకత్వం సన్నాహాలను చేసుకుంటోంది. తొలివిడుత బస్సుయాత్ర ద్వారా కాంగ్రెస్‌పార్టీ నేతలంతా ఐక్యతారాగాన్ని అలపించడంతో, క్యాడర్‌లోను కొత్త ఉత్సహం కనిపిస్తోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజునే కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేయడం, ఇద్దరి సభ్యత్వాలను రద్దు చేసిన నేపథ్యంలో బస్సుయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి, ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని టీ-పీసీసీ నాయకత్వం నిర్ణయించింది. మలివిడు బస్సుయాత్ర రూట్‌మ్యాప్ ఖరారు చేసిన టీ-పీసీసీ నాయకత్వం,కరీంనగర్ జిల్లా రామగుండం బహిరంగసభ వేదికగా ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడాలని భావిస్తోంది. ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 10వ తేదీ వరకు కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలో బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించింది. దీంతో ఉత్తర తెలంగాణలో బస్సుయాత్ర ముగించి, తిరిగి దక్షిణ తెలంగాణలో బస్సుయాత్ర చేపట్టాలని భావిస్తోంది.

శ్రేణుల్లో జోష్ నింపనున్న బస్సుయాత్ర

2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొన్నదని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు బస్సుయాత్ర దోహదపడుతుందని పార్టీ నేతలటున్నారు. తొలి విడుత బస్సుయాత్ర ద్వారా ఈ విషయం రుజువయిందని పేర్కొంటున్నారు. గతంలో రెండుసార్లు అధికారాన్ని కోల్పోయి, నిస్తేజంగా మారిన పార్టీ క్యాడర్‌లో పునరుత్తేజాన్ని నింపేందుకు గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసిన విషయాన్ని ఈసందర్భంగా కాంగ్రెస్‌నేతలు గుర్తు చేస్తున్నారు. వైఎస్ పాదయాత్ర చలువ వల్లే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చిందనేది నిర్వివాదాంశమని ఆపార్టీ నేతలు పలుమార్లు బహాటంగానే చెప్పుకొచ్చారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావాలంటే, టీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరముందంటున్నారు. దానికి బస్సుయాత్ర దోహదపడుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మరోసారి తమదే అధికారమని టీఆర్‌ఎస్ చెబుతున్న తరుణంలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపి, మనోస్థైర్యాన్ని పెంచేందుకు బస్సుయాత్ర అన్ని విధాలుగా దోహదపడుతుందంటున్నారు.

రెండు దశలుగా బస్సుయాత్ర

రాష్ట్ర వ్యాప్తంగా రెండు దశలుగా కాంగ్రెస్ నేతలు బస్సుయాత్ర చేయాలని నిర్ణయించారు. తొలివిడుత బస్సుయాత్రను ఇప్పటికే పూర్తి చేసిన కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, మలివిడుత బస్సుయాత్రం సన్నాహాలు చేసుకుంటోంది. బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీన ముగుస్తుండడంతో, బడ్జెట్ సమావేశాల అనంతరం పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా ఐక్యంగా మరోమారు బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. మలివిడుత బస్సుయాత్రలో భాగంగా కరీంగనర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని నియోజకవర్గాలను చుట్టముట్టి, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తూర్పారబట్టాలని నిర్ణయించారు. ప్రధానంగా రైతాంగ సమస్యలను ప్రస్తావించాలని కాంగ్రెస్‌నేతలు భావిస్తున్నారు. మద్దతుధర లభించక రైతులెదుర్కొంటున్న ఇబ్బందులు, రుణమాఫీ వడ్డీని మాఫీ చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా, వడ్డీ మాఫీ కానీ విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకట్టుకోవాలని భావిస్తున్నారు. అలాగే రైతు ఆత్మహత్యలు, ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవినీతి, నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిని ఎండగట్టాలని నిర్ణయించారు.

ఐక్యంగా ప్రజల్లోకి...

బస్సుయాత్ర ద్వారా నాయకులంతా కలిసి ఐక్యంగా ప్రజల్లోకి వెళ్లాలని టీ-పీసీసీ నాయకత్వం నిర్ణయించింది. తమమధ్యనున్న విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా ప్రజల్లోకి వెళ్లడం ద్వారా క్యాడర్‌లో జోష్ పెంచవచ్చునని, తామంతా ఐక్యంగా ఉన్నామన్న సంకేతాలను పార్టీ శ్రేణులకు పంపవచ్చునని భావిస్తున్నారు. 2014 ఎన్నికల్లో పార్టీ నేతల మధ్య సమన్వయలేమి వల్లనే అధికారానికి దూరమైయ్యామని భావిస్తోన్న కాంగ్రెస్ అగ్రనేతలంతా, ఈసారి ఐక్యంగా పనిచేయకపోతే నిండ మునిగిపోతామన్న భావనలో ఉన్నారు. తొలుత ఉత్తమ్ నాయకత్వాన్ని వ్యతిరేకించిన నేతలు సైతం, ఆయన్ని రెండవసారి అధ్యక్షునిగా నియమించిన తరువాత కలిసిపోయేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ప్రత్యేక హొదా ఉద్యమానికి మా సంఘీభావం

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్

అమరావతి,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు సాధన సమితి ఉద్యమానికి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) సంఘీభావం తెలిపింది. మా అధ్యక్షుడు, సభ్యులను ప్రత్యేక హోదా సాధన సమితి ప్రతినిధులు కలిశారు. ఏపీలో ప్రస్తుత పరిస్థితిని మా సభ్యులకు సాధన సమితి సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా తమ ఉద్యమానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. అనంతరం, ప్రత్యేక హోదా సాధన సమితి సభ్యుడు కె.రామకృష్ణ మాట్లాడుతూ, ప్రత్యేక హోదా ఉద్యమానికి మా సంఘీ భావం తెలిపినట్టు చెప్పారు.

వంటిల్లు



తెల్లవారగానే
తడబడుతూ
అడుగులు
నిదురమత్తులో
వంటింటిని చేరే
లైటర్ కై వెతుకులాట
దినాం తప్పని చాకిరీ గదిలో
అనుకుంటూ
వెలుగు కానరాని ఆమె బతుకులో
స్టవ్ మాత్రం వెలుగులో నిత్యం
వస్తువు ఏదైనా
ఆమెతోనే మెరుగు దిద్దు
ఆమె బతుకు దిద్దుబాటు పూజ్యం
ఆమె మనసు
సలసల కాగుతున్న ఎసరులా
ఎగిరి పడుతున్నా
గిన్నెపై మూతలా అదిమిపెడుతూ
కోరికలన్నీ గంజిలా వార్చేస్తూ
నిత్యనూతనంగా మనసు
పోపుగింజల డబ్బాలో
దాచుకున్న పదోపరకో ఆమె వి
బండ చాకిరికి మిగిలిన ఇనాం
ఘుమఘుమలాడుతున్న కూరల్లో
ఇమిడిన శ్రమ గుర్తెరగదు
కోస్తున్న కూరగాయల్లో
గాయాలను మరుస్తూ
వేగుతున్న దినుసుల్లో
వేసారిన సమస్యలను
చీల్చుకుంటూ
కుతకుత ఉడుకుతున్న
దేహాన్ని సంభాళించుకుంటూ
ఆగదిలోనే
జీవితం లో ఓభాగం
కునారిల్లిపోతున్నా
ఆమె ఆమెగా
ఎదిగే క్రమంలో
ఉతేజాన్నిచ్చే
ఎన్నో ఆగదిలో
ఆకళింపు
అవగాహన
అనుసరింపు
నిత్యాన్వేషిలా సాగితే
వంటిల్లే ఉద్యమ కేంద్రకం

– గిరిప్రసాద్ చెలమల్లు
మియాపూర్, హైదరాబాద్

బంగారు సీతమ్మ



పచ్చని పుడమికి పూసిన
మట్టి నుండి ఉద్భవించిన
ఆ బంగారు అయోనిజ
మిధిలా నగర వనంలో
ప్రేమ తీగై అల్లుకుపోయింది...!!


రాముడిని పరిణయమాడి
అయోధ్య రాణిగా
భర్త వెనుక నడిచి
అరణ్యంలో కాసిన గడ్డినే
హంసతూలికా సమానంగా
భావించిన అనురాగమూర్తి...!!

రావణుని చెరలో ధీరవనితగా
వెలుగు కిరణమై నిలిచి
అగ్గి కిలలతో అభ్యంగన
స్నానమాడి
పవిత్ర హృదయాన్ని
ఇలలో నిలుపుకుంది...!!
అయినా పురష సమాజం
కర్కశపు కూతలతో నిందిస్తే
అడవి తల్లినే పుట్టినిల్లుగా
భావించి ప్రసవానికి పయనమై
అక్కడే పురుడోసుకుంది...!!

రాముడి వెనుక సీత కాదు
రాముడి ముందు నిలిచి
సర్వజనహిత రామునిగా
తీర్చిదిద్దిన మహాసాధ్వి...!!

– అఖిలాశ, 072595 11956,
బెంగుళూరు

మనో చాంచల్యం



మస్తిష్కం మెదళ్ళు తొలిచే
మనోవైకల్యపు యూట్యూబ్ కత్తి
సామాజిక మాధ్యమాల
వస్త్రాపహరణతో
విర్రవీగుతున్నకురు సభాపర్వాలు..
వికృత వర్మల గొంతునుంచి
పెల్లుబికే పైశాచిక నాలుకలు..
ఆకలిగొన్నపులులై నిత్యం
వేటాడుతాయి!

హద్దుల్లేని పైత్యాన్ని జనం పై విసిరి
వద్దన్నకొద్దీ చెలరేగుతూ..
విచక్షణ మరిచిన మెదళ్ళకు
నిత్యం పదునుపెడుతూ..
ఎంతకూ చల్లారని ఆకలితో
జన్మనిచ్చిన పేగు సైతంవగచేలా
వున్న విలువను దిగజార్చాలని
చూస్తాయి!
చివరికి ఛీత్కారపు ఉమ్మువరదలో
కోల్పోయిన వునికి పట్టి వాల్చిన
మెదలతో..
లేని పరువును వ్యాపారపు
ఉల్లిపొరతో కప్పుకుని..
ఆత్మాభిమానం చచ్చిన
ఆకర్షణల మత్తుచల్లి..
సిగ్గు లజ్జల తాకట్టునే
బ్రతుకుదెరువు మార్గాలుగా
ఎంచుకుని..
వెకిలి కళ్ళతో వేలం వెర్రిగా
పుట్టగొడుగులై పుట్టి
ప్రాకులాడజూస్తాయి!

హామీపత్రం: ఈ రచన నా సొంతం. అనువాదం, అనుక(స)రణ కాదు. ప్రసారం ప్రచురణ కాలేదు. మరెక్కడా పరిశీలనలో లేదు.

– దేగల అనితాసూరి.

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

హనుమాన్‌ని చూసి భయపడినా, సంభాషించిన సీతాదేవి



– వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్



రామనామస్మరణ చేస్తూ, చూస్తున్న సీతాదేవికి, చెట్టుకొమ్మల్లో కనిపించింది ఒక కోతి. ఆమె కంటికి ఆ కోటి,తూరుపు కొండపై అప్పుడే ఉదయించీ, ఉదయించకున్న సూర్యుడిలా, తెల్లటి వస్త్రాలు ధరించి ప్రియవాక్కులు పలుకుతున్న వాడిలా, మెరుగైన పింగళ వర్ణం కలవాడిలా, అశోక పుష్పాలరాశి నిబోలిన ఎర్రటిముఖం కలవాడిలా, అద్భుత పరాక్రమవంతుడిలా, పచ్చనికళ్లు కలవాడిలా కనిపించింది.(సూర్యబింబం కనిపించీ, కనిపించని సమయమయిందన్న సూచన, రామచంద్రమూర్తనే సూర్యదర్శనం త్వరలో జరగబోతున్నదన్న సూచనా ఇందులో ధ్వనిస్తాయి)

కోతిని చూడగానే వళ్లుజలదరించింది సీతకు. భయంకరమైన కోతిరూపాన్ని చూసిన తనకేం కీడు జరగబోతున్నదో అని భయపడింది సీత. శోకంతో, రామలక్ష్మణులను స్మరించి మెల్లగా ఏడ్చింది సీత. అయితే తాను చూసింది, సుగ్రీవుడి మంత్రుల్లో శ్రేష్టుడూ, ఆయన బంటుగా వచ్చినవాడూ, బుద్ధిమంతుడూ, వాయుకుమారుడూ, భయంకర భీమరూపం కలిగిన హనుమంతుడనే విషయం ఆమెకు తెలియదు. మనోవేదనతో దుఃఖిస్తున్న సీత, వినయవంతుడుగా వున్న హనుమంతుడిని చూసి, ఇదికలేమో అనుకుని, స్మృఎతితప్పి, శవంలా అయిపోయి, తిరిగి తెలివి తెచ్చుకుని, తనలో తనే అనుకుంటుందీ విధంగా కలలో కోతిని చూస్తే కీడంటారు. నేనుకోతినికలగన్నాను. కీడుకలగనున్నదేమో! రామలక్ష్మణులకు మేలుకలుగుగాక! మాతండ్రి జనకమహారాజు కుశలంగావుండుగాక! అయినా ఇదికలగాదే! నిద్రరాని నాకు కలలెలా వస్తాయి? అసలు దుఃఖంతో బాధపట్టున్న నాకు నిద్ర ఎలా వస్తుంది? సుఖమెక్కడనుండివస్తుంది? నిద్రలేనందున కలకాదిది. రామదూత ఇంత సముద్రాన్ని దాటి రావణుడి అంతఃపురానికి రావటమనేది నమ్మరాని విషయం. అంటే, ఇది నిజంకాదు. బహుశా నేనెప్పుడూ రామనామ స్మరణే చేస్తున్నందువల్ల, ఆయన్ను గురించిన మాటలే వినవస్తుండవచ్చు. ఇదే వాస్తవం. రామచంద్రమూర్తిపైనే మనస్సు నిలిపి, దుఃఖంతో పరితపిస్తున్న నాకు, వేరే ఆలోచన లేకపోవడంతో, నేనేదిచూసినా, ఎందు చూసినా, రాముడి స్వరూపమే కనబడుతుండవచ్చు. ఆయన కథలే వినపడుతుండవచ్చు. నా మోహమే ఒక కోతిరూపంలో పలుకుతున్నదేమో!ఈ ఆలోచనా సరైందికాదేమో! మనస్సుకు రూపంవుండదుకదా! ఈకోతి స్పష్టంగా రూపంతో కనిపిస్తున్నదే! ప్రత్యక్షంగా కనపడుతూ, నన్ను చూసి మాట్లాడుతుంటే, ఇదిమాయ ఎట్లా అవుతుంది? ఇది వాస్తవమయ్యుండాలి.

ఇలా అనుకుని, తాను చూసింది వాస్తవంగా కోతేనని నిశ్చయించుకుంటుంది. రెండు చేతులు జోడించి, బ్రహ్మకు, అగ్నికి, బృఎహస్పతికి, నమస్కరించుతుంది. కోతిచెప్పిన మాటలన్నీ నిజం కావాలని, భిన్నంగా జరుగవద్దని కోరుకుంటుంది. సీతాదేవి మనస్సుకు తాను నిజమైన కోతేనన్న నమ్మకం కుదిరిందనీ, పూర్తిగా నమ్మకంఇంకా కుదరలేదని భావిస్తాడు హనుమంతుడు.

తనమీద సీతకు కొంత విశ్వాసం కలిగిందన్న నమ్మకంతో, హనుమంతుడు పైకొమ్మనుండికింది కొమ్మకు దిగుతాడు. వినయవంతుడి వేషంలోనే వుండి, రెండు చేతులు జోడించి, శిరస్సు వంచుకుని, వినయంతో, తియ్యనిమాటలతో ఇలా అంటాడు సీతతో:అమ్మా పతివ్రతారత్నమా! నాప్రార్థనవిని నన్నునుగ్రహించి నువ్వెవరివో, ఎందుకిట్లా మాసిన పట్టువస్త్రం కట్టుకుని, కొమ్మను పట్టుకుని, నిలబడి వున్నావో చెప్పు తల్లీ? తామర రేకులనుండి నీళ్లు పడుతున్నట్లే, నీకళ్ల నుండి నీరెందుకు కారుతున్నది? నీవు కిన్నెర స్త్రీవా? వసువుల, రుదల భార్యవా? పన్నగస్త్రీవా? దేవతాస్త్రీవా? యక్ష కాంతవా? చంద్రుడుని విడిచి నేలరాలిన రోహిణివా? నీ శుభ లక్షణాలు చూస్తుంటే, నీవు మనుష్య స్త్రీవి కావనీ, దేవతాస్త్రీవనీ అనుకుంటాను. పోనీ, కోపంతోనో, మోహంతోనో, భూమి మీద తిరగటానికి వశిష్టుడిని విడిచివచ్చిన అరుంధతివి కావుకదా?

అమ్మా! ఎక్కడనుండి నీవిక్కడకు వచ్చావు? ఎందుకు దుఃఖిస్తున్నావు? నీతండ్రి ఎవరు? తోడబుట్టిన వాళ్లెవరు? భర్త ఎవరు? కొడుకెవరు? నీరూప, గుణాలను బట్టి నీవు దేవతాస్త్రీవనుకున్నాను కాని, రాచరికపు స్త్రీలకు వుండాల్సిన లక్షణాలు, చిహ్నాలు, నీకుండడంతో, నీవు దేవతాస్త్రీవి కాదని అనిపిస్తున్నది.

(చక్రం, స్వస్తికం, వజ్రం, ధ్వజం, మత్స్యం, గొడుగు ఆకారంలాం రేఖలు పాదంలోవుంటే, రాజపత్ని అవుతుందట. కాలివేళ్ల నడిమిభాగం భూమిని తాకి వుంటే, అఖండ భోగాలు కలుగుతాయి. బొటనవేలు ఎత్తుగా, గుండ్రంగావుంటే, అమిత సుఖాలు కలుగుతాయి. మీగాలు ఎత్తుగా, చెమటలేకుండా, నరాలు కనిపించకుండా, సున్నగా, మెత్తగా, బలిసినవిగా వుంటే రాజు భార్యవుతుంది. పిక్కలు, రోమాలు లేకుండా, నున్నగా, గుండ్రంగా, నరాలు కనిపించకుండావుంటే రాజపత్ని అవుతుంది. తొడలు దృఎఢంగా ఏనుగు తొండాల్లా, నున్నగా, లావుగా, గుండ్రంగా, వెంట్రుకలు లేకుండావుంటే రాజపత్ని అవుతుంది. ఇలా ఆమెకున్న అనేక చిహ్నాల వల్ల సీత రాజపత్ని కావచ్చునని హనుమంతుడి నిశ్చయం) తల్లీ! నీవు క్షత్రియస్త్రీవని కూడా నీ శుభచిహ్నాలు చూసి భావిస్తున్నాను. భూమండలాన్నంతా పరిపాలించే రాజశష్టుడి పట్టపురాణివని కూడా నేను ఊహిస్తున్నాను. ఒకవేళ దండకారణ్యంలో తిరుగుతున్నప్పుడు, రావణాసురుడు బలాత్కారంగా ఎత్తుకొచ్చిన సీతవు కావుకదా! నిజం చెప్పు.మనుష్య స్త్రీలకుండని నీ అందం, దీక్షతో వున్న నీ వేషం, నీ కాంతిహీనత, ఇవన్నీ చూస్తుంటే నీవు రామచంద్రమూర్తి భార్యవన్న సందేహం కలుగుతున్నది. నా అభిప్రాయం నిజమేకద! చెప్పాలి అని అడుగుతాడు హనుమంతుడు సీతాదేవిని. త్రిజట మాటలకు భయపడ్డ రాక్షస స్త్రీలు సీతను వదిలి ఎక్కడి వారక్కడే దూరంగా పోయారు కొంతసేపు. అందువల్లనే సీతతో మాట్లాడటానికి కొన్త సమయం దొరికిన్ది హనుమంతుడికి. (సీతావిలాపం, ముముక్షువైన ప్రపన్నుడివిలాపం, ఒకటేనని ముందే చెప్పడం జరిగింది. సంసారంతరించేమార్గం తెలీక, నిర్వేదంతో తనను ఆశ్రయించిన జీవులను రక్షించటానికి, భగవంతుడు ఆచార్యులను పంపు తాడని కూడా చెప్పుకున్నాం. ఇట్టి భగవత్సహాయం, ప్రత్యక్షంగానో, పరోక్షం గానో దేహాభిమానాన్ని పూర్తిగా వదిలిపెట్టి,తన కొరకే భగవంతుడి మాన, ప్రాణాలను పోగొట్టుకోటానికి సిద్ధపడే పరతంత్రులకు మాత్రమే లభిస్తుంది. స్వప్రయత్నంతో, దేహంపై ఏమాత్రం అభిమానమున్నా, ఆ సహాయం రాదు. సీతాదేవి తనను, రాక్షసులు ఏం చేసినా, చేసుకోమని చెప్పి,దేహాభిమానాన్ని విడిచి, నిద్రాహారాలు మాని, ఏకాగ్రతతో, బుద్ధి పూర్వకంగా, తన దేహాన్నీ, ప్రాణాన్నీ, రామచంద్రమూర్తికే సమర్పించాలనుకొని, నిరాశతో మరణించాల నుకొని సిద్ధపడిందో, అప్పుడే హనుమంతుడి ద్వారా ఆచార్య లాభ ప్రాప్తి కలిగింది).

జేజేలు వాల్మీకి మహర్షి జేజేలు

మాయదారి మందర
ఎంత పని చేసెనో
కైకేయి మనసున విషబీజంనాటె
దశరథుడు కృంగె కైకేయి కోరిక విని

చివరకు వెడలె రాముడు అడవులకు
కన్నీటి మడుగాయె అయోధ్య వీధులన్ని

పరిచారికల సేవలతో
రత్న మణి మాణిక్యాలు పొదిగిన
హంసతూలికా పానుపుపై
పవలించే సీతారాములకు
పర్ణశాల జీవితం

షడచులు ఆరగించే ఉదరాలకు
కందమూలాలు ఆధారమయ్యె

విపరీతబుద్ధి జనించె రాక్షసరాజుకు
సీతమ్మనే చెరబట్టబూనె
మాయలేడి చేసె మాయ
సీతమ్మ వంటరైన వేళ
భిక్షువై ఏతెంచి రావణుడు
లక్ష్మణరేఖను దాట ప్రేరేపించె

అంత సీతమ్మను తాక శంకించి
భూగడ్డనే తన భుజస్కందాలపై
పెకలించుకొని లంకకు జేర్చె

సీతమ్మ జాడ తెలియక
రోదించె మన రాముడు

హనుమంతుడు విలపించె
లంకాదహనం చేసె
రామ రావణ యుద్ధం తప్పదాయె

కథ సుఖాంతమనుకొంటె
చాకలి మాటలు తెచ్చె తంటా



నిందుచూలాలని ఎంచక
ప్రజావాక్ పరిపాలకుడై
సీతమ్మను అడవిపాలు జేసె రాముడు

అకట! సీతమ్మ తల్లికి ఆశ్రమవాసం
అయినా వాల్మీకి మహర్షి అభయంచేకూరె
లవకుశులు జన్మించిరి లోకమాతకు
మహర్షి చెంత విద్యాబుద్ధులు
తండ్రినే ఎదిరించి నిలబడే స్థాయికి తెచ్చే

సీతమ్మ భూలోక జీవనానికి
పలికె ముగింపు
భూమాత వడిలో చేరె ఈమాత
శ్రీరాముడు కృంగె సీతా సీతా సీతా
అంటూ
కర్తవ్యాన్ని బోధించె వాల్మీకి మహర్షి
కష్టాలకడలి జీవితానికి
ముగింపు కదా రామ కథా

ఏవేళ ఎల్లవేళలా ఆడిన మాట జవదాటని
సుగునాభి రాముని
ప్రజావాక్పరిపాలకునిగా
ఏక పత్నివ్రతునిగా
రామ లక్ష్మణ భరతశత్రఘ్నుల సోదర ప్రేమ
అసూయకు ఫలితం ఏమిటో
పరస్త్రీమోహం రావణ సంహారం
ఇన్ని నీతులు భోధించిన
నీతిశతకం
మన రామాయణం

అట్టి అపురూప కావ్య సృష్టికర్త
వాల్మీకి మహర్షికి
ఈ శ్రీరామ నవమి పర్వదినాన
పలుకుదాం జేజేలు

–డా విడి రాజగోపాల్

నందగిరి ఇందిరాదేవి 'పందెం'

ఈ కథానిక 1941 జనవరి, గృహలక్ష్మి పత్రికలో ప్రచురితమైంది

ఆ రోజు సేఠ్ రాజారాం ఇంట్లో సమావేశం. కులాసాగా కబుర్లు చెప్పుకోసాగారు. గ్లాసుల్ని ఖాళీచేయసాగారు.

హఠాత్తుగా సంభాషణ ఉరిశిక్ష, యావజ్జీవశిక్షల వైపు మళ్లింది.

"యావజ్జీవ ఖైదు అనుభవించడం కష్టం. అంతకన్నా రెండు నిముషాల్లో ప్రాణంపోయే ఉరిమేలు" అన్నాడు రాంలాల్.

"ప్రాణం పోయేకన్నా బ్రతికుంటే బలుసాకు తినడం మేలు" అంటాడు నరోత్తందాస్.

"స్వేచ్ఛలేని యావజ్జీవ ఖైదు కన్నా ఉరే మేలు" అంటాడు రాజారాం.

"ఈ రెండు శిక్షలూ నాగరికత గల దేశాల్లో ఖండించదగినవే. కానీ ఈ రెంటిలో నాకయితే యావజ్జీవ ఖైదే మేలనిపిస్తోంది" అంటాడు నరోత్తందాస్.

"యావజ్జీవ ఖైదనుభవించడం ఎంత కష్టమో తెలుసా?" రాజారాంలో పంతం పెరిగింది.

వాదనలు పెరిగాయి. రాజారాం నరోత్తందాస్‌ల మధ్య మిగతా మిత్రులు మందుకొడుతూ వాళ్ళిద్దరి మధ్య వాదాన్ని పెంచసాగారు.

"ఐదేళ్ళు ఒక గదిలో బందిగా ఉండు చాలు. రెండులక్షలిస్తా" అంటాడు రాజారాం.

"ఐదేళ్ళు కాదు, పదేళ్ళుంటా. లక్ష రూపాయల పందెం అంటాడు నరోత్తందాస్.

పందెం ఖరారవుతుంది. కాగితం మీద రాసుకుంటారు కూడా!

రాజారాం తోటలోని ఓ గదిలో నరోత్తందాస్‌కిస్తాడు. అతనికి కావలసినవన్నీ ఆ గదికే చేరేట్టు ఏర్పాట్లు జరుగుతాయి.

మొదటి సంవత్సరం చాలా విచారంగా గడుపుతాడు నరోత్తందాస్. రెండేళ్ళు గడిచాక ఒంటరితనానికి అలవాటు పడి పుస్తకాల్నే మిత్రులుగా చేసుకుని విపరీతంగా చదవడం ప్రారంభిస్తాడు.

రాజారాంకి ఒక్క క్షణం అమ్మో! రెండు లక్షల పందెం ఓడిపోతానేమో' అనిపించినా ఖచ్చితంగా ఒంటరితనాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుంటాడని సరిపెట్టుకుంటాడు.

రాజారాం ఊహల్ని ఛిన్నాభిన్నం చేస్తూ, పదేళ్ళు పూర్తిచేస్తాడు నరోత్తందాస్.

'తెల్లవారితే రెండు లక్షలివ్వాలి. అసలే వ్యాపారం దెబ్బతింది' అనుకుంటూ ఆ రాత్రి నరోత్తందాస్‌ని అతనున్న గదిలోనే చంపాలని కత్తితీసుకుని తోటలోకి వెళ్తాడు.


కుర్చీలో కదలకుండా కూర్చున్న నరోత్తందాస్, శబ్దంచేసినా కదలడు. అతని గడ్డం, జుట్టు బాగా పెరిగాయి. చిక్కిపోయాడు ఎండ తగలకపోవడంతో శరీరం రంగు మారింది.

'అలా కూర్చోవడం ఈ పదేళ్ళలోనూ అలవాటైపోయి ఉంటుంది. పుస్తకాన్ని చదువుతూ కూర్చునే నిద్రలోకి జారుకుని ఉంటాడు' అనుకుంటూ గదిని కలియజూస్తాడు. 'గది నిండా పుస్తకాలే! ఎన్ని చదివాడు' అనుకుంటూ చూపుల్ని మళ్ళీ నరోత్తందాస్‌వైపే మళ్ళించిన రాజారాంకి అతను రాసిపెట్టిన ఉత్తరం కనిపిస్తుంది.

దాంట్లో–

రేపటితో నాకు స్వేచ్ఛలభిస్తుంది. ఈ పదేళ్ళలో నాకర్థమైంది ప్రపంచమంతా మిథ్యని! ఈ పదేళ్ళు పుస్తకాలద్వారానే విహరించాను, విశ్రాంతి తీసుకున్నాను. అంతే అనుభవమైంది నాకు.

పుస్తకాల ద్వారా ఎంతో జ్ఞానాన్ని సంపాదించాను. నా మిత్రులందరికన్నా తెలివిగల వాడినయ్యాను. అప్పట్లో రెండు లక్షలమీద ఆశపడ్డాను, ఇప్పుడా వ్యామోహం లేదు! ఐహిక సుఖాలన్నీ అనుభవించేసినట్లే అనిపిస్తోంది... అందుకనే నిర్ణీత సమయంకన్నా ముందుగా వెళ్ళిపోయి



మన ఒప్పందాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాను–అని ఉంటుంది.

ఆ ఉత్తరాన్ని చదివి 'నూరేళ్ళు జీవించు నరోత్తందాస్' అనుకుంటూ వెనుదిరుగుతాడు రాజారాం.

తెల్లవారిన తర్వాత చౌకీదారు పరుగెత్తుకుంటూ రాజారాం దగ్గరకు వచ్చి 'ఖైదీ పరారయ్యాడ'ని చెబ్తాడు.

రాజారాం బల్లమీదే ఉన్న ఒప్పంద పత్రాన్ని మరోసారి చూసి, దానిని రాజారాం డ్రాయరులో పడేసాడనడంతో రచయిత్రి కథానికని ముగిస్తారు.

క్లుప్తంగా, స్పష్టంగా–పెద్ద కాన్వాస్ ఉన్న కథానిక కూడా– ఎలా రాయవచ్చో ఈ కథానికని చదివితే అర్థమవుతుంది. అంశాలు ఒక్కోదాన్ని క్లుప్తంగా చెబుతూనే పటిష్ఠమైన కథనంతో నడిపిన రచయిత్రి చాతుర్యం గొప్పది! మనం 'బ్లెడ్జ్' అనుకుంటుంటామే అది అద్భుతం!

ఐహిక వాంఛల నుంచి ఓ వ్యక్తి పూర్తి ఆధ్యాత్మిక ధోరణికి మార్చడంతో రచయిత్రి డబ్బు, ఇహలోక విషయాలపట్ల ఆసక్తిని వీడు అనే విషయాన్ని బలంగా చెప్పగలుగుతారు. అలాగే 'పుస్తకాల్ని మించిన నేస్తాలు ఉండరు' అని చెబుతూనే, వాటి ద్వారానే తనలో ఈ మార్పు వచ్చిందనే విషయాన్ని సూటిగా చెప్పారు.

'మంచి కథానికకు ఓ ఉదాహరణగా నందగిరి ఇందిరాదేవిగారి 'పందెం'ని చెప్పుకోవచ్చు. అందరూ తప్పక చదవాల్సిన కథానిక ఇది.

–డా॥ వేదగిరి రాంబాబు, 9391343916



కప్పు టీ ధర చూసి షాకైన ఆర్థిక శాఖ మాజీ మంత్రి చిదంబరం

చెన్నై: కప్పు టీ ధర రూ.135. కాఫీ ధర రూ.180. ఈ ధర చూసి కేంద్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి పి.చిదంబరం కూడా బెంబేలెత్తిపోయారు. ఈ విషయాన్ని ఆయన ట్విటర్ ద్వారా వెల్లడించారు. ఆదివారం ఉదయం చిదంబరం చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. ఫ్లైట్‌కు ఇంకా సమయం ఉండడంతో వీఐపీ క్యాబిన్‌లో కూర్చున్నారు. ఈ నేపథ్యంలో తన గార్డుని టీ తీసుకురావాల్సిందిగా కోరారు. అతను టీ తెచ్చాక దాన్ని చూసి షాకవడం చిదంబరం వంతైంది. ఎందుకంటే అందులో పాలతో చేసిన టీ కాకుండా టీ బ్యాగ్ ముంచిన టీ ఉంది. ఈ విషయాన్ని చిదంబరం ట్విటర్ ద్వారా వెల్లడిస్తూ.. చెన్నై ఎయిర్‌పోర్ట్‌లోని కాఫీ హోటల్‌లో టీ ఆర్డర్ చేశాను. చిన్న కప్పులో వేడి నీళ్లు పోసి ఓ టీ బ్యాగ్ వేసి ఇచ్చారు. దాని ధర రూ.135. ఆ తర్వాత కాఫీ ఎంత అని అడిగాను. రూ.180 అని చెప్పారు. ఇంత ధర ఉంటే ఎవరు కొంటారు అని అడిగాను. అతను చాలా మంది కొంటారు అని చెప్పడంతో షాకయ్యాను. వెంటనే ఆ టీ వద్దని చెప్పి వచ్చేశాను. నేను చేసింది తప్పా? కరెక్టా? అని పేర్కొన్నారు చిదంబరం. చిదంబరం ట్వీట్‌ను చూసిన వారి నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. పలువురు నెటిజన్లు, ఎయిర్ పోర్టుల్లో కాఫీ, టీల ధర కాంగ్రెస్ హయాంలోనూ అలాగే ఉందని గుర్తు చేస్తున్నారు. ఈ ధర ఇప్పటికిప్పుడు పెరిగింది కాదని వ్యాఖ్యానిస్తున్నారు. చిదంబరానికి ఇప్పటికి విమానాశ్రయాల ధరల గురించి తెలిసిందా? అని ప్రశ్నలు గుప్పిస్తున్నారు.

ఆధార్‌పై అసత్య కథనాలు రాస్తే సీరియస్ యాక్షన్

- యూఐడీఏఐ వార్నింగ్
- ఆధార్ వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపుతూ జెడ్‌డీ నెట్ అనే వెబ్‌సైటులో వచ్చిన కథనంపై సీరియస్
- సరైన ఆధారాలు లేకుండా కథనాలు రాస్తే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- ఆధార్ సమాచారం గోప్యంగానే ఉందని పునరుద్ఘాటన
- ఆధార్ లీకైందంటూ జడ్ టీ నెట్ సంచలన కథనం
- కొట్టి పడేసిన యూఐడీఏఐ
- కార్డు దారుల వ్యక్తిగత వివరాలు ఎవరైనా పొందే అవకాశం
- ఓ ప్రభుత్వ సంస్థ నెట్ వర్క్ వైఫల్యం వల్లే
- జెడ్ టీ నెట్ అనే సంస్థ సంచలన కథనం

న్యూఢిల్లీ: ఆధార్ గోప్యతపై ఇటీవల కాలంలో వార్తాపత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వస్తున్న విమర్శలపై భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా–యూఐడీఏఐ) తీవ్రంగా స్పందించింది. ఆధార్‌కు సంబంధించి అసత్య కథనాలు, అవాస్తవాలను ప్రసారం చేసినా, ప్రచురించినా న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఆధార్ వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపుతూ జెడ్‌డీ నెట్ అనే వెబ్‌సైటు రాసిన కథనానికి యూఐడీఏఐ ఈ మేరకు స్పందించడం గమనార్హం. వినియోగదారుల వ్యక్తిగత వివరాలతో పాటు వారి బ్యాంకు ఖాతాల వివరాలను కూడా సులువుగా బట్టబయలు చేసే పద్ధతులు ఉన్నాయని, అందుకు ప్రభుత్వ కార్యాలయాల్లోని కంప్యూటర్లు సరిపోతాయంటూ జెడ్‌డీ నెట్ కథనం పేర్కొంది. లోపాలను సరిచేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఇలాంటివి ఆగడం లేదని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆధార్ గోప్యతపై సరైన ఆధారాలు లేకుండా కథనాలు ప్రచురిస్తే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని యూఐడీఏఐ హెచ్చరిక జారీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, ఆధార్ సమాచారం అత్యంత సురక్షితంగానూ, భద్రంగానూ ఉన్నట్లు ప్రభుత్వం మొదట్నుంచీ చెబుతున్న సంగతి తెలిసిందే.



కాగా, ఆధార్ డేటా భద్రతపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. వ్యక్తుల సమాచారం లీకైందంటూ ఢిల్లీకి చెందిన పరిశోధనా సంస్థ జెడ్ టీ నెట్ ఓ వార్తను తన వెబ్ సైట్లో పోస్ట్ చేసింది. ఆధార్ కార్డు దారుల వ్యక్తిగత సమాచారం, ఆధార్ నంబర్, వారి బ్యాంకు ఖాతాల వంటి వివరాలను పొందేందుకు ప్రభుత్వానికి చెందిన ఓ సంస్థ నిర్వహిస్తున్న నెట్ వర్క్ పావుగా ఉపయోగపడిందని ఆ కథనంలో ఉంది. దీంతో ఎవరైనా సరే ఆధార్ కార్డుదారుల సమాచారాన్ని డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఏర్పడినట్టు తెలిపింది. అయితే ఆ ప్రభుత్వ సంస్థ పేరును జెడ్ టీ నెట్ వెల్లడించలేదు. కాగా, ఈ కథనంలో ఎటువంటి వాస్తవం లేదని యూఐడీఏఐ ప్రకటించింది. ఆధార్ డేటా బేస్ లో ఎటువంటి ఉల్లంఘనలు చోటు చేసుకోలేదని స్పష్టం చేసింది. ఆ మధ్య కూడా ఆధార్ డేటా చోరీ జరిగిందంటూ ఓ సంస్థ సంచలనం సృష్టించే ప్రయత్నం చేసిన విషయం గుర్తుండే ఉంటుంది.

అంబానీ ఇంట పెళ్లి సందడి

ఆకాశ్ అంబానీ, శ్లోకా మెహతా నిశ్చితార్థం


- గోవాలో జరిగిన కార్యక్రమం
- హాజరైన దగ్గరి సన్నిహితులు, బంధుమిత్రులు
- శ్లోకా చేయందుకుని కలిసి అడుగులు వేసిన ఆకాశ్
- కాబోయే కోడలికి మిఠాయిలు తినిపించిన ముఖేష్ అంబానీ
- శ్లోకాను మా కుటుంబంలోకి ఆనందంగా ఆహ్వానిస్తున్నాం
- ఆకాశ్ అంబానీ తల్లి నీతా అంబానీ
- వీరిద్దరిదీ ప్రేమ వివాహమే




పణజి: దేశంలోనే అత్యంత ధనికుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ సామ్రాజ్యాధినేత ముకేశ్ అంబానీ కుమారుడు ఆకాశ్ అంబానీ, రస్సెల్, మోనా మెహతా దంపతుల కుమార్తె శ్లోకా మెహతాను పెళ్లి చేసుకోనున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. వాటిని నిజం చేస్తూ ఆకాశ్ అంబానీ, శ్లోకా నిశ్చితార్థం గోవాలో శనివారం జరిగింది. ముకేశ్ అంబానీ దంపతులు, అటు రస్సెల్ మెహతా దంపతుల సమక్షంలో ఇది జరిగింది.

ఆకాశ్ ఎడమ చేతిపై శ్లోకా తన ఎడమ చేతిని ఉంచి అడుగులు వేస్తున్న ఫొటో, శ్లోకాకు ముకేశ్ అంబానీ స్వీట్ తినిపిస్తున్న ఫోటోలు బయటకు వచ్చాయి. అయితే, వివాహం ఎప్పుడన్న వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. శ్లోకా మెహతా, ఆకాశ్ అంబానీ ఇద్దరూ ధీరుబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్లో కలసి చదువుకున్నారు. అప్పటి నుంచి ఉన్న పరిచయంతో వారు ఒక్కటవుతున్నారు. శ్లోకా తండ్రి రోజీ బ్లూ డైమండ్స్ అనే ఓ పెద్ద డైమండ్స్ కంపెనీ అధినేత. ఈ విషయమై అకాశ్ తల్లి నీతా అంబానీ స్పందిస్తూ... శ్లోకా నాలుగేళ్ల వయసు నుంచి తనకు తెలుసునని, ఆమెను తమ కుటుంబంలోకి ఆనందంగా ఆహ్వాని స్తున్నామని చెప్పారు.

అంబానీల ఇంట్లో పెళ్లి వేడుక ఎప్పుడా అనే వార్తలకు తెరపడింది. అపర కుబేరుడు, రిలియన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ, వజ్రాల వ్యాపారీ రసెలా మెహతా కుమార్తె శ్లోకా మెహతాల నిశ్చితార్థం గోవాలో ఘనంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోలను అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తున్నారు. ఈ వేడుకలో ముఖేష్ అంబానీ, శ్లోకాకి స్వీట్ తినిపిస్తున్న ఫోటో వైరల్‌గా మారింది. ఆకాశ్, శ్లోకాలు దేశంలోనే అతి సంపన్న కుటుంబాలకు చెందిన వారు కావడంతో వీరి పెళ్లి విషయం కొంతకాలంగా హాట్ టాపిక్‌గా మారింది. పెళ్లి మాత్రం ఈ ఏడాది చివర్లోగానీ, వచ్చే ఏడాది ఆరంభంలోగానీ జరగవచ్చని తెలుస్తోంది. నిశ్చితార్థానికి సంబంధించి అంబానీ కుంటుంబం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలుబడలేదు. ఇక ముకేశ్, నీతా అంబానీలకు ముగ్గురు సంతానం. వీరిలో పెద్ద కుమారుడు ఆకాశ్, కుమార్తె ఈషా అంబానీలు కవలలు. చిన్న కుమారుడు అనంత్ అంబానీ. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలోని టెలికం వెంచర్ రిలయన్స్ జియో కంపెనీ బోర్డులో ఇప్పటికే ఆకాశ్ అంబానీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రోజీ బ్లూ డైమండ్స్ అధినేత రసెల్ మెహతా, మోనా మెహతాల ముగ్గురు సంతానంలో చిన్న కూతురు శ్లోకా. 2009లో హైస్కూలు విద్యను పూర్తి చేసుకున్న శ్లోకా మెహతా... ఆ తర్వాత ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో ఆంత్రపాలజీ డిగ్రీ చదివారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ నుంచి న్యాయశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. రోజీ బ్లూ ఫౌండేషన్‌లో 2014 జూలై నుంచి డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.







అప్పుడే చిగురించిన ప్రేమ

ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుకొనే సమయంలోనే ఆకాశ్, శ్లోకా ఒకరినొకరు ఇష్టపడేవారని, 12వ తరగతి బోర్డు పరీక్షలు పూర్తి కాగానే ఆకాశ్ ఆమెకు తన ప్రేమను వ్యక్తపరిచారని తెలుస్తోంది. శ్లోక కూడా అతని ప్రేమను అప్పుడే అంగీకరించడం, కొంతకాలం క్రితమే కుటుంబసభ్యులు వారి ప్రేమకు పచ్చ జెండా ఊపారు.

హెచ్‌ఎంజీ స్టోన్స్ డిజైన్డ్ స్టోన్ గ్యాలరీ



బెంగళూరు: ప్రముఖ హెచ్‌ఎంజీ స్టోన్స్ దేశంలో తొలిసారిగా అంతర్జాతీయ డిజైన్డ్ అండ్ క్యూరేటెడ్ స్టోన్ గ్యాలరీని బెంగళూరులో ప్రారంభించింది. ఈ గ్యాలరీని ఇటాలియన్ డిజైన్ ఫర్మ్ తీర్చిదిద్దింది. ఈ గ్యాలరీ దేశంలోనే ప్రతిష్టాత్మకమైనదిగా మారుతుందని సంస్థ తెలిపింది. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా హెచ్‌ఎంజీ స్టోన్స్ సీఈవో అండ్ ఫౌండర్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ సంస్థకున్న మూడు దశాబ్ధాల అనుభవంతో ఈ మార్బల్ అండ్ గ్రానైట్ గ్యాలరీని ప్రారంభించింది. దేశంలోని వినియోగదారులందరికీ అందుబాటులో తాము సేవలు అందిస్తున్నామన్నారు.

మెట్రో భాగస్వామ్యంతో కోల్గేట్ అవగాహన



హైదరాబాద్: నోటి సంరక్షణలో అగ్రగామి సంస్థ కోల్గేట్ ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా మెట్రో క్యాష్ అండ్ క్యారీ భాగస్వామ్యంతో నెలరోజులపాటు నీటిని ఆదా చేయండి అనే నినాదంతో ఒక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా అన్ని మెట్రో మాల్‌లలో కోల్గేట్ స్ట్రాంగ్ టీత్, కోల్గేట్ స్వర్ణ వేదశక్తి ప్యాక్‌ల కొనుగోలుపై రూ. 10 విరాళంగా అందిస్తుంది. ఈ కార్యక్రమం దేశంలోని అన్ని మెట్రో మాల్స్‌లో మార్చి 1 నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా కోల్గేట్ పామోలివ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇసామ్ బచలాని మాట్లాడుతూ మా ఎన్‌జీవో సాయంతో నీటి ఆదాపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

30 జీబీ డేటా ఉచితం: ఎయిర్‌టెల్



న్యూఢిల్లీ: ఎయిర్ టెల్ కస్టమర్లకు శుభవార్త. ఈ సంస్థ 4జీ వోల్టే సర్వీసులను అధికారికంగా ప్రారంభించే సన్నాహాల్లో ఉంది. దీనికంటే ముందు సాంకేతిక సన్నద్ధత, లోపాల గుర్తింపునకు గాను 4జీ వోల్టే బీటా సేవలను దేశవ్యాప్తంగా కొన్ని సర్కిళ్లలో ఆరంభించింది. ఉచితంగా డేటా వినియోగించుకోండి... మా టెక్నాలజీ ఎలా ఉందో పరీక్షించి అభిప్రాయాలు చెప్పండి అంటూ ఈ సంస్థ ఆహ్వానం పలుకుతోంది. ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒడిశా, పశ్చిమబెంగాల్, అసోం, బిహార్, పంజాబ్ సర్కిళ్లలో ఎయిర్ టెల్ వోల్టే బీటా కార్యక్రమం అందుబాటులో ఉంది. ఉచిత డేటా ప్యాకేజీలో భాగంగా యూజర్లు 30జీబీ వరకు యాక్సెస్ చేసుకోవచ్చు. ఇందులో 10జీబీ డౌన్ లోడింగ్ కు తొలుత అవకాశం ఇస్తుంది. నాలుగు వారాల వినియోగం తర్వాత ఫీడ్ బ్యాక్ తీసుకుంటుంది. అనంతరం మరో 10జీబీ డేటా ఉచితంగా ఇస్తుంది. ఆ తర్వాత మరో నాలుగు వారాలు గడిచిన అనంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుని చివరిగా 10 జీబీ డేటా ఇస్తుంది. నెట్ వర్క్ పరంగా ఎదుర్కొనే సమస్యలపై యూజర్లు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సి ఉంటుంది.

రిలయన్స్ డిజిటల్ కానుకలు



హైదరాబాద్: దేశంలో నంబర్ వన్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్‌గా పేరుగాంచిన రిలయన్స్ డిజిటల్ తాజాగా లాయల్ మొబైల్ ఫోను వినియోగదారులలో లక్కీవిన్నర్స్‌కు రూ. 2 కోట్ల విలువైన కారు, బైక్, గోల్డ్ కాయిన్స్ అందించింది. ఈ 2 క్రోర్ లక్కీ డ్రా కాంటెస్ట్‌ను గత ఏడాది నవంబరు నుంచి ప్రారంభించింది. ఈ పోటీని ఏపీ, తెలంగాణ, కర్నాటకలలోని వినియోగదారుల కోసం నిర్వహించింది. నగరంలోని వెస్ట్‌మారేడ్‌పల్లిలో గల రిలయన్స్ డిజిటల్ షోరూంలో జరిగిన కార్యక్రమంలో విజేతలను ప్రకటించింది. ఈ లక్కీడ్రా కాంటెస్ట్‌లో మొత్తం 55 వేల మంది వినియోగదారులు పాల్గొన్నారు. దీనిలో గ్రాండ్ ప్రైజ్ అయిన కారును ప్రణయ్ గెలుచుకున్నారు.

గూగుల్‌ను బీట్ చేసిన అమెజాన్



న్యూఢిల్లీ: గూగుల్ పేరెంట్ కంపెనీ ఆల్ఫాబెట్‌ను ప్రముఖ ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్ బీట్ చేసింది. గూగుల్ బీట్ చేసిన ఈ కంపెనీ అమెరికా లిస్టెడ్ కంపెనీల్లో రెండో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. అమెజాన్, ఆల్ఫాబెట్ గూగుల్‌ను బీట్ చేయడం ఇదే తొలిసారి. అమెజాన్ షేర్లు 2.69 శాతం పెరగడంతో, ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ 768 బిలియన్ డాలర్లకు ఎగిసింది. అయితే ఇదే సమయంలో ఆల్ఫాబెట్ షేర్లు 0.39 శాతం నష్టపోయాయి. దీంతో ఆల్ఫాబెట్ గూగుల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 762 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాదిగా అమెజాన్ స్టాక్ 81 శాతం పెరిగింది. తన కంప్యూటింగ్ ఆపరేషన్లను క్లౌడ్‌లోకి మార్చడంతో, ఈ కంపెనీ వేగంగా రెవెన్యూ వృద్ధిని నమోదు చేసింది. అమెజాన్ వెబ్ సర్వీసులు కూడా మార్కెట్‌లో ఆధిపత్య స్థానంలో ఉన్నాయి. కాగ, ప్రపంచంలో అత్యంత విలువైన లిస్టెడ్ కంపెనీగా 889 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఆపిల్ మొదటి స్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది ఈ కంపెనీ షేర్లు 25 శాతం పెరుగుతూ వస్తున్నాయి. ఒకవేళ ఇదే విధంగా ఆపిల్ స్టాక్ పెరిగితే, ఆపిల్ మార్కెట్ క్యాప్ తొలిసారి 1 ట్రిలియన్ డాలర్ల మార్కును తాకనుంది.

ఒక గంట పాటు చీకటి - 'ఎర్త్ అవర్' పాటించిన ప్రపంచం

న్యూఢిల్లీ: పర్యావరణ పరిరక్షణ పట్ల స్పృహ కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న వరల్డ్ ఎర్త్ అవర్ కార్యక్రమంలో భారత్ కూడా పాలుపంచుకుంది. శనివారం రాత్రి దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఒక గంట పాటు లైట్లను స్వచ్ఛందంగా ఆపేసి మద్దతు పలికారు. ఢిల్లీలో పార్లమెంట్ కాంప్లెక్స్, శాస్త్రి భవన్ లో రాత్రి 8.30 నుంచి 9.30 గంటల వరకు చీకటి రాజ్యమేలింది. రాష్ట్రపతి భవన్, ఇండియాగేట్, అక్షరధామ్ టెంపుల్, హైదరాబాద్ లోని బుద్ధుడి విగ్రహం, కోల్ కతాలోని హౌరా బ్రిడ్జ్ లో గంట పాటు లైట్లు ఆగిపోయినట్టు వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థ ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తోంది ఈ సంస్థే. ప్రజలు అందరూ స్వచ్ఛందంగా ఓ గంట పాటు అవసరం లేని లైట్లను ఆఫ్ చేసి ప్రపంచ ఎర్త్ అవర్ కార్యక్రమానికి సంఘీభావం తెలియజేయాలని అంతకుముందే కేంద్ర మంత్రి హర్షవర్ధన్ పిలువునిచ్చారు. చాలా మంది నేతలు, సెలబ్రిటీలు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.




రైలు ప్రమాదాల నివారణకు కొత్త వ్యవస్థ



న్యూఢిల్లీ: ప్రమాదాల నివారణ, ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యంగా రైల్వే శాఖ నూతన వ్యవస్థను అమలు చేయనుంది. కోచ్ డిఫెక్ట్ మానిటరింగ్ సిస్టమ్‌ను దేశవ్యాప్తంగా 65 రైల్వే సెక్షన్లలో ఏర్పాటు చేస్తోంది. ఇందులో 25 సెక్షన్లు సెంట్రల్ రైల్వే, వెస్టర్న్ రైల్వే పరిధిలో (ప్రధానంగా మహారాష్ట్ర) ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. వార్ధా–నాగ్ పూర్, భుసావల్–జల్గోన్, ముంబై–సూరత్, సూరత్–బరోడా సెక్షన్లలో ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ వ్యవస్థ గురించి ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ అరుణ్ అరోరా వివరించారు. మైక్రో ఫోన్లు, సెన్సార్లను వ్యాగన్ల మధ్య ఏర్పాటు చేస్తారు. ఇవి శబ్దాలను రికార్డు చేస్తుంటాయి. రైలు వెళుతున్నప్పుడు ఒత్తిడిని కూడా నమోదు చేస్తాయి. అధికారులు ఆన్ లైన్ లో పర్యవేక్షిస్తుంటారు. లక్నో–ఢిల్లీ మార్గంలో దీన్ని ప్రయోగించగా ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం భౌతికంగా వర్క్ షాపుల్లో తనిఖీలు చేస్తుండగా, దాని స్థానంలో ఈ వ్యవస్థను తెస్తున్నాం అని ఆ అధికారి చెప్పారు.

తాజ్‌మహల్ దత్తతకు
ప్రముఖ కంపెనీల పోటీ

- తాజ్ మహల్ దత్తతకు ఐటీసీ, జీఎంఆర్‌ల పోటీ
- కేంద్ర ప్రభుత్వ అడాప్ట్ ఏ హెరిటేజ్ స్కీమ్ కింద దత్తతకు ప్రయత్నాలు
- ఎర్రకోటని కూడా దత్తత తీసుకుంటామని జీఎంఆర్..చార్మినార్‌నీ తీసుకుంటామని ఐటీసీ



న్యూఢిల్లీ: మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య ముంతాజ్ పట్ల ప్రేమకు గుర్తుగా యమునా నదీతీరాన కట్టించిన పాలరాతి కట్టడం 'తాజ్‌మహల్'ను దత్తత తీసుకునేందుకు జీఎంఆర్, ఐటీసీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. ఈ ప్రేమమందిరాన్ని తాము దత్తత తీసుకుంటామంటూ ఆయా కంపెనీల ప్రతినిధులు కేంద్ర పర్యాటక శాఖకు లేఖలు కూడా రాశారు. గతేడాది సెప్టెంబరులో కేంద్ర ప్రభుత్వం వారసత్వ కట్టడాల దత్తత కోసం 'అడాప్ట్ ఏ హెరిటేజ్' పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్కీం కింద ప్రైవేటు, ప్రభుత్వ రంగ కంపెనీలు చారిత్రక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలను, కట్టడాలను దత్తత తీసుకోవచ్చు. దత్తత కంపెనీలు తాము దత్తత తీసుకునే వాటి నిర్వహణ కోసం తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) బడ్జెట్‌లో 2 శాతాన్ని చెల్లించే అవకాశముంది. దత్తత తీసుకున్నప్పటికీ, కట్టడాలు మాత్రం కేంద్ర పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అజమాయిషీలోనే ఉంటాయి. కాగా, తాజ్‌మహల్‌కి ఉన్న గొప్పతనం దృష్ట్యా దానిని ఈ స్కీంలో చేర్చలేదని ఏఎస్ఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ ఫిబ్రవరిలో బడ్జెట్‌ని ప్రవేశపెడుతూ దేశంలోని పది చారిత్రక ప్రాశస్త్యమున్న పది కట్టడాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు ప్రకటించింది.

తర్వాత తాజ్ మహల్‌ని కూడా ఈ స్కీమ్‌లో చేర్చడానికి ప్రభుత్వం నిర్ణయించుకుందని సదరు అధికారి చెప్పినట్లు 'హిందూస్థాన్ టైమ్స్' పత్రిక ఉటంకించింది. తాజ్ మహల్‌తో పాటు ఇతిమద్–ఉద్–దౌలాహ్ ఎర్రకోటలను కూడా దత్తత తీసుకునేందుకు పోటీ పడుతున్నట్లు జీఎంఆర్ ప్రతినిధి తెలిపారు. మరోవైపు ఐటీసీ కూడా ఆంధ్రప్రదేశ్‌లోని శిల్పకళా నైపుణ్యంతో అలరారుతున్న హిందూ దేవాలయాలు, హైదరాబాద్‌లోని చార్మినార్‌ను దత్తత తీసుకునేందుతు పోటీ పడుతోంది.

మడిచి పెట్టుకునే ఫోన్లు వస్తున్నాయ్

న్యూఢిల్లీ: యాపిల్ నుంచి భవిష్యత్తులో ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్ చూసే అవకాశం కలగనుంది. 2020 నాటికి ఇది మార్కెట్లోకి వస్తుందంటూ తాజా అంచనాలు వినిపిస్తున్నాయి. యాపిల్ ఫోల్డబుల్ ఐ ఫోన్ పై దృష్టి పెట్టిందని సమాచారం. ఆసియాకు చెందిన భాగస్వాములతో కలసి ఫోల్డబుల్ ఐఫోన్ ను అభివృద్ధి చేసే పనిలో యాపిల్ ఉందని బ్యాంకు ఆఫ్ అమెరికా మెరిల్ లించ్ అనే సంస్థ స్వయంగా తెలిపింది. ఈ మేరకు తన క్లయింట్లకు యాపిల్ సంస్థ భవిష్యత్తుపై పరిశోధన కథనం (యాపిల్ అమెరికాలో లిస్టెడ్ కంపెనీ) అందించింది. ఫోల్డబుల్ ఐఫోన్ కు సంబంధించి సరఫరాదారులతో యాపిల్ చర్చిస్తున్నట్టు తమకు సంకేతాలు ఉన్నాయని అందులో తెలిపింది. ఫోల్డబుల్ ఓఎల్ఈడీ ప్యానళ్లను వాడనున్నట్టు, 2020 నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుందని అంచనా వేసింది. శామ్ సంగ్, లెనోవో సంస్థలు సైతం ఫోల్డబుల్ ఫోన్లను తీసుకొచ్చే ఆలోచనతో ఉన్నాయి. ఇప్పటికే ప్రయోగాలు కూడా నిర్వహించాయి.

గడచిన 24 గంటల్లో 63 మంది ఉగ్రవాదుల కాల్చివేత

కాంధహార్, పాక్తియా, ఉరుజ్గన్ ప్రావిన్సుల్లో ఏరివేత ఆపరేషన్
కాల్చివేత అనంతరం ఉగ్రవాదుల నుంచి భారీ మొత్తంలో పేలుడు పదార్థాల స్వాధీనం

కాబూల్ : ఆఫ్ఘనిస్తాన్ భద్రతా దళాలు గడచిన 24 గంటల్లో ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్)కి చెందిన 14 మంది ఉగ్రవాదులు సహా కనీసం 63 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్లను ఫరా, కాంధహార్, పాక్తియా, ఉరుజ్గన్, నంగర్హార్ ప్రావిన్స్‌లలో శనివారం చేపట్టినట్లు ఆ దేశ రక్షణ శాఖ తెలిపినట్లు తోలో న్యూస్ ఉటంకించింది. ఉగ్రవాదులను హతమార్చిన అనంతరం వారి వద్ద నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయని రక్షణ శాఖ ఉప ప్రతినిధి మహ్మద్ రద్మానిష్ తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటి వరకు ఏ ఒక్క ఉగ్రవాద సంస్థ కూడా స్పందించలేదని ఆయన చెప్పారు.



శంషాబాద్ వరకు మెట్రో రైలు

- ఇందుకోసం కొత్త కంపెనీ ఏర్పాటు
- హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్' కొత్త కంపెనీ
- చైర్మన్‌గా సీఎస్ ఎస్‌కే జోషి, ఎండీగా ఎన్వీఎస్ రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మెట్రోరైలు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రస్తుతం హైటెక్‌సిటీ వరకు ఉన్న హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ కంపెనీ ద్వారా రాయదుర్గం బయోడైవర్సిటీ పార్క్ వరకు పొడిగించాలని నిర్ణయించింది. ఈ పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. అయితే ఇక్కడి నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు(31 కిలోమీటర్ల) మెట్రో రైలు మార్గాన్ని పొడిగించే పనులు చేపట్టేందుకు వీలుగా కొత్తగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్‌పేరుతో స్పెషల్ పర్పస్ వెహికిల్(ఎస్‌పీవీ)ని ఏర్పాటు చేస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మెట్రో మార్గానికి సంబంధించి ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్(డీఎంఆర్‌సీ) అధికారులు ఇప్పటికే ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్)కు సమర్పించింది. త్వరలో సమగ్ర ప్రాజెక్టు నివేదికను డీఎంఆర్‌సీ సిద్ధం చేయనుంది. ఈ మార్గంలో మెట్రో స్టేషన్లకు సమీపంలో నూతన టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎస్‌పీవీలో హెచ్ఎంఆర్ఎల్‌కు 51 శాతం వాటా, హెచ్ఎండీఏకు 49 శాతం వాటాలు దక్కనున్నాయి. ఈ ఎస్‌పీవీ ప్రధానంగా ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో మార్గానికి సంబంధించిన ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ, మెట్రో మార్గాన్ని పరీక్షించడం, నిధుల సమీకరణ వంటి పనులు చేపట్టాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ ఎస్‌పీవీ ఆధ్వర్యంలో మెట్రో మార్గంలో ప్రత్యేక టౌన్‌షిప్‌లు, షాపింగ్‌మాల్స్, వాణిజ్య కాంప్లెక్స్‌ల నిర్మాణం, ఇతర మౌలిక వసతులు కల్పించే పనులను చేపట్టనుంది. మెట్రో మార్గంలో ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా ప్రధాన రహదారుల విస్తరణ, రవాణా ఆధారిత అభివృద్ధి పనులతోపాటు ప్రజారవాణా వ్యవస్థల అభివృద్ధి తదితర పనులను చేపట్టనుంది. ఎస్‌పీవీ లిమిటెడ్‌లో ప్రాథమికంగా హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పేరిట 5.10 లక్షల ఈక్విటీ షేర్లు, 4.89 లక్షల ఈక్విటీ షేర్లను హెచ్ఎండీఏ కమిషనర్ టి.చిరంజీవులు పేరిట కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎస్‌పీవీలో ప్రభుత్వం తర పున నియమించిన ఇతర డైరెక్టర్లకు పది చొప్పున ఈక్విటీ షేర్లు కేటాయించారు.

కంపెనీ సారథులు వీరే..

హెచ్ఏఎంఎల్ ఎస్‌పీవీ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలేంద్రకుమార్ జోషి, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎన్వీఎస్‌రెడ్డి వ్యవహరిస్తారు. డైరెక్టర్లుగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారెడ్డి, రోడ్లు, భవనాలశాఖ ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ, పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్, ఐటిశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, హెచ్ఎండీఏ కమీషనర్ టి.చిరంజీవులు కొనసాగనున్నట్లు ఉత్తర్వులో తెలిపారు.

మొహమ్మద్ షమీకి యాక్సిడెంట్



డెహ్రాడూన్ : టీమిండియా క్రికెటర్ మొహమ్మద్ షమీ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతను ప్రయాణిస్తున్న కారును ఓ ట్రక్కు ఢీకొంది. ఈ ప్రమాదంలో షమీకి గాయాలయ్యాయి. డెహ్రాడూన్ నుంచి ఢిల్లీకి వెళుతుండగా ఈ యాక్సిడెంట్ జరిగింది. వెంటనే అతడిని డెహ్రాడూన్‌లోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తలకు తగిలిన గాయాలకు కుట్లు వేశారు. ప్రస్తుతం షమీ డెహ్రాడూన్‌లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఐపీఎల్‌కు సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగింది. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్‌కు షమీ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. డెహ్రాడూన్‌లోని అభిమన్యు క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇటీవలి కాలంలో షమీపై అతని భార్య తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. షమీకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఆమె ఆరోపిస్తున్నారు. గృహ హింస చట్టం కింద షమీపై కేసు కూడా పెట్టారు. ఈ నేపథ్యంలో షమీ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడు.

మొదటి పేజీ తరువాయి

నేడు ఎంపీలతో జగన్ భేటీ



సందర్భంగా సోమవారం విరామం తీసుకోనుంది. ప్రస్తుతం గుంటూరు జిల్లా నర్సారావుపేట నియోజకవర్గంలో వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగుతోంది. అడుగడుగునా వైఎస్ జగన్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 120వ రోజుకి చేరుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా నరసరావుపేట నుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర బరంపేట, బీసీ కాలనీ, ఇసాప్పపాలెం మీదుగా ములకలూరు చేరుకుంది. అక్కడ పార్టీ జెండాను వైఎస్ జగన్ ఆవిష్కరించారు. అనంతరం మధ్యాహ్న భోజన విరామం తీసుకుని తిరిగి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి గొల్లపాడు నుంచి ముప్పళ్ల వరకు పాదయాత్ర కొనసాగింది. దారి పొడవునా ఆయన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు వింటూ ముందుకు సాగారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఇప్పటిదాకా వై.ఎస్.జగన్ 1, 586 కిలోమీటర్లు నడిచారు.

ముద్దిస్తే మార్కులు వేస్తానని బ్లాక్‌మెయిల్ చేసిన ప్రొఫెసర్ అరెస్ట్

ముంబయి : పరీక్షల్లో ఎక్కువ మార్కులు కావాలంటే ముద్దు ఇవ్వాలంటూ ఓ 17 ఏళ్ల విద్యార్థినిని బ్లాక్‌మెయిల్ చేసిన 35 ఏళ్ల జూనియర్ కాలేజీ ప్రొఫెసర్ చివరికి కటకటాలపాలయ్యారు. ఈ నెల 8న జరిగిన ఈ ఘటనకు సంబంధించి ముంబయి ఘాట్కోపర్ పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, బాధిత విద్యార్థిని జూనియర్ కాలేజీలో కామర్స్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతోంది. ఎక్కువ మార్కులు కావాలంటే ముద్దు ఇవ్వాలని ప్రొఫెసర్ చేసిన డిమాండ్‌కు విద్యార్థిని డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. తమ కుమార్తె కొన్ని రోజులుగా ముభావంగా ఉండడంతో ఆమె తల్లిదండ్రులు ఏమి జరిగిందో చెప్పాలని ఆమెను అడిగారు. దానితో జరిగిన విషయాన్ని ఆమె పూసగుచ్చినట్లు వారికి వివరించింది. ఇదే విషయాన్ని వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో వైపు ఈ కేసులో నిందిత ప్రొఫెసర్‌పై సత్వర చర్యను తీసుకునే విధంగా మద్దతు కోసం వారు సోషల్ మీడియాలోనూ ప్రచారం చేశారు. ఫలితంగా నిందితుడిపై ఐపీసీతో పాటు పోస్కో చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.


రజనీ చదివిన స్కూల్‌కు ఆధునిక హంగులు

- దక్షిణ బెంగళూరులోని రజనీ చదివిన స్కూల్‌కు మరమ్మతులు
- 1954-59 కాలంలో ఆ స్కూల్‌లో సూపర్ స్టార్ విద్యాభ్యాసం
- మరమ్మతులకు దాదాపు రూ. 1.5 కోట్ల వ్యయం
- నేటి నుంచి క్లాసులు ప్రారంభం



బెంగళూరు : సూపర్ స్టార్ రజనీకాంత్ చదువుకున్న దక్షిణ బెంగళూరులోని గవిపుర సమీపంలో నిర్మించిన ప్రభుత్వ మోడల్ ప్రైమరీ స్కూల్‌కు ఆధునిక వసతులు కల్పించారు. శివాజీ రావ్ గైక్వాడ్ గా సూపర్ స్టార్ రజనీ ఈ స్కూల్‌లో 1954-59 కాలంలో చదివారు. 1943లో నిర్మించిన ఈ స్కూల్ శిథిలావస్థకు చేరు కున్నప్పటికీ ఏళ్లుగా మరమ్మతులకు నోచు కోలేదు. ఎట్టకేలకు కర్నాటక ప్రభుత్వం చొరవతో ఇది ఆధునిక హంగులను సంతరించుకుంది. దీని నిర్మాణానికి ప్రభుత్వం రూ. 81.4 లక్షలు కేటాయించింది. మిగిలిన వ్యయాన్ని ఎంపీ, ఎంఎల్ఏ నిధుల నుంచి కేటాయించారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం దాదా పు రూ. 1.5 కోట్లు. 15 తరగతి గదుల సామర్థ్యం ఉన్న ఈ పాఠశాల సోమవారం నుంచి మొదలు కానున్నది. ఇందులో ఆకర్షణీయమైన ఆట మైదానం, స్మార్ట్ బోర్డులు, విద్యార్థుల కోసం ఆడియో-విజువల్ ల్యాబ్ సదుపాయం సహా పలు ఆధునిక సదుపాయాలు ఉన్నాయి.

నాలుగేళ్ల క్రితమే నిలదీశాం



కేంద్రాన్ని ప్రశ్నించామని వివరించారు. నాలుగేళ్ల క్రితమే కేంద్రాన్ని నిలదీశామన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంపీలు, మంత్రులు, పార్టీ నేతలు తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

విజయ్‌మాల్యాకు ఓ న్యాయం..విజయసాయిరెడ్డికి మరో న్యాయమా..? అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్యాంకుల్లో రుణాలు తీసుకుని విదేశాలకు పారిపోయిన విజయ్‌మాల్యా రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేశారని, మరి జగన్ అక్రమాస్తుల కేసులో ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని ఎందుకు రద్దుచేయలేదని ఆయన నిలదీశారు. మాల్యా దేశం వదిలి వెళ్లిపోయారని, విజయసాయి పీఎంవోలో ఉంటున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఇద్దరూ ఆర్థిక నేరస్థులేనని, వారిమధ్య వ్యత్యాసం ఏమిటని సీఎం ప్రశ్నించారు. ప్రజల హక్కుల కోసం పోరాడే టిడిపి పక్షాన ఉంటారా ? లేక ప్రజల మనోభావాలను నిర్లక్ష్యం చేసిన బీజేపీ వైపు ఉంటారా ? ఆయాపార్టీల నేతలే తేల్చుకోవాలని చంద్రబాబు సూచించారు. టీడీపీకి మద్దతునిస్తే రాష్ట్రానికి మద్దతునివ్వడమేనని ఆయన అన్నారు.

మొదటి పేజీ తరువాయి

ముస్తాబైన భద్రాద్రి




నెలకొన్నది. హిజ్రాలు ఒకరిపై ఒకరు తలంబ్రాలు చల్లుకుంటూ శివుడిని పెళ్లి చేసుకున్నారు. ఈ కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ సాయంత్రం సీతారాములు రథోత్సవం నిర్వహించారు.

పోటెత్తిన భక్తులు : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామకల్యాణం కన్నులపండుగగా నిర్వహ ంచారు. కల్యాణం వేడుకను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు శనివారం నుంచే ఆలయానికి చేరుకోవడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. ఆలయ పరిసరాలు, గుడిచెరువులో భక్తులు సేదతీరారు. అలాగే హైదరాబాద్‌లోని దిల్‌షుక్‌నగర్‌లోని శ్రీశ్రీశ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి దేవాలయంలో ఘనంగా శ్రీరాముని కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయకమిటీ అధ్యక్షుడు చీదర నాగేందర్, కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు భక్తులకు అన్నప్రసాదంతో పాటు ముత్యాల తలంబ్రాలను అందజేశారు.

తిరుమలలో శ్రీరామనవమి వేడుకలు: శ్రీరామనవమిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆస్థానంలో భాగంగా రంగనాయకుల మండపంలో ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజన కార్యక్రమం నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోవేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి ఆలయ పెద్ద జీయంగార్ల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం జరిగింది. ఆస్థానం సందర్భంగా రాత్రి 7 గంటల నుంచి 9 గంటల మధ్య శ్రీ మలయప్పస్వామివారు హనుమద్వాహనంపై మాడవీధుల్లో ఊరేగారు. రాత్రి 10 గంటల నుండి 11 గంటల మధ్య బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించారు.


ఒంటిమిట్టలో ఘనంగా ధ్వజారోహణం : ఏక శిలానగరి ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో పండితులు వేదమంత్రోచ్చరణ మధ్య ధ్వజారోహణం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా మంత్రి ఆదినారాయణ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్, ప్రభుత్వ విప్ మేడ మల్లికార్జునరెడ్డి ఇతర నేతలు హజరయ్యారు. స్వామివారి కల్యాణానికి సంబంధించిన ముత్యాల తలంబ్రాలను నేతలంతా ఆలయం నుంచి మోసుకెళ్లి మండపం వద్ద ఉంచారు. తలంబ్రాలను పసుపు కుంకుమలతో కలిసి ఈ నెల 30న జరిగే కల్యాణానికి ఉపయోగిస్తారు. కల్యాణ వేదికను కూడా మంత్రులు సందర్శించారు. ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం కంటే మిన్నగా ఒంటిమిట్ట ఆలయాన్ని తీర్చిదిద్దుతామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

నరేంద్ర మోడీ యాప్‌తో డేంజర్



ట్యాప్ ఓ అత్యాధునిక యాప్ నిర్వహణ వేదిక అని, యూజర్లను గుర్తించి డెవలపర్స్‌ను అభివృద్ధి చేసేందుకు మార్కెటింగ్ నిపుణులకు ఇది సాయపడు తుందని ఎల్డర్సన్ వివరించారు. యూజర్ల సమాచారాన్ని కెప్లెర్ ఎందుకు భద్ర పరుస్తుందన్నది మాత్రం ప్రశ్నార్థకమని అన్నారు. కాగా, క్లెవర్ ట్యాప్‌ను గోడాడీ సంస్థ నిర్వహిస్తుండడం గమ నార్హం. కాగా, ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన మొబైల్ యాప్ నరేంద్ర మోడీ యూజర్ల డేటాను దుర్వినియోగం చేస్తోందని వార్తలు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శలకు దిగారు. ఇందుకు సంబంధించి ట్విట్టర్‌లో రాహుల్ వ్యంగ్యంగా వ్యాఖ్యలు పెట్టారు. 'హాయ్! నా పేరు నరేంద్ర మోడీ. నేను భారత ప్రధాన మంత్రిని. మీరు నా మొబైల్ యాప్‌లో సైన్ ఇన్ అయినప్పుడు మీ డేటా మొత్తాన్ని నేను అమెరికన్ కంపెనీల్లోని నా స్నేహితులకు చేరవేస్తాను' అంటూ రాహుల్ గాంధీ ట్వీటారు. ఫ్రెంచ్ సైబర్ సెక్యూరిటీ పరిశోధన సంస్థ ఎలియట్ ఆల్డర్సన్ నరేంద్ర మోడీ యాప్ యూజర్ల సమాచారం దుర్వినియోగంపై ఆరోపణలు చేసింది. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని యాప్ మూడో పక్ష కంపెనీలకు అందిస్తోందన్నది ఆ సంస్థ ఆరోపణ. 'నరేంద్ర మోడీ యాప్‌లో మీరు ప్రొఫైల్ క్రియేట్ చేసుకున్న తరువాత మీ డివైస్ సమాచారం (ఓఎస్, ఏ నెట్‌వర్క్, క్యారియర్, వ్యక్తిగత డేటా అయిన ఈ మెయిల్, ఫోటో, జెండర్, పేరు తదితర సమాచారాన్ని మీ అనుమతి లేకుండానే థర్డ్ పార్టీ డొమైన్‌కు చేరవేస్తోంది' అని ఎలియట్ ఆల్డర్సన్ ట్విట్టర్‌లో పేర్కొంది. ఫేస్‌బుక్ యూజర్ల సమాచారం లీక్‌పై అధికారికంగా భారత్ వివరణ కోరిన సమయంలో ఈ అంశం తెరపైకి రావడం గమనార్హం.

రాజకీయ గందరగోళం



రాష్ట్రవిభజన బిల్లు అమలు విషయంలో ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొన్నా చివరకు అన్నీ ఏకమై నడుస్తాయా అన్నది కూడా రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. ఏ పార్టీ అయినా ఉనికి కోసం పోరాడుతుందని అందులో భాగంగానే ప్రస్తుతమున్న ప్రతిపక్షాల మధ్య విమర్శలు నెలకొని ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మరోవైపు మొన్నటి వరకు ఏపీలో రెండే కూటములు అన్న దిశగా చర్చలు సాగినా జనసేన పార్టీ తెరపైకి రావడంతో ఈ కూటముల అంశం చర్చాంశనీయంగా మారింది. ఏపీకి ప్రత్యేక హోదా అంశం తెరపైకి రావడంతో బీజేపీతో టీడీపీ తెగతెంపులు చేసుకొంది. హోదా విషయంలో పరస్పర విమర్శలు టీడీపీ, బీజేపీలు చేసుకొంటున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా, రాష్ట్రవిభజన బిల్లులోని హామీలను కేంద్రంలోని బీజేపీ సర్కార్ అమలు చేయకపోవడంతో ఏపీలోని ప్రజానికంలో ఆగ్రహం కట్టలు తెంచుకొంటోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో కమలం పార్టీకి దూరమైన టీడీపీ ప్రజల్లో తిరిగి సానుభూతికోసం యత్నిస్తుంది. ఈ నేపథ్యంలో కమలం పార్టీతో ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ కూడా జతకట్టలేని పరిస్థితి. బీజేపీతో టీడీపీ దూరమైనా ఇప్పటికే రంగంలోకి దిగిన జనసేన పార్టీ ఎటు వెళ్తుంది అన్నది ఆసక్తిగా మారింది. టీడీపీపై విమర్శలు గుప్పిస్తున్న జనసేన సమీపభవిష్యత్తులో వైసీపీతో ఆ పార్టీ జతకడుతుందా అన్నది ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇదిలావుంటే పొత్తు విషయంలో జనసేన, వైసీపీ నేతల మధ్య ఇప్పటికే చర్చలు సాగినట్లు సమాచారం. మెజార్టీ సీట్లు, పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎం అన్న షరత్తు వైసీపీ ముందు జనసేన పార్టీ ప్రతినిధులు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో పొత్తు అంశంపై వైసీపీ, జనసేన మధ్య పూర్తి అవగాహన ఇంకా కుదరలేదని సమాచారం. మరోవైపు బీజేపీతో దూరమైన టీడీపీ మున్ముందు ఎవర్ని కలుపుకొంటుంది అన్నది కూడా ఆసక్తిగా మారింది. రాష్ట్రంలో అధికార పార్టీగా ఉన్న టీడీపీకి ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పార్టీ దగ్గరయ్యే అవకాశాలు లేవు. ఇక జనసేన పార్టీ ఎటువెళ్తుంది అన్నది తేలితే ఏపీలో రెండు కూటములా లేక మూడు కూటములా అన్నది తేలుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా ఏపీ రాజకీయాలలోకి సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మినారాయణ వస్తున్నారన్న ప్రచారం కూడా ఉంది. ఆయన వస్తే స్వతంత్రంగా రాజకీయాలలో పోటీ చేస్తారా లేక ఏదో ఒక పార్టీలో చేరిపోతారా అన్నది ఆసక్తిగా నెలకొంది. మరోవైపు బీజేపీ ఒంటరిగా వెళ్లినా ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న ప్రభావం తక్కువ కాబట్టి ప్రత్యేక కూటమిగా ఆ పార్టీని పేర్కొనలేని పరిస్థితి. ఇదిలావుంటే జనసేన పార్టీ ఆలోచన విధానం తమ పార్టీ ఆలోచన విధానానికి, సిద్ధాంతాలకు దగ్గరగా ఉందని, పవన్ కళ్యాణ్‌తో కలసి పనిచేస్తామని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ పదే పదే చెబుతూ వస్తున్నారు. సీపీఐ నాయకత్వం మాత్రం టీడీపీ, వైసీపీకి దూరంగా ఉండి జనసేనతో కలసి ప్రత్యేక కూటమిగా పోటీచేయాలని యోచిస్తోంది. ఇదే జరిగితే జనసేన కూటమిలో సీపీఎం కూడా చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. రాష్ట్రవిభజన అపవాదు కాంగ్రెస్ పార్టీపై మోపుతున్న జనసేన పార్టీ సమీపభవిష్యత్తులో ఆ పార్టీని కలుపుకొనే అవకాశముంటుందా అన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది. అప్పుడే కాంగ్రెస్ పార్టీకి వైసీపీతో వెళ్లడమే మార్గంగా ఉంటుంది. ఇదే జరిగితే ఏపీలో టీడీపీ ఒంటరిగా ఒకవైపు దానికి ఎదుర్కొనేందుకు, వైసీపీ, జనసేన పార్టీ నేతృత్వంలో రెండు కూటములు ఇలా మొత్తంగా మూడు కూటములు ఏర్పడే అవకాశముంది. అలా కాకుండా ఇప్పటికే సాగిన చర్చలు ఫలవంతమై పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎం, మెజార్టీ ఎమ్మెల్యే సీట్లు ఇచ్చేందుకు అంగీకరిస్తే వైసీపీ నేతృత్వంలోనే బలమైన కూటమి ఏర్పడే అవకాశముంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు స్థానం ఉండే అవకాశాలు కూడా ఉన్నాయి. లేనిపక్షంలో కాంగ్రెస్‌కు కూడా ఒంటరి బాట తప్పని పరిస్థితి ఇలా సమీప భవిష్యత్తులో జనసేన పార్టీ వైఖరి తేలితేనే ఏపీలో ఎన్ని కూటములు ఏర్పడుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది.

ఆరోగ్య భారతావనే లక్ష్యం



డ్రైవర్ సైదుల్ లష్కర్ అనే వ్యక్తి సోదరికి సరైన సమయానికి వైద్యం అందక మరణించింది. తన సోదరికి ఎదురైన పరిస్థితి మరెవరికీ ఎదురు కాకూడదని భావించిన ఆయన పేద ప్రజలకు హాస్పిటల్ కట్టించాలని నిర్ణయించు కున్నారు. అందు కోసం సైదుల్ తన ఇంటిలోని బంగారాన్ని అమ్మేశారు. విరాళాలు సేకరించారు. అలా సేకరించిన నగదుతో పన్నెండేళ్ల తరువాత కోలకతాలోని పుని గ్రామంలో ఆయన 30 పడకల ఆసుపత్రి కట్టించారు. ఇదే న్యూ ఇండియా శక్తి. నాకు కాన్పూర్‌కు చెందిన డాక్టర్ అజిత్ మోహన్ చౌదరి గురించి తెలిసింది. ఫుట్‌పాత్‌ల మీద ఉండే నిరుపేదలకు ఆయన చికిత్స చేసేందుకు వెళతారు. వారికి మందులు ఇస్తారు. ఆయన గురించి చెప్పేందుకు ఎంతో గర్వపడుతున్నాను' అని నరేంద్ర మోదీ తెలిపారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ఎంతో ప్రాముఖ్యమైనదని మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి వారు చెబుతూ ఉంటారు. దేశానికి వెన్నెముక వంటి వారి సంక్షేమమే ధ్యేయంగా ఈ ఏడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని, పంటకు తగిన గిట్టుబాటు ధర అందేలా చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది మహాత్మా గాంధీ 150వ జయంతి. ఆయన ఆశయం ప్రకారమే స్వచ్ఛ భారత్‌ను నిర్మిస్తున్నాం. ఆయనకు ఘనమైన నివాళి ఇచ్చే విధంగా ఉండే సలహాలు, సూచనలు ఏమైనా ఉంటే మాతో పంచుకోవాలని కోరారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పథకాలను తీసుకువస్తోందని, 3000 జన్ ఔషధి కేంద్రాల ద్వారా సరైన ధరలకే 800 రకాల మందులు ప్రజలకు అందేలా చూస్తున్నామని తెలిపారు. మోకాలి శస్త్రచికిత్స ధరను 50-70 శాతానికి తగ్గించామని, ఆయుష్మాన్ భారత్ కింద 10 కోట్ల కుటుంబాలకు ఏడాదికి రూ. 5 లక్షల చొప్పున బీమా అందేలా పథకాన్ని తీసుకువచ్చామని మోడీ వెల్లడించారు.



అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : అరవింద్ కుమార్‌గౌడ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం..పేదలు నివసిస్తున్న చోటనే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామన్న ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అరవింద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం శేరి లింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ పత్రికా నగర్‌లో అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితులకు టీడీపీ నేతలు బియ్యం పాకెట్లను సరఫరా చేశారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పత్రికానగర్‌లో 250 పేద కుటుం బాలు నివసిస్తున్నాయని తెలిపారు. అగ్నిప్రమాద బాధితులను పరామర్శిం చేందుకు కూడా టీఆర్ఎస్ పెద్దలు, ప్రభుత్వ యంత్రాంగం రాకపోవడం శోచనీ యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే ప్రతి కుటుంబానికి కూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. వారు నివసిస్తున్న స్థలంలోనే వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తా మని ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారుల నిర్ల క్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. వెంటనే బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అరవింద్ కుమార్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు సుభాష్ యాదవ్, భానుప్రసాద్, మోహన్ ముదిరాజ్, శివ, ఖాన్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శం సీతారాముల దాంపత్యం

(భద్రాచలం నుంచి సూర్యప్రత్యేక ప్రతినిధి): శ్రీసీతారాముల కళ్యాణానికి భద్రాద్రి సర్వాంగసుందరంగా తయారైంది. దక్షణ అయోధ్యగా పేరొందిన భద్రా చలం శ్రీసీతారాముల కళ్యాణం తిలకించేందుకు లక్షలాధిగా భక్తులు రావటం అనావయితి . తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా , ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు రెండురోజుల నుంచే తరలివస్తున్నారు. కళ్యాణానికి తాటాకులతో వేసిన చలవ పందిళ్ళు చూడ ముచ్చట గొల్పుతున్నాయి. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. వివిధరాష్ట్రాల నుంచి వందలాధి ఆర్‌టిసి బస్సులతో పాటు ప్రవేట్ వాహనాలు భద్రాచలం తరలివస్తున్నాయి. వివిధ చోట్ల పార్కింగ్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖమంత్రి కల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. కార్య క్రమంలో రాష్ట్ర రోడ్లభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొం టారు. ఇంకా పలువురు వివిఐపిలు రానుండటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సనాతన సంప్రాదాయనికి పుట్టినిల్లయిన భారతవనిలో లోకానికి శ్రీసీతారాములే ఆదర్శ దంపతులు.ఒక్క భారతదేశంలో నే గాక ప్రపంచ వ్యాపితంగా శ్రీరామున్నే భక్తులు ఆరాదిస్తుంటారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో రామాలయాలు దర్శనమిస్తుంటాయి. దేశంలో 25 ప్రసిద్ది చెందిన దివ్యక్షేత్రాలు ఉండగా వాటిలో భద్రాద్రి జిల్లాలోని భద్రగిరి ప్రసిద్ది చెందిన క్షేత్రం. దక్షణ అయోద్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారాములు దర్శనం సర్వపాప హరణమని భక్తుల నమ్మకం. పితృవాక్య పరిపాలన, ధర్మాచరణం, ఒకే బాణం, ఏకపత్నీ వ్రతుడు పరాక్రవంతుడు, సుపరిపాలనా దక్షుడు, అనే విశిష్టగుణాలు శ్రీరాముడి పరామర్ధతత్వాలు. అందు చేతనే జనులందరికి ఆదర్శమయ్యాడు రాముడు. శివునికి సైతం శ్రీరామ నామం తారక మంత్రం అయిందంటే ఈ నామానికి ఎంతటి విశిష్టిత ఉందో అర్ధంచేసుకోవచ్చు. భద్రగిరి చుట్టూ పవిత్రగోదావరి ప్రదక్షణ చేస్తూ పాపికొండ ల్లో కలవడం ఈ క్షేత్రంలో మరో విశేషం. శ్రీరాముడు పిత్రువాక్య పరిపాలకుడై వనవాసమచరించటానికి భద్రాచలం ప్రాంతం వచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. భద్రుని తపస్సు మెచ్చి కుడిచేతిలో శంఖం, ఎడమ చేతిలో చక్రం ధరించి శ్రీరాముడు భద్రునికి దర్శనమివ్వగా ఇదే రూపంలో సీత, లక్ష్మణుడితో సహ నాశిరస్సుపై నివశించమని కోరగా అందుకు శ్రీరాముడు అంగీకరించి ఇక్కడ కొలువు ఉండటంతో ఈ ప్రాంతానికి భద్రాచలం అని పేరు వచ్చింది. భద్రాచలంలో కొలువున్న శ్రీరామచంద్రుని చతుర్భుజం రాముడని , మోక్షరాముడని , జ్ఞానప్రదాయుడని భద్రగిరి నారాయణుడని లోకులచే పిలవబడుతున్నాడు. పూర్వం భద్రాద్రిలో కొలువైన సీతారామ చంద్రస్వామి దేవతలు దేవర్షులు , ఋషులు యోగులు రాత్రి సమయంల్లో అదృశ్యరూపులై నిత్యం పూజించేవారని నానుడి.



పోకల దమ్మక్క కలలో దర్శనమిచ్చిన శ్రీరాముడు

17వ శతాబ్దం ఆరంభంలో భద్రాచలం సమీప గ్రామమైన గొమ్మూరు నివాసి పోకల దమ్మక్కకు శ్రీరాముడు కలలో కనిపించి తాను భద్రగిరిపై ఉన్నానని తనను కొలవమని తెలిపారు. దీంతో దమ్మక్క తెల్లవారుజామున లేచి భద్రగిరి పై వెతకగా శ్రీసీతారామచంద్రస్వామి లక్ష్మణ దివ్య మూర్తులు దర్శమిచ్చారు. ఆ దివ్యమూర్తులకు తాటాకు పందిళ్ళు వేసి నిత్యం గోదావరి జాలతో అభిషేకం చేస్తూ పూజలు చేస్తుండగా అప్పటి తహసీల్దార్ కంచర్ల గోపన్న కంటపడింది. కంచర్ల గోపన్నది ఖమ్మంజిల్లా నేలకొండపల్లి గోపన్న కూడా శ్రీరామభక్తుడు కావడంతో తానీషా వసూలు చేయమన్న శిస్తులను వసూల్ చేసి భద్రగిరిపై వెలసిన శ్రీరాముడికి మందిరం నిర్మించి అనంతరం తానీషా ఆగ్రహానికి గురై కటకటాల పాలయ్యాడు. దీనికి సాక్షాత్తూ శ్రీరామలక్ష్మణులే తానీషాకు ప్రత్యక్ష్యమై గోపన్న బాకీ చెల్లించి చెరసాల నుంచి విడిపించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అనంతరం కంచర్ల గోపన్న భక్తరామదాసుగా కీర్తించబడ్డారు.

ఆలయవిశిష్టత: భద్రగిరి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పాంచరాత్రా గమ ప్రకారం ఆర్చా విధులు జరుగుతాయి. ఈ దేశస్థానంలో ఆదిశంకరా చార్యులవారు కొంతకాలం తపస్సు పొందారు.

స్వామి వారి ప్రధాన ఆలయం చుట్టూ ఆళ్వారులు కొలువున్నారు. ఆలయం వెనుక భాగన నేటికి భద్రుని శిరస్సుపై సీతారామచంద్ర స్వామి శ్రీపాదాంకితములు కొనసాగుతున్నాయి. దీనినే భద్రాచలం అంటారు. ఆలయానికి ఉత్తర భాగాన చతుర్భుడ కనకవల్లి తాయురు సన్నిధి ఉంది. ఆస్థాన ముఖమంటపంలో పునర్వసు ఏకాధశ మండపాలు , ఆలయ పురోభా గమున ప్రపత్తి ఆంజనేయస్వామి ఆల యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా మానవ స్త్రీ పోకల దమ్మక్క సీతారామలక్ష్మణ దివ్య మూర్తులకు అర్చన చేసినందువల్ల నేటికి ఆమె పురుతో నెలకొక రోజున పోకలవారి వంతు అని అర్చకులు ఆచారంగా అర్చన చేస్తారు. శ్రీరామదాసు కాలంలోనే ఆలయానికి దక్షిణ భాగాన గుట్టపై క్షేత్ర పాలకునిగా కాశీనుంచి విశ్వనాథ లింగాన్ని తెప్పించి ప్రతిష్టించారు.

ప్రముఖ పర్యాటక ప్రాంతంగా భద్రాద్రి: భద్రాచల మహిమ తెలుసుకున్న భక్తు లు ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాలనుంచి సైతం శ్రీరాముడిని దర్శించడానికి భద్రాచలం రావడంతో పర్యాటక కేంద్రంగా కూడా ప్రసిద్దిచెందింది. ఇక్కడ గౌతమి నదిని అనుకుని నిర్మించిన కరకట్టపై నిరక్షరాస్యులకు సైతం అర్ధంఅయ్యేరితిలో రామాయణం మొత్తం తెలిసే విధంగా ఏర్పాటు చేసిన రామాలయ ఘట్టాలకు సంబందించిన విగ్రహాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. అలాగే భక్త రామదాసు సీతారాములకు చేయించిన అభరణాలను ఇక్కడ భక్తు లు దర్శించుకోవచ్చు. అలాగే సీతారాముల వారు వనవాసానికి వచ్చినప్పుడు ఏర్పాటు చేసుకున్న పర్ణశాల సీతమ్మ వారి నార చీరలు అరవేసిన గుర్తులు సీతమ్మవారి పాదాలు , శ్రీరాముని పాదాలు , బంగారు మాయలేడి గిట్టగుర్తులు భద్రాచలానికి 30 కి.మీ దూరంలోని పర్ణశాలలో దర్శనమిస్తాయి. భద్రాచలం వచ్చిన భక్తులు తప్పనిసరిగా పర్ణశాలను దర్శించి తీరుతారు. అలాగే భద్రాచ లంకు 8 కి.మీ దూరంలో ఉష్ణగుండాల, 70 కి.మీ దూరంలో తూర్పుగోదావరి జిల్లాలోని పాపికొండలు కూడా తప్పనిసరిగా చూడాల్సిన ప్రదేశాలే. పాపికొండలు ప్రపంచ టూరిజం మ్యాప్‌లో చోటు చేసుకోవటం విశేషం. భద్రాచలంకు 8 కి.మీ దూరంలో పర్ణశాలకు వెళ్లె మార్గంలో మోతిగడ్డలో వీరభద్రుడు భద్రకాళీ సమేతుడు కొలువై ఉన్నాడు.

ఈ ఆలయాన్ని కాకతీయ రాజులు నిర్మించారని చరిత్ర చెబుతుంది. వర్షాకాల నిండు సమయంలో ఆకాశం నుంచి ఋషులు వచ్చి స్వామిని అర్చస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ప్రదేశాన్ని చూసి తరించాల్సిందే. భద్రాచలంలో భక్తుల కోసం నిత్యాన్నదాన కార్యక్రమం జరుగుతుంది. అలాగే భక్తుల వసతి కోసం ఉచిత సత్రాలు ఉండటంతో సూదర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు సైతం శ్రీరామదివ్య క్షేత్రం భద్రాద్రిలో ఏటవంటి ఆసౌకర్యం కలగదు. అంతే కాకుండా భద్రాచలం లో అనుబంధ దేవాలయాలు, ఆంజనేయ స్వామి దేవాలయం, హరినాధ దే వాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, సాధువుల మండపం, అంబసత్రం, సాయిబాబా దేవాలయాలను భక్తులందరూ చూసి తరిస్తారు. భక్తులు శ్రీరాముని దర్శనం అనంతరం గౌతమినది తీరాన సేద తీరటం చేస్తుంటారు.

వేసవి పండుగ సెలవుల్లో ఈ క్షేత్రంలో భక్తుల రద్దీ విరివిగా ఉంటుంది. అంతే కాకుండా ప్రతి సంవత్సరం నిర్వహించే ముక్కోటి, శ్రీరామనవమి సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేల, లక్షల సంఖ్యలో ఈ క్షేత్రాన్ని దర్శిస్తారు.

భద్రాద్రి శ్రీసీతారామ చంద్రస్వామి దివ్యక్షేత్రాన్ని ప్రతి ఒక్కరు చూసి తరించవల్సిందే.

రక్తం గడ్డకట్టడం సమస్యపై అవగాహనే అత్యుత్తమ పరిష్కారం : డాక్టర్ నరేంద్ర నాథ్ మేడా



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: సిరల్లో రక్తం గడ్డకట్టడం అనే శారీరక సమస్యకు అవగాహనే అత్యుత్తమ పరిష్కారమని పలువురు వైద్యులు సూచించారు. ఆదివారం జలవిహార్‌లో ఈ అంశంపై అవగాహన వాక్ నిర్వహించారు. రక్తం గడ్డకట్టే సమస్యపై అవగాహన కార్యక్రమం చేపట్టడంపై పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్‌కు చెందిన కన్సల్టెంట్ వాస్కులర్ డాక్టర్ నరేంద్ర నాథ్ మేడా మాట్లాడుతూ నరాలకు సంబంధించిన సమస్యలతో ఔట్ పేషెంట్‌గా వచ్చే పది మందిలో ఇద్దరికి నరాల్లో గడ్డకట్టడం అనే సమస్య ఉండటం, లేదా అలాంటి లక్షణాలు ప్రస్పుటంగా కనిపిస్తోందని చెప్పారు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ విశ్లేషణ ప్రకారం ప్రతి ఆరు నిమిషాలకు ఒక వ్యక్తి గడ్డకట్టడం ద్వారా చనిపోతున్నట్లు చెప్పారు. తీవ్రంగా సమస్యల్లో చిక్కుకున్న వారు వారి ఫిజిషియన్‌ను సంప్రదించి తగు చికిత్స పొందడం ఉత్తమం అన్నారు. సరిపడా నీరు తాగడం, మద్యం సేవించడం వదిలివేయడం, విమాన ప్రయాణ సమయాల్లో నిద్రమాత్రలకు దూరంగా ఉండటం, ఒకే చోట కదలకుండా ఉండకుండా అప్పుడప్పుడు నడవడం వంటికి చేయడం వల్ల ప్రమాదాన్ని దూరం చేసుకోవచ్చని డాక్టర్ నరేంద్ర నాథ్ మేడా తెలిపారు.

గుల్బర్గా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



నారాయణఖేడ్, మేజర్‌న్యూస్ : బాలుడి పుట్టువెంట్రుకల కోసం దైవ దర్శనానికి వెళ్తున్నారు వారు. అయితే వారు ప్రయాణిస్తున్న బస్సు ఓ ప్రాంతంలో నిలుపగా పిల్లలకు కాలకృత్యాల కోసం కిందకి దిగి వెళ్తుండగా వారివైపు మృత్యుశకటంలా వచ్చిన ఓ టిప్పర్ వేగంగా ఢీకొంది. దీంతో అక్కడికక్కడే నలుగురు దుర్మరణం చెందిన దుర్ఘటన వారి కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది. ఈసంఘటన కర్ణాటకలోని గుల్బర్గాలో జరుగగా మృతులు సంగారెడ్డి జిల్లాకు చెందిన వారు. నలుగురి మృతి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద మండలంలోని వల్లూరుకు చెందిన గొల్ల లక్ష్మి, గొల్ల పద్మవ్వ, సునిత, సాయిచరణ్‌లతో పాటు వారి కుటుంబీకులు 9 మందితో కలిసి పుట్టువెంట్రుల కోసం దైవ దర్శనానికి బయలుదేరారు. అయితే వల్లూరు నుండి బీదర్ వరకు ప్రైవేట్ వాహనంలో వెళ్ళారు. బీదర్ నుండి గుల్బర్గా వరకు మరో బస్సులో కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మొగల్‌కోట్ పుణ్యక్షేత్రానికి వెళ్తున్నారు. కాగా గుల్బర్గా సమీపంలో ఓ ప్రాంతంలోని దాబా వద్ద బస్సును రాత్రి సమయంలో భోజనం నిమిత్తం నిలిపారు. పిల్లల కాలకృత్యాల కోసం పద్మవ్వ, లక్ష్మి,లు సునిత, సాయిచరణ్‌లను రోడ్డు దాటిస్తుండగా వేగంగా వస్తున్న ఓ టిప్పర్ వాహనం మృత్యువులా దూసుకువచ్చింది. రాత్రి సమయంలో కావడంతో ఆ నలుగురిని వేగంగా ఢీకొట్టడంతో గొల్ల పద్మవ్వ(45), గొల్ల లక్ష్మి (50), సునిత (5), సాయిచరణ్ (1) ఆ నలుగురూ అక్కడిక క్కడే దుర్మరణం పొందారు. వారి మృతదేహాలు సైతం తీవ్రంగా నుజ్జునుజ్జై ముద్దలు, ముద్దలుగా పడి ఉన్నాయి. గుల్బర్గా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో తీవ్ర కలకలం రేపింది. వల్లూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

త్వరలోనే నామినేటెడ్ పదవుల పందేరం

- **భారీసంఖ్యలో నామినేటెడ్ పదవుల నియామకం**
- **కసరత్తు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్**
- **అన్నిస్థాయిల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని నిర్ణయం**
- **పార్టీ సీనియర్లకు దక్కనున్న అవకాశం- లాబీయింగ్ చేస్తున్న నేతలు**

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణా రాష్ట్ర సమితి నేతల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేసే అవకాశాలున్నట్లు పార్టీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్వరలోనే కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల పందేరం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సుముఖంగా ఉన్నారన్న ప్రచారం అధికార పార్టీ వర్గాల్లో జోరుగా కొనసాగుతోంది. పదవుల పంపిణీకి సీఎం ముహూర్తం కూడా ఖరారు చేశారని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణాలో పార్టీ పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ఉద్యమంలో పనిచేసిన గులాబీ నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదువులు, ఇతరత్రా పదవులను భర్తీ చేసినప్పటికీ, నియోజకవర్గస్థాయిలో ద్వితీయశ్రేణి నేతలను ఇప్పటికీ నామినేటెడ్ పదవులు ఊరిస్తూనే ఉన్నాయి. ద్వితీయశ్రేణి నేతల ఆశ త్వరలోనే నెరవేరే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలంటున్నాయి. గ్రంధాలయసంస్థ, దేవాలయపాలక మండళ్లు, ఇతరత్రా నామినేటెడ్ పదవులను ద్వితీయశ్రేణి నేతలకు కట్టబెట్టేందేకు ముఖ్యమంత్రి కేసీఆర్ కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలను ఆయానియోజకవర్గాల్లోని నేతల జాబితాను అందజేయాలని సూచించారని అంటున్నారు.



ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దాదాపు నాలుగేళ్ళవుతున్నా, పూర్తి స్థాయిలో పదవులు భర్తీ చేయకపోవడం వల్ల కార్యకర్తల్లో ఒకింత అసంతృప్తి నెలకొనడం గమనించిన గులాబీదళపతి, అన్ని స్థాయిల్లో నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని భావిస్తున్నారని అంటున్నారు.

గతేడాది నామినేటెడ్ పదవులు ఎక్కువ మంది నేతలకు పదవులు దక్కినా, ఇంకా వేలాదిగా నామినేటెడ్ పదవులు ఖాళీగా ఉన్న విషయాన్ని ఈసందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. ఎన్నికలకు కేవలం ఏడాది సమయమే ఉండడంతో, ఈసారి భారీగానే నామినేటెడ్ పదవుల భర్తీ ఉండే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర స్థాయి పదవులతో పాటు, డైరెక్టర్ పదవులు కూడా ఖాళీగా ఉన్నాయని, వీలైనంత త్వరలోనే వాటన్నింటినీ ముఖ్యమంత్రి కేసీఆర్ భర్తీ చేసే అవకాశాలున్నాయని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఉద్యమ సమయం నుంచి పార్టీతోనే ఉన్న నేతలు అసంతృప్తిగా ఉన్నారన్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో, ఈ సారి పదవులు భర్తీలో పార్టీ సీనియర్లకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని అంటున్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంల పదవుల పందేరంతో పార్టీ క్యాడర్‌లో జోష్ నింపేందుకు పార్టీ నాయకత్వం చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. మరోవైవు భారీగా పదవుల భర్తీ జరుగుతుందన్న సమాచారంతో, అధికార పార్టీ నేతల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది.

ఈసారైన తమను పదవి వరిస్తుందో, లేదోనన్న ఆందోళనలు మరికొంత మందిలో కనిపిస్తున్నాయి. అందుకే మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేల వద్ద పలువురు నేతలు లాబీయింగ్ చేస్తూ కనిపిస్తున్నారు. ఎన్నికల ఏడాదిలో పదవి వస్తే లాభమేమిటనీ కొంతమంది అంటుండగా, మరికొందమంది మాత్రం ఎన్ని రోజులు పదవిలో కొనసాగమన్న కాదని, పదవి దక్కిందా? లేదా? అన్నదే ముఖ్యమని చెబుతున్నారు. పార్టీకి తాము చేసిన సేవలను పార్టీ నాయకత్వం గుర్తించి పదవి ఇస్తానంటే కాదనేవారు ఎవరుంటారని మరికొందరు ఎదురు ప్రశ్నిస్తున్నారు.

పిఎంఒ చుట్టూ వైసిపి నేతల ప్రదక్షిణలు : వర్ల



అమరావతి : వైసిపి నేతలు కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టి ప్రధాని కార్యాలయం (పిఎంఒ) చుట్టూ తిరుగుతూ విశ్వాసం ప్రదర్శిస్తున్నారని తెలుగు దేశం పార్టీ (టిడిపి) నేత వర్ల రామయ్య ఆరోపించారు. జగన్‌ను అడ్డుపెట్టుకొని డ్రామాలు ఆడాలని బిజెపి చూస్తోందని ఆయన విమర్శించారు. ప్రజల కోపానికి వైసిపి గంగలో కలిసిపోతుందని వర్ల జోస్యం చెప్పారు. పవన్ రాజకీయ అవగాహన లేని వ్యక్తి అని, ఆ పార్టీ అధికార ప్రతినిధుల్లో ఇద్దరు బిజెపి నాయకులు ఉన్నారని ఆయన ఆరోపించారు. వారు బిజెపి చెప్పింది వింటారు తప్ప పవన్ మాట వినరని ఆయన అన్నారు. చిరంజీవి కనీసం కొన్ని సీట్లు గెలిచారు కానీ పవన్ మాత్రం ముందే దుకాణం సర్దేస్తారని వర్ల అన్నారు.

తెలంగాణ అసెంబ్లీ 27కు వాయిదా



హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ సమావే శాలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. పద్దులపై చర్చ ఆదివారంతో ముగిసింది. ఈ నెల 27న (మంగళ వారం) ద్రవ్య వినిమ య బిల్లును ప్రవేశ పెట్టనున్నారు. విద్యుత్ సహా పలు అంశా లపై చర్చించిన అనంతరం సభా పతి అసెంబ్లీని మంగళవారానికి వాయిదా వేశా రు. శ్రీరామ నవమి సందర్భంగా సోమవారం అసెంబ్లీకి సెలవు కావడంతో మంగళవారం సభ ప్రారంభం కానున్నది.

సబ్సిడీ ట్రాక్టర్ల పంపిణీలో గోల్‌మాల్



ఖమ్మం : ఆధునిక పద్దతిలో వ్యవసాయం చేసేందుకు రైతులను ప్రోత్సహించేందుకు రైతులకు సబ్సీడీ కింద ట్రాక్టర్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి క్రిషి వికాస్ యోజన, ఎఫ్ ఎం పథకం ద్వారా 75 శాతం సబ్సీడీతో వ్యవసాయం చేస్తున్న రైతులకు సబ్సీడీ ట్రాక్టర్లను పంచేందుకు నిర్ణయించారు. ఇందుకు గాను ఖమ్మం జిల్లాకు 578 ట్రాక్టర్లు మంజూరు అయ్యాయి. ఇందుకు అర్హులైన రైతులను ఎంపిక చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. సబ్సీడీ ట్రాక్టర్ల కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీలు పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హులైన రైతులను ఎంపిక చేయాల్సి ఉంది. కాని జిల్లాలోని చాలా మండలాల్లో నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీకి చెందిన వారినే లబ్దిదారులుగా ఎంపిక చేశారు. చిన్న, సన్న కారు రైతులు, మహిళా రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా అసలు వ్యవసాయం చేయని వారికి, సెంటు భూమికూడా లేని వారిని లబ్దిదారులుగా ఎంపిక చేశారు. గతంలో కూడా ఇలాంటివి జరిగినట్లు ఆరోపణలున్నాయి.

అధికార పార్టీకి చెందిన వారే

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిథ్యం వహిస్తోన్న పాలేరు నియోజకవర్గంలో ఎంపికైన లబ్దిదారుల్లో మెజారిటీ లబ్దిదారులు అధికార పార్టీకి చెందిన వారే ఉండటం గమనార్హం. అనంతసాగర్, పాతర్ల పాడు గ్రామాల్లో కూడా చాలా మంది అనర్హులను ఎంపిక చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులుగా వ్యవహరించే వారిని ప్రభుత్వ పథకాల్లో లబ్దిదారులుగా ఎంపిక చేయకూడదనే నిబంధన ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదు. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలంలో 22 మంది లబ్దిదారుల్లో 9 మంది టీఆర్ఎస్ నేతలే ఉన్నారు. తిరుమలయాపాలెం, నేలకొండపల్లి, మధిర మండలాల్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది. సబ్సీడీ ట్రాక్టర్ల మంజూరులో అధికార పార్టీనేతల ఒత్తిళ్లకు తోడు అధికారుల అవినీతి దాహం కూడా ఉంది. లబ్దిదారులను ఎంపిక చేయాంటే ప్రతి లబ్దిదారుడి నుండి 30 నుండి 50 వేల వరకు ముట్టజెప్పాల్సి ఉందన్న ఆరోపణలున్నాయి. కమిటీ కన్వీనర్ వ్యవసాయ శాఖ అధికారులు కావడంతో వారి ఆదేశాల ప్రకారమే ట్రాక్టర్ల మంజూరు జరిగింది. ఈ విషయమై వ్యవసాయ అధికారులు మాత్రం ఎలాంటి అవినీతికి తావులేదని చెబుతున్నారు.

వ్యవసాయ శాఖ అధికారికి 10వేల లంచం

చింతకాని మండలం లచ్చగూడెంకు చెందిన మహిళా రైతు...మండల వ్యవసాయ శాఖ అధికారికి 10వేల లంచం ఇచ్చినప్పటికీ లబ్దిదారుల ఎంపికలో తన పేరులేదని ఆమె జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే అర్హులు కాని చాలా మందికి తమని లబ్దిదారులుగా ఎంపిక చేయలేదని పలువురు రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లబ్దిదారులకు రేవు ట్రాక్టర్లను అందించనున్నారు. అయితే సాక్షాత్తు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిత్యం వహిస్తోన్న జిల్లాలోనే ఇంత అవినీతి జరుగుతుంటే తమ పరిస్థితి ఏంటని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా లబ్దిదారులకు ట్రాక్టర్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


హైదరాబాద్ : నిజామాబాద్ జిల్లాలో ఎర్ర జొన్న రైతుల నిరసనకు సర్కారు దిగొచ్చింది.. స్వయంగా ముఖ్యమంత్రి కుమార్తె కవిత పార్లమెంట్ పరిధి కావడంతో... ప్రభుత్వం ఆఘామేఘాల మీద కదిలింది. సీఎంను సంప్రదించి మరీ ధరను ప్రకటించింది. మరోవైవు ఈ కొనుగోళ్ళ పై విధి విధానాలు రూపొందించేందుకు మార్కెంటింగ్ శాఖ సిద్ధమైంది.

వెంటనే ఆర్మూరును సందర్శించాలి

అధికారులు వెంటనే ఆర్మూరును సందర్శించాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ కమిషనర్, మార్కెటింగ్ డైరెక్టర్, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా సమావేశం కావాలన్నారు. ఎర్రజొన్న రైతులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని అధికారులకు చెప్పారు. నిజమైన రైతుల నుంచే ఎర్రజొన్నలు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఎకరానికి 12 క్వింటాళ్ళకు మించి ఎర్రజొన్నను మార్కెట్ కు తెచ్చే వారిపై నిఘా పెట్టాలన్నారు మంత్రి. కొన్న సరుకుకు ఇచ్చే డబ్బును నేరుగా రైతు అకౌంట్‌లో జమ చేయాలన్నారు. ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. కొనుగోలుతో పాటు నిల్వ, ఎగుమతి, అమ్మకాలు వంటి తదితర అంశాలపై ముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. రైతన్నకు నష్టం రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

బయటి ప్రాంతాలనుంచి ఎర్రజొన్నలు రాకుండా

బయటి ప్రాంతాలనుంచి నిజామాబాద్ జిల్లాలోకి ఎర్రజొన్నలు రాకుండా కట్టడి చేయాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. తూప్రాన్, మేడ్చెల్, రామాయంపేట వంటి చోట్ల కోల్డ్ స్టోరేజ్ లలోని నిల్వల వివరాలు సేకరించాలన్నారు. ధర పెరిగినప్పుడు అమ్మేందుకు కొందరు దళారులు కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వచేసి ఉంటారన్న అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.. మరోవైపు అవకతవకలు, అక్రమాలకు పాల్పడే అధికారులు, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సాగుచేస్తున్న పంటలు... పసుపు దిగుబడి, వాటికి మార్కెట్ లో లభించే ధరలు, ఎగుమతి అవకాశాలపై పరిశోధన జరపాలని మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు.



విరిగిన శాతవాహన ఎక్స్‌ప్రెస్ వీల్ ప్రయాణికుల ఇబ్బందులు



వరంగల్ : ఆదివారం సికింద్రాబాద్ నుంచి విజయవాడ వెళుతున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్ చక్రం విరిగింది. దీనితో వరంగల్ రైల్వే స్టేషన్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారు. ఈ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఘనంగా మట్టల ఆదివారం ఆరాధన

భానుపురి,మేజర్‌న్యూస్: చివ్వెంల మండల పరిధిలోని కాసీంపేట గ్రామంలో బెతస్థ మినిస్ట్రీస్ పార్ధాన మందిరములో ఘనంగా మట్టల ఆదివారం ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘకాపరి, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. డా. దుర్గం ప్రభాకర్ ఏసుక్రీస్తు బోదనగురించి మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు ఈ లోకంలో కన్యక అయని మరియమ్మ గర్భంలో జన్మించి ముప్పై మూడున్నర సంవత్సరాలు ఈ లోకంలో జీవించి తన శిలువ మరణం ముందు చివరి ఆదివారం అని తెలిపారు. అనంతరం దేవుడు ప్రేమ స్వరూపియని పలు వీధులలో ప్రజలకు ఏసుక్రీస్తు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గం సునిత, దావిద్, ఎన్ ప్రవీణ్, నాగరాజు, బాబు, ఉపేందర్, వెంకన్న, జోసఫ్, రాంబాబు, రాజు, లక్ష్మయ్య, పేతురు, అబ్రహం, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండల పరిధిలో: గరిడేపల్లి మండల పరిధిలోని రాయనిగూడెంలో గల బెతస్థ ప్రార్ధనా మందిరములో స్దానిక రాయినిగూడెం కాల్వల పల్లిలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోదనలను రెండు గ్రామాలలో నిర్వహించి అనేక మందికి సువార్తను బోదించారన్నారు. అనంతరము పలు వీదులలో ప్రజలకు ఏసుక్రీస్తు యొక్క బోదనలను చేసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు నాగేశ్వరరావు, నర్సింహారావు, సత్యం, పెద వెంకన్న, శ్రీను, నాగరాజు, రాజశేఖర్, వీరయ్య, వెంకన్న, దేవదానం తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

మడకశిర,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో బిజెపితో ప్రాంతీయ పార్టీలు కలసి ఆంధ్రులకు మోసం చేశారని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన వెంటనే ప్రత్యేక హోదాతో పాటు నాడు పొందు పరచిన విభజన చట్టంలోని హామీలను నేరవెర్చడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఏపి పిసిసి ఛీఫ్ డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి పెర్కొన్నారు.అనంతపురం జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఏపికి ప్రత్యేకహోదాతో పాటు విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని మండిపడ్డారు. టిడిపి నాలుగేళ్ళు అయిన హోదాను, విభజన చట్టంలోని అంశాలను సాధించలేక పోయిందన్నారు.ప్రాంతీయ పార్టీలకు హోదా సాధించే అవకాశం లేదన్నారు. బిజెపి కుడా హోదా ఇవ్వమని తేల్చి చెప్పిందన్నారు. రాబోవు రోజుల్లో కేంద్రంలోను,రాష్ట్రంలోను బిజెపికి మిత్ర పక్షాలు ఉండవన్నారు .ప్రస్తుతం బిజేపి,టిడిపి పార్టీలు నీచ రాజకీయాలతో వీధి పోరాటాలు చేయడానికి తయ్యారు అయ్యాయన్నారు.నాడు ప్యాకేజ్ ముద్దు అని హోదా సంజీవిని కాదు అని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు యూటర్న్ తీసుకుని హోదా కావాలని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు .బ్రిటీష వారికి,బిజేపి పార్టీకి ఏమాత్రం తేడా లేదన్నారు. భారత దేశం నుండి వెళ్ళేటప్పుడు వారికి వారసులుగా నియమించారన్నారు. రానున్న రోజుల్లో బిజేపి,టిడిపికి ప్రజలు సరైన గుణపాఠం నేర్పుతారన్నారు. 2019లో రాహుల్‌గాంధి ప్రధాని అయిన వెంటనే ప్రత్యేక హోదా అమలు పై తొలి సంతకం చేస్తారని అన్నారు.అప్పటివరకు అంతిమ పోరాటంగా అందరు కలసి పోరాడుదామని అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు .కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సురంగాల నాగరాజు,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గంగూ ఈవాయి ప్రభాకర్‌రెడ్డి,మడకశిర ఎ బ్లాక్ అధ్యక్షులు ధాసరపల్లి దొడ్డయ్య,పట్టణ,మండల కన్వీనర్లు నాగేంద్ర,మంజునాథ్,మైనార్టి నాయకులు అక్రం ఖాన్, సినియర్ నాయకులు తిప్పేనర సప్ప ,ముఖురు వెంకటేశ్వర్లు,విశ్వనాథ్ గుప్త,తదితరుల నాయకులు పాల్గొన్నారు.



అన్యాయానికి అమిత్ షా లేఖే సాక్ష్యం

- నాలుగేళ్లుగా కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు రాలేదు
- ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటాలు చేస్తున్నా పట్టించుకోలేదు
- రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టిస్తున్న అమిత్ షా
- ఏపీ క్రీడలు, యువజన శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



కేంద్రంలోని బీజేపీ పార్టీ ఆంధ్రప్రదేశ్‌కి ఉద్దేశ్యపూర్యకంగానే నాల్గు సంవత్సరాలుగా అన్యాయం చేస్తుందనటానికి అమిత్ షా ముఖ్యమంత్రికి చంద్రబాబు నాయుడు రాసిన లేఖే ఆధారమని క్రీడలు, యువజన శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం స్థానిక ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రియుల సమావేశంలో క్రీడలు, యువజన శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ స్థాపించారని స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీనే ఓ సందర్భంలో చెప్పారని గుర్తు చేస్తూ అలాంటి తెలుగు వారి అభివృద్ధికి నాల్గు సంవత్సరాలుగా ఓపికతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎదురుచూసినా కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు రాలేదన్నారు. మొదటి నుంచి రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ పార్టీ తో బీజేపీ భాగస్వామ్యంగా పార్లమెంట్ లో నిలబడిందన్నారు. అలా ఉన్నవారు నాల్గు సంవత్సరాలుగా విభజన చట్టంలో పెట్టిన హామీలు 19 అంశాలు కనీసంగా అమలు చేయకపోవటంతో విధిలేక పోరాటినికి సిద్ధమయ్యామన్నారు. గత కొన్ని రోజులుగా ఎంపీలు పార్లమెంట్ లో పోరాటాలు చేస్తున్నా పట్టించుకేలేదని, మన్త్రులు రాజీనామాలు చేసినా పట్టించేకోకుండా బీజేపీ అధ్యక్షులు తొమ్మిది పేజీల లేఖ ముఖ్యమంత్రికి రాశారన్నారు. రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించడానికి అమిత్ షా అపవాదుల తో కూడిన లేఖ రాశారని విమర్శించారు. నిజాలు ఎంత మ్త్రాం ఆ లేఖలో లేవని సాక్షి పత్రికలో వచ్చిన విషయాలు మ్త్రామే ఉన్నాయన్నారు. రాజధానికి రూ. 2,500 కోట్లు ఇచ్చామని లేఖలో తెలిపారని కాని రూ. 1500 కోట్లు మ్త్రామే రాజధానికి ఇచ్చారని, మిగతా వెయ్యి కోట్లు విజయవాడ, గుంటూరులలో డ్రైనేజ్ పనుల కోసం ఇచ్చారన్నారు. ఇచ్చిన రూ.1500 కోట్లతో రాజధానిలో ఆరు క్షల చదరవు అడుగుల వైశాల్యంలో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇంకా 8 లక్షల చదరవు అడుగులలో వివిధ రకాల నిర్మాణాలు రాజధానిలో చేపట్టామన్నారు. ఇచ్చిన రూ. 1500 కోట్ల కు సంబంధించి యూసీలను రూ.1578 కోట్ల రూపాయలకు పంపించటం జరిగిందన్నారు. 8 శాతం యూసీలను మ్త్రామే పంపామనే అసత్యాలను మాట్లాడుతున్నారన్నారు. వెయ్యి కోట్లకు సంబంధించి 42 శాతం పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని మిగతా పనులు గడువు ఉన్న కాలం 2019-20 సంవత్సరం లోవు పూర్తి అవుతాయన్నారు. పూర్తైన పనుల కు సంబంధించి అవసరమైతే రాష్ట్రం పంపిన యూసీలను కావాలంటే మరలా పోస్టులో కూడా పంవుతామన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన ఏడు జిల్లాలకు రూ. 1050 కోట్లు మ్త్రామే అందాయని, దీనికి సంబంధించి 92 శాతం నిధులు ఖర్చు చేశామని, 946.47 కోట్లు యూసీలు పంపామన్నారు. వెనుకబడిన ప్రాంతాల కింది ఫేజ్ నాల్గు లో భాగంగా ఇచ్చిన 350 కోట్లను వెనుకకు తీసుకోవటంలో ఉన్న కుతంత్రాన్ని అర్ధం చేసుకోవాలన్నారు. స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్పీవీ) కింద పెట్టుకుంటే నిధులు ఇస్తామన్నారని, అంటే ప్రత్యేక హోదాని తుంగలో తొక్కాలనే దీని ఉద్ధేశ్యమన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చి ఆంధ్రరాష్ట్రానికి ఇవ్వకపోవటంలో ఉద్ధేశ్యాన్ని, ప్రజలను పక్కదారి పట్టించటానికి గల కారణాలను అర్ధం చేసుకోవాలన్నారు. గతంలో రాష్ట్రాలకు 32 శాతం గా ఉన్న నిధులను 42 శాతానికి పెంచామంటున్నారని, ఇవి అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్టుగానే ఆంధ్రప్రదేశ్‌కి ఇస్తున్నారని,వాస్తవంగా ఏపీకి 37 శాతం నిధులు మ్త్రామే వస్తున్నాయన్నారు. కాగ్ చెప్పిన ప్రకారంగా రాష్ట్రంలో లోటు పదహారు వేల కోట్లు రూపాయలుగా లెక్కించి 2022 వరకు రాష్ట్రానికి సాయం అందించాలని చెప్పారన్నారు. లోటు కి సంబంధించి 201617 లో నిధులు ఇస్తామన్నారు కాని ఇవ్వలేదన్నారు, 201718 కి సంబంధించి నిధులు గురించి మాట్లాడటం లేదన్నారని, దాన్నిని కూడా వక్రీకరించి లోటు సరైందని కాదంటున్నారన్నారన్నారు. ఎక్స్‌టర్నెల్ ఎయిడెడ్డ ప్రాజెక్టు కింద రూ. 890 కోట్లకి సంబంధించి నిధులు కింద ముఖ్యమంత్రి సంతకం పెట్టారంటున్నారు అని, సంతకాలు జరిగాయికాని నిధులు ఒక్కపైసా కూడా విదల్చలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రం ఇచ్చింది రూ. 5,603 కోట్లు మ్త్రామేనన్నారు. రూ. 33,000 కోట్ల వునరావాసం ప్యాకేజ్ గురించి కనీసం మాట్లాడలేదన్నారు. 11 జాతీయ విశ్వవిద్యాయాలకు సంబంధించి 9 యూనివర్శిటీలు ఏర్పాటు చేశారని వీటి నిర్వహణకు రూ. 11,760 కోట్లు కాగా వాస్తవంగా ఇచ్చింది 576 కోట్లేనని, వాస్తవంగా కావాల్సింది రూ. 4,500 కోట్లు అని తెలిపారు. ఈ నిధుల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని, రాజకీయాల కోసం లేఖరాసినట్టు ఉందన్నారు. మీరు రాసిన లేఖలో సాక్షి పత్రిక కనవడుతుంది కాని జాతీయ అధ్యక్షుడుగా రాసిన లేఖలా లేదని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా మీరు వైసీపీ పార్టీతో జత కట్టి రాష్ట్రంలో రాజకీయాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా అని, వైసీపీ పార్లమెంట్‌లో అవిశ్వాసం ప్రకటిస్తూ ప్రధాన మంత్రితో విశ్వాసం ప్రకటిస్తుంటే మేము రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్‌డీఏ నుంచి బయటకు వచ్చామన్నారు. ఏపీలో బీజేపీ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతుందని తెలిపారు. నిధులకు సంబంధించి పాత్రికేయులకు రాష్ట్రం నుంచి కేంద్రానికి పంపిన యూసీలను జిరాక్స్ ప్రతులను మంత్రి చూపించటం జరిగింది.


కెఇకి దేవాదాయ శాఖ బాధ్యతలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తికి అదనపు బాధ్యతలను అప్పగించారు. రాష్ట్ర దేవాదాయ శాఖను ఆయనకు అప్పగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన పి మాణిక్యాల రావు దేవాదాయ శాఖ మంత్రి పదవికి ఇటీవల రాజీనామా చేయడంతో ఆ శాఖ చంద్రబాబు వద్దే ఉంది.

ఈ నేపథ్యంలో ఆ శాఖను కెఇ కృష్ణమూర్తికి అప్పగిస్తూ సిఎం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర విభ జన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం వైఫల్యాన్ని నిరసిస్తూ కేంద్ర మంత్రి పదవులకు వైఎస్ సుజనా చౌదరి, పి అశోక్ గజపతి రాజు రాజీనామాలు చేసిన నేపథ్యంలో ఎపిలో బిజెపి నుంచి మంత్రులుగా ఉన్న కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు కూడా తమ మంత్రి పదవులకు రాజీనామా చేసిన సంగతి విదితమే. ఇది ఇలా ఉండగా, కామినేని రాజీనామాతో ఖాళీ అయిన ఆరోగ్య శాఖ ప్రస్తుతం సిఎం వద్దే ఉంది.

ఎదుటి వారిపై నిందలు వేస్తూ, బెనిఫిట్ పొందుతుంటారు



అమరావతి,సూర్యబ్యూరో: దక్షిణాది రాష్ట్రాల్లో అధికారం దక్కించుకునేందుకు ఓ జాతీయ పార్టీ 'ఆపరేషన్ ద్రవిడ' చేపట్టిందంటూ హీరో శివాజీ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇద్దరు విశ్రాంత అధికారులు, ఒక సీనియర్ జర్నలిస్టు, ఒక సీనియర్ నాయకుడు ఈ ఆపరేషన్ లో సదరు జాతీయ పార్టీకి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలపై ఉండవల్లి స్పందిస్తూ, ఎవరో చెప్పిన కథను నమ్మి శివాజీ ఇలా చెప్పి ఉంటారని తీసిపారేశారు. ఈ నేపథ్యంలో, మీరు చెప్పింది ఒక జానపద కథలా ఉందని ఉండవల్లి చెప్పారని దీనిపై మీ స్పందన ఏమిటంటూ ఓ ఛానల్ శివాజీని ప్రశ్నించింది. దీంతో ఉండవల్లిపై శివాజీ మండిపడ్డారు. ఆపరేషన్ గరుడ గురించి తాను వివరాలను వెల్లడిస్తే ఉండవల్లికి ఉలుకెందుకని ప్రశ్నించారు. గత 10 నుంచి 12 ఏళ్లుగా ఆయనను తాను గమనిస్తున్నానని ఏ ఇద్దరు కూడా ప్రశాంతంగా ఉండకూడదనేని ఉండవల్లి తత్వమని విమర్శించారు. ఏదో ఒక పక్క ఉండి అవతలివారిపై నిందలు వేస్తుంటారని తద్వారా బెనిఫిట్ పొందుతుంటారని అన్నారు. ఆయన చెబితే భగవద్గీత మేము చెబితే పిచ్చి మాటలా అని మండిపడ్డారు. తాను చెప్పింది నమ్మాలని ఉండవల్లిని అడిగానా అని ఎద్దేవా చేశారు. నాలుగు రోజులకు ఒకసారి రాజమండ్రిలో ఉండవల్లి ప్రెస్ మీట్ పెడుతుంటారని ఆయనకు యూట్యూబ్ ఛానల్ ఉందేమో అని తన స్నేహితుడు ఒకరు అన్నారని శివాజీ అన్నారు. మీ బెనిఫిట్స్ కోసం ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తే ఎలా అని ఉండవల్లిని ఉద్దేశించి ప్రశ్నించారు. తనకు బెనిఫిట్స్ మీద ఆశ ఉంటే బీజేపీ నుంచి బయటకు వచ్చేవాడినే కాదని చెప్పారు. తనను కెలికితే గతంలో పోలవరం గురించి ఉండవల్లి మాట్లాడినవన్నీ వీడియోలో పెట్టి చూపిస్తానని హెచ్చరించారు. తాను ప్రశాంతంగా రాష్ట్రం కోసం పని చేస్తున్నానని తనను రెచ్చగొట్టొద్దని చెప్పారు.

నెల్లూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు కేటాయింపు

మంత్రి నారాయణ




నెల్లూరు మేజర్‌న్యూస్: నెల్లూరు అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృాఎద్ధి కి బాటలు వేస్తున్నట్లు మంత్రి నారాయణ అన్నారు. ఆయన ఆదివారం పలు డివిజన్లలో పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల్లూరు లో గ్రీన్ కర్పొరేషన్ ద్వారా రూ.250 కోట్లు ఆటుకో రుణము మంజూరుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి వివరిం చారు.ఈ రుణం ప్రభుత్వమే తీరుస్తుందని మంత్రి తెలిపారు.రాష్ట్రం లో ఉన్న 1400 స్మశానలను ఫేస్ లుక్ చేసేందుకు రూ .40 కోట్లు మంజూరు చేసారని మంత్రి పేర్కొన్నారు.మరొక రూ.40 కోట్లు మ్యాచింగ్ ఫండగా కలిపి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.నెల్లూరు లో ఉన్న స్మశానలకు రంగులు వేసేందుకు నీటి వసతి ఏర్పాటు చేసేందుకు కృాఎషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొ న్నారు.నెల్లూరు లో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని , రూ.55 కోట్లు పనులలో రూ.25 కోట్లు పనులకు ఖర్చు చేసినట్లుమంత్రి వివరించారు. కలిచిపాలెం,ఇందిరమ్మ,సుందరయ్య విలేకరుల కాలనీలు లలో మంత్రి పర్యటించారు.ఇందిరమ్మ కాలనిలో కమ్యూనిటీ హాలు రూ.30 లక్షలు తో జిప్లస్ వన్ తరహాలో భవనం ఏర్పాటు చేసేందుకు కృాఎషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.విలేకరుల కాలనీ లో 120 అంకెనాలు తో పార్కు ఏర్పాటు జిమ్,చిన్న పిల్లలు అడుకొనేందుకు రికట్ మెంటు ఏర్పాటు చేయమని అధికా రుకు ఆదేశాలు ఇచ్చామని మంత్రి వివరించారు

.నెల్లూరు అభివృద్ధి మార్పును విజయవాడలో ప్రశంసించారని చక్కగా పనులు చేస్తున్నట్లు నాదృాఎష్టికి తెచ్చారని మంత్రి అన్నారు. పనులు వేగవంతం చేసినందుకుఅలీం భాషను మంత్రి కొనియాడారు.రాష్ట్రంలో ఎక్కడలేనివిధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ బెనిఫిట్ దీనినేలూ హాంగింగ్ ఫ్రూట్స్ అంటారని మంత్రి తెలి పారు.అండర్ గ్రౌండ్ పనులు జరుగుతున్నందున కొన్ని సమస్యలు వచ్చేది వాస్తవమే.కానీ ప్రజలు ఓపిక పట్టాలని మంత్రి సూచించారు.ఇది వంద ఏండ్లకు ఉండే ప్రాజెక్టు ఇన్ని కిలోమీటర్లు తొవ్వుతున్నందున రోడ్లుకట్ చేయాల్సి వస్తుందని మంత్రి తెలిపారు.రూ.550 కోట్లతో పనులు వేగవంతంగా జరుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.పనులన్నీ డిసెంబర్ లోగా పూర్తి అవుతాయని మంత్రి తెలిపారు.పనులు పూర్తి అయ్యేందుకు 6 నెలలు సమయం పడుతుంది అని మంత్రి అన్నారు.

వర్షకాలం వచ్చే లోగా రోడ్లన్నీ సింకింగ్ పూర్తి చేసి2018 డిసెంబర్ లోగా పనులు పూర్తి చేసినెల్లూరు స్మార్ట్ సిటీ కి సహక రిస్తామని మంత్రి తెలిపారు.రూ.30 కోట్లు భర్జట్ లో పెట్టామని తొందరలో విడుదల చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.నుడ ద్వారా ఇన్నర్ రింగ్ రోడ్లను ల్యాండ్ ఫుల్లింగ్ సిస్టం ద్వారా టెక్కప్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సర్వే పల్లి కెనాల్ దాటేందుకునాలుగు బిడ్జి లు ఏర్పాటు చేసేందుకు రూ.8.5 కోట్లు ఇచ్చరని మంత్రి పేర్కొన్నారు.ఇర్రిగేషన్ మంత్రి తో మాట్లాడమని ఆయన సీఎం దృాఎష్టికి తీసుకెళ్లారని మంత్రి వివరించారు.రైల్ వే ట్రాక్ దాటడానికి 3 బ్రిడ్జిలు నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని మంత్రి తెలిపారు కానీ కేంద్రం తో కూడుకున్న పని కావున ఓపిక పట్టాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అనురాధ,కార్పొ రేటర్లు,తదితర అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు సామాన్యుడు కాదు, అనుకున్నది సాధిస్తాడు



అమరావతి,సూర్యబ్యూరో: ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సామాన్యుడు కాదని, అనుకున్నది సాధించి తీరుతారని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము వేచి చూస్తున్నా మని, తమ సహనాన్ని పరీక్షించొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీకి అన్యా యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అవమాన పరుస్తున్నది తెలుగుదేశం పార్టీని కాదని, తెలుగు ప్రజలనని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ప్రధాని పునరాలోచించుకోవాలని, రాష్ట్రానికి ఏం ఇవ్వాలనుకున్నా ప్రధాని మోదీ ముందుగానే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఏపీకి ప్రత్యేక హోదానా లేక ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలా అనే విషయాన్ని స్పష్టం చేసి నిధులు విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఏపీకి జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్ లో ఆందోళన చేస్తున్న ఎంపీలను పిలిచి మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యేలను పిలిచి మోదీ మాట్లాడితే ప్రయోజనమేమిటని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ అవిశ్వాస తీర్మానం పెట్టిన గంట సమయంలోనే 46 పార్టీలు మద్దతు తెలిపిన విషయాన్ని కేఈ కృష్ణమూర్తి ప్రస్తావించారు. ఈ సందర్భంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటు అంశంపై ఆయన మాట్లాడారు. ఒకప్పటి రాజధాని అయిన కర్నూలులో కనీసం హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ బెంచ్ ఏర్పాటుకు రాయలసీమలో కర్నూలు సరైన ప్రాంతమని అన్నారు. థర్డ్ ఫ్రంట్ విషయమై కేసీఆర్ ఆహ్వానం పంపితే టీడీపీ ఆలోచిస్తుందని అన్నారు

కళ్లుండి చూడలేని జోగి రమేష్



మైలవరం:- మైలవరం నియోజకవర్గంలో జరగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను వైసీపీ నాయకులు జోగి రమేష్ కళ్లుండి చూడలేకపోతున్నారని, చెవు లుండి వినలేక పోతున్నారని జలవనరుల శాఖ రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ ఎద్దేవా చేసారు. ఆదివారం మైలవరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోమటి సుధాకర్, ఎన్.ఎస్.పి. డిసి 25 ఛైర్మన్ నాదెళ్ళ చెన్నకేశవరావు (కేశవ్), జడ్పీటీసీ దొండ పాటి రాము, వైస్ ఎంపీపీ ఇనుగంటి శోబన్ బాబు, మండల తెదేపా అధ్యక్షుడు తాతా పోతు రాజు, సర్పంచ్ కృాఎష్ణవేణి, తెదేపా నేతలు దూరు బాలకృాఎష్ణ, షేక్ సుభానీ, బాబురావు, రేణుకలతో కలసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. శనివారంనాడు వైసీపీ నాయకులు జోగి రమేష్ మైలవరం మండలం లోని బొర్రగూడెం ఆయకట్టులోని పంట పొలాన్ని పరిశీలించి మైలవరం నియోజకవర్గానికి సాగునీరు రావటం లేదని విమర్శలు చేసారని చెప్పారు. అదే రైతు పొలంలోకి ఆదివారంనాడు సాగునీటి సంఘాల రైతు ప్రతినిధులతో తాను వెళ్లి పరిశీలించానని తెలిపారు. అవాస్తవాలతో, పూర్తి నిరాధారమైన ఆరోపణలతో జోగి రమేష్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వంరావు పై అర్ధంపర్ధంలేని ఆరోపణలు చేసినట్లు ఆయన విమర్శించారు. బోరుకింద సాగుచేసే పొలంలోకి వెళ్ళి, సాగునీరు అందక పంటలు ఎండిపోయాయని నిందించటం కళ్ళుండి చూడలేని గుడ్డివాని వైఖరిలా ఉందని ఆయన ఆరోపించారు. పదేళ్ళ కాంగ్రెస్ పాలనలో ఏనాడు జోన్ -2, జోన్ -3 రైతులకు సాగునీరు అందిన దాఖల్లేవని, సాగునీరు లేక ఆనాడు రైతులు కోట్లాది రూపాయల పంట పెట్టుబడులను కోల్పోయారని ఆళ్ళ గుర్తు చేసారు. రాష్ట్ర విభజన జరిగి సాగునీటికి కొత్త చిక్కులు వచ్చినా, సమర్ధవంతంగా వాటిని పరిష్కరించి సకాలంలో నాగార్జునసాగర్ సాగుజలాలను జోన్2, జోన్3 కి అందించిన ఘనత దేవినేని ఉమామహేశ్వరరావుదేనని ఆయన స్పష్టం చేసారు.

కృష్ణలంక కోదండరామాలయంలో
ఘనంగా సీతారాముల కళ్యాణం

పట్టు వస్త్రాలను,ముత్యాల తలంబ్రాలను సమర్పించిన జిల్లా కలెక్టరు బి. లక్ష్మీకాంతం దంపతులు



విజయవాడ మేజర్‌న్యూస్ :కృష్ణలంక పాత పోలీస్ స్టేషన్ రోడ్డులో గల శ్రీ కోదండరామా లయంలో శ్రీరామనవమి మత్సవాలలో బాగంగా సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పి.రాధాకృషా రావు, ఆలయ కమిటీ ఛైర్మన్ కోలపల్లి కోటేశ్వరరావు (కోటిబాబు) పర్యవేక్షణలో శ్రీరామ నవమిమహోత్స వాలను ఘనంగా నిర్వహి స్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు వేమూరి వెంకటేశ్వరప్రసాద్ వెంకటలకీ మరియు దశక సాయినాథ్ కుమార్, లలితా ప్రియాంక దంపతులచే శ్రీసీతారాముల కళ్యాణ మత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణమహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు పి.వేణుగోపాలశర్మ, పి.శ్రీనివాసశర్మలు నిర్వహించారు. ప్రదానంగా జిల్లాక లెక్టరు బి.క్ష్మీకాంతం ఆయన సతీమణి శ్రీమతి శోభాలత కళ్యాణ ఉత్సవంలో పాల్గొని శ్రీసీతారాముల వారికి పట్టు వస్త్రాలను, ముత్యాల తంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజను నిర్వహించారు. కమిటీ సభ్యులు ఘంటికోట సుబ్రహ్మణ్య శర్మ, బొలిశెట్టి సత్యనారాయణ, నిమ్మల దుర్గారావు, ఘంటా శోభన్‌బాబు, చింతా వుష్ప, కేశనం భావన్నారాయణ తదితరులు మత్సవ కార్యక్రమాలను పర్యవేక్షించారు. శ్రీరామనవమి మత్సవాలలో పాల్గొన్న వందలాది మంది భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. 9 రోజులు పాటు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ కమిటీ ఛైర్మన్ కోలపల్లి కోటేశ్వరరావు (కోటిబాబు) తెలిపారు.

ఆధ్యాత్మిక ఉత్సవాలకు యువకులు రావడం ఆనందం

ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు పండిట్ రవిశంకర్

తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమలలో జరిగిన ప్రపంచ ఆధ్యాత్మిక ఉత్సవాల్లో ఎక్కువ మంది యువకులు రావడం చాలా ఆనందంగా ఉందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు పరమ పూజ్య పండిట్ రవిశంకర్ అన్నారు. ఆదివారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన ప్రపంచ ఆధ్యాత్మిక ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. దేశ ప్రజలను సుఖసంతోషాలతో చూడాలని స్వామి వారిని ప్రార్థించానని చెప్పారు.

అంతకుముందు ఆలయంలో పండిట్ రవిశంకర్‌కు టిటిడి అధికారులు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రశాంతంగా శోభా యాత్ర : సిపి



హైదరాబాద్ : శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ నగరంలో చేపట్టిన శోభా యాత్ర శాంతియుతంగా జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అంజన్ కుమార్ వెల్లడించారు. సీతారామ్ బాగ్ ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ శోభా యాత్ర ఏడున్నర కిలో మీటర్లు కొనసాగి కోఠిలోని హనుమాన్ వ్యాయామ శాలకు చేరుకుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని శాఖల సమన్వయంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకూ తావు లేకుండా శోభా యాత్ర సాగేలా చర్యలు తీసుకున్నామని సిపి తెలియజేశారు. ఈ యాత్రలో సుమారు 15 వేల నుంచి 18 వేల మంది వరకు పాల్గొన్నారని ఆయన తెలిపారు. యాత్ర మార్గం అంతటా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించినట్లు సిపి తెలియజేశారు.

శ్రీవారి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి ఆస్థానం



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం నాడు శ్రీరామనవమి ఆస్థానాన్ని వురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ మరియు అర్చనను ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9.00 నుండి 11.00 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసువు, చందనంలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, వురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మన్త్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయములో అనుసంధానము చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేద పఠనంతో శ్రీవారి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ డెవ్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.
హనుమంతునిపై శ్రీ వేంకటాద్రిరాముడు శ్రీరామనవమి పర్వదినాన్ని వురస్కరించుకొని ఆదివారం రాత్రి 7.00 నుండి 9.00 గంటల నడుమ శేషాచలాధీశుడు శ్రీరాముని అవతారంలో తన భక్తుడైన హనుమంతునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీరాముడిగా భావించి, శ్రీవారి సుప్రభాతాన్ని రచించిన హస్తిగిరినాథన్ "కౌసల్యా సుప్రజా రామ.." అంటూ స్తుతించారు. రామాయణంలోని శ్రీరాముడే ద్వాపరయుగంలో శ్రీక ష్ణుడు, ఆ శ్రీక ష్ణుడే ఈ యుగంలో శ్రీనివాసుడు. కావున శ్రీవారు వేంకటరాముడు, వేంకట క ష్ణుడు, వేంకటాచలపతి, ఇలా త్రివేణిసంగమయిన సేవ హనుమంత వాహనసేవ. దాస్యభక్తుల్లో హనుమంతుడు పేరెన్నికగన్నవాడు. వేదాలూ, వ్యాకరణాలూ సమస్తమూ క్షుణ్ణంగా తెలిసినవాడు. హనుమంతున్ని సేవిస్తే, రోజూ భక్తితో దర్శిస్తే, భక్తులకు బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, చైతన్యం, మంచి వాక్‌శక్తి సిద్ధిస్తాయి. అందుకే హనుమంతుడు భక్తులతో " మీకు కావలసిన భౌతిక, ఆధ్యాత్మిక, ధార్మిక ఫలాలన్నీ నేనే ఇస్తా, మోక్షం మ్త్రాం నాస్వామి రామయ్యనే సేవించి పొందండి" అన్నాడు. కనుక హనుమంతునిపైనున్న శ్రీవారిని దర్శించడంతో ఇహమేకాక పరమమైన మోక్షంకూడా లభిస్తుంది. హనుమంతవాహనోత్సవం ప్రతి వ్యక్తీ హనుమంతునివలె నిష్కళంక హ దయం, నిస్వార్థసేవా తత్పరత, ప్రభుభక్తి పరాయణత, సచ్ఛీలం మున్నగు సుగుణ సంపత్తి కల్గి ఉంటే భగవంతునికి మిక్కిలి సన్నిహితులై స్వామి క పకు సర్వదా ప్రాత్రుడవుతాడు.
శ్రీరామనవమి ఆస్థానం : అనంతరం రాత్రి 10.00 నుండి 11.00 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మెడలువంచైనా ప్రత్యేక హోదా సాధిద్దాం



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : కేంద్ర మెడలు వంచి అయినా ప్రత్యేక హోదా సాధిస్తామని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శివాజి అన్నారు. ఆయన ఆదివారం ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం నుంచి నిధులు రాక మరోవైవు రాష్ట్ర విభజన జరిగి హైదరాబాద్ నగరాన్ని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ప్రత్యేక హోదా అనేది ఆంధ్రుల హక్కు అని, అవసరమైతే కేంద్రం మెడలు వంచి అయినా ప్రత్యేక హోదా సాధించుకుంటామని పేర్కొన్నారు.







గోరింటాకును ఇష్టపడని మహిళలంటూ ఉండరు. పండుగైనా, ఫంక్షనైనా గోరింటాకు పెట్టాల్సిందే. అలాంటి గోరింటాకును ముఖ్యంగా ఆషాఢంలో గోరింటాకు ఎందుకు పెట్టుకుంటారంటే..? ఆషాడంలో ఆడవారి అరచేతుల్లో గోరింటాకు మెరిసిపోవాల్సిందే. ఆషాడంలో గ్రీష్మ రుతువు పూర్తి కావడంతో పాటు వర్ష రుతువు ప్రారంభం అవుతుంది. గ్రీష్మంలో మన శరీరం వేడితో కూడుకుని వుంటుంది. ఆషాడంలో బయటి వాతావరణం చల్లబడిపోతుంది. అలాంటి సమయంలో మన శరీరంలోని వేడి.. బయట చల్లబడిన వాతావరణానికి విరుద్ధంగా తయారవుతుంది. కాబట్టి అనారోగ్యాలు తప్పవు. అందుకే గోరింటాకు పెట్టుకుంటారు. గోరింటాకుకు శరీరంలో ఉండే వేడిని తగ్గించే శక్తి ఉంది. అంతేకాకుండా గోరింటాకు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

గోరింటాకులో దాగిన ఆరోగ్యం

ఆషాడంలో గోరింటాకు తప్పకుండా పెట్టుకోవాలని పెద్దలు చెప్పడమే కాకుండా.. డాక్టర్లు కూడా చెబుతున్నారు. ఆధ్యాత్మికపరంగా గోరింటాకు సౌభాగ్యానికి ప్రతీక అని.. ఆషాడంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా సౌభాగ్యాన్ని పొందిన వారవుతారని జ్యోతిష్యులు అంటున్నారు.

అలంకరణకు:

గోరింటాకును గురించి తెలియని మహిళలే ఉండరు. స్త్రీల అలంకరణ సాధనాల్లో గోరింటాకు ఒకటి. గోరింటాకు ఎన్నో ఔషధగుణాలను కలిగిందని మన పూర్వీకులు దాన్ని



అలంకరణకు ఉపయోగిస్తూవచ్చారు. కొందరు వారి ఇంటి పెరటిలో ఈ చెట్లను పెంచుకుంటారు. పెళ్లికూతుర్ని అలంకరించేందుకు, పండుగ సమయంలో భారతీయులు దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే ప్రస్తుతం ఎవరూ ఎక్కువగా గోరింటాకును ఉపయోగించట్లేదు. రెడీ మెడ్‌గా చేసిన మెహందీనే అందరూ వాడుతున్నారు.

మానసిక ఒత్తిడి మటుమాయం:

గోరింటపువ్వు, ఆకులు, వేర్లు, విత్తనాలు, బెరడు అన్నీ ఔషధగుణాలను కలిగింది. గోరింటాకు పెట్టుకోవడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గిస్తుందని పలు పరిశోధనల్లో రుజువైంది. గోరింటాకులోని ఔషధ ఫలితాలను పలు అంతర్జాతీయ నిపుణులు పరిశోధనలతో కనిపెట్టారు. అయితే కొన్ని సంవత్సరాలకు మునుపే ఆయుర్వేద పరంగా గోరింటాకుని ఉపయోగించి రోగాలను నయం చేశారు. డాక్టర్ ఎమర్సన్ మెహందీ ఆయిల్ శరీరానికి పూసినట్లైతే చర్మంపై ఏర్పడే మంటను తగ్గించి చల్లదనాన్ని ఇస్తుందని కనిపెట్టారు. డాక్టర్ ఎయిన్‌సిలిక్ గోరింటాకు పువ్వులు కుష్టు వ్యాధిని, చర్మ వ్యాధిని నయం చేయవచ్చని కనిపెట్టారు. పైత్యానికి సంబంధించిన వ్యాధిని తగ్గించే గుణం గోరింటాకులో ఉందని డాక్టర్ హెన్రీ పేకర్ తెలిపారు.

కాళ్ళు, చేతుల దురద:


చేతులు, కాళ్ళు మంటలను తగ్గించేందుకు గోరింటాకులో బాగా నీళ్లు పోసి నూరి అందులో నిమ్మరసం కలిపి చేతులు, కాళ్లు, పాదాలవరకు రుద్దితే మంటలు వెంటనే తగ్గిపోతుంది.

గోరుచుట్టు:

మన పూర్వీకులు గోళ్ల చుట్టూ గోరింటాకు నూరి పెట్టుకుంటారు. దీని మూలంగా గోళ్లు అందంగా మారుతాయి. అయితే ప్రస్తుత కాలంలో నెయిల్ పాలిష్ అనే పేరులో పలు రకాలు వచ్చాయి. వీటిలో రసాయనాలు కలువుతారు. వీటి వల్ల ఔషధ ఫలితాలు ఏమి లేదు. అయితే గోరింటాకు ఎక్కువ ఔషద గుణాలను కలిగిఉంది. గోళ్లలో ఏర్పడే వుండ్లు, వుచ్చులు లాంటిని గోరింటాకు నయం చేస్తుంది. లైంగిక వ్యాధుల బారిన పడిన వారు గోరింటాకు ఆరు గ్రాములు, వెల్లుల్లి ఒకటి, మిరియాలు ఐదు కలిపి దంచి తయారు చేసుకున్న మిశ్రమాన్ని ప్రతిరోజు ఉదయాన్నె తిన్నట్లైతే లైంగిక వ్యాధులు తగ్గుతాయట. ఈ సమయంలో ఆహారంలో ఉప్పు తగ్గువగా తిన్నాలి. ఎక్కువ కారం, చింతపండు, తినకూడదు. గోరింటాకుని నీటిలో రాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నె ఉడికించి కషాయంగా చేసి బెణికిన చోట, చిన్న చిన్న గాయాలు ఏర్పడ్డ భాగంలో ఒత్తడం చేస్తే తొందరగా ఉపశమనం కలుగుతుంది.

మంచి నిద్ర కోసం:

గోరింటాకు పువ్వులను తల క్రింద పెట్టి నిద్రపోయినట్లైతే గాఢనిద్ర వస్తుంది. ఇంకా మెదడులో ఏర్పడిన వేడిని తగ్గించి శరీరానికి, మనసుకి ఉత్సాహాన్ని కలిగిస్తుంది. గోరింటారు వేరు, బెరడుని నూరి పాలులో కలిపి తాగే అలవాటు చేసుకుంటే అధిక రక్తస్రవం నయం అవుతుంది. పైత్యాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని క్రమరీతిలో ఉంచేందుకు కూడా గోరింటాకు సహాయపడుతుంది.



ముత్యమంతా పసుపు ముఖమెంతో ఛాయ



పసుపు ఈ మాట వినగానే చాలా తెలిగ్గా తీసివేస్తారు చాలా మంది. ఎందుకంటే ఎప్పుడు ఎదో రకంగా మనం వింటున్న పేరు లాగే ఇంటిలో ప్రతి రోజు వంటలకు వాడుతుంటారు కాబట్టి. కానీ పసుపు ప్రకృతి ప్రసాదించిన మహా దినుసు అనవచ్చు. ఇది మనకు శరీరము పై ఏర్పడిన గాయాలకు, పుండ్లకు పసుపు పూస్తే సూక్ష్మక్రిములు దరిచేరవు సెప్టిక్ అవదు, త్వరగా మానుతుంది అని మాత్రం కొంత మందికి తెలుసు. కాని పసుపు వలన చాలా రకాలైన మేలు జరుగుతుంది.

పసుపు భారదేశంలో ఎప్పటి నుండి ఉంది అంటే దాదాపు ఆరు వేల సంవత్సరాల నుంచి పసుపును ఔషధంగా, సౌందర్య సాధనంగా, వంటలో ముఖ్యమైన దినుసుగా, వస్త్రాలపై అద్దడానికి వాడుతున్నారు. బౌద్ధ శిష్యులు రెండు వేల సంవత్సరాల క్రితమే పసుపుతో అద్దకం వేసిన వస్త్రాలు ధరించారని తెలుస్తోంది. పసుపు అల్లం జాతికి చెందిన దుంప. ఈ దుంప లోపలంతా పసుపు రంగులో ఉండటం వలన దీనికి పసుపు అని పేరు వచ్చిందని చెబుతారు.

పసుపులో విటమినులు, లవణాలతో పాటు శరీరారోగ్యానికి తోడ్పడే ఫైటిన్ ఫాస్ఫరస్ గూడా అధికంగానే ఉంటుంది. పసుపు రేణువులో వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్‌ఫ్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా వుండే, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కలిగి ఉన్న వందలాది పరమాణువులున్నాయి. పసువు దుంపల్లో కర్‌క్యుమిన్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఈ కర్‌క్యుమిన్ అనే పదార్థం వల్లననే పసుపు సహజమైన పసుపు రంగులో ఉంటుంది. ఇప్పటివరకు పసుపులో బంగారు వన్నెలో వుండే కర్‌క్యుమిన్, డిమిథాక్సి కర్‌క్యుమిన్, బిస్‌డిమిథాక్సి కర్‌క్యుమిన్ అనే పదార్థాలపై అత్యంత పరిశోధనలు జరిగాయి. పసుపు దుంపలో కర్‌క్యుమిన్ కేవలం 3 నుంచి 5 శాతమే ఉన్నప్పటికీ శరీర సౌందర్యానికి, శరీర ఆరోగ్యంలో ముఖ్యపాత్ర పోషిస్తోంది.

ఎన్నో వ్యాధులకు మందు : పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్ధము మతిమరుపును అరికడుతుంది. నీళ్ళలో ఒక పసుపు కొమ్ము వేసి రాత్రంతా నానబెట్టి తాగితే...ఈ నీళ్లు కొలెస్టిరాల్‌ను, రక్తపోటును అదువులో ఉంచుతాయి. జామ ఆకులు పసుపుతో కలిపి నూరిన మిశ్రమాన్ని మొఖనికి రాయడం వలన మొటిమలు తగ్గుతాయి.

పసుపు వలన ఉపయోగాలు : నిమ్మరసం, కీరాలను కొద్దిగా పసుపు కలిపి రాస్తున్నట్లయితే ఎండ తీవ్రత వల్ల నల్లబారిన చర్మం తిరిగి కాంతివంతంగా తయారవుతుంది.

.మెత్తటి పసుపు, ఉప్పు బాగా కలిపి, దానినే టూత్ పౌడర్‌గా వాడితే దంతాల నొప్పి, నోటి దుర్వాసన, పిప్పిపళ్లు నివారింపబడతాయి. వేపాకు, పసుపు కలిపి నీళ్లలోవేసి మరిగించి కాళ్లకు చేతులకు రాయడంవల్ల కాళ్ల పగుళ్లు తగ్గుతాయి. రోజూ సాయంత్రం వేపాకు, పసుపు, సాంబ్రాణి, దిరిసెన ఆకులు కలిపి ఇంట్లో ధూపంవేస్తే దోమలనూ, కీటకాలనూ నిరోధించవచ్చు. పసుపు కలిపిన కొత్తిమీర ఆకుల రసాన్ని రోజూ రాత్రి నిద్రపోయేముందు ముఖానికి మాస్క్ మాదిరిగా పటిస్తుంటే మొటిమలు- మచ్చలు నివారించవచ్చు. పొట్టలో, జీర్ణాశయంలో గ్యాస్‌ను తగ్గిస్తుంది. హాని కలిగించే కొన్ని ఆహార పదార్థాల నుంచి జీర్ణాశయాన్ని రక్షిస్తుంది. నీళ్ల విరేచనాలు/ రక్త విరేచనాలకు ఒక కప్పు పెరుగులో 10 గ్రా. లేదా 2 టీ స్పూన్లు పసుపు చేర్చి తింటే తగ్గిపోవచ్చు. మూల వ్యాధి (ఫైల్స్)తో బాధపడేవారు పసుపు, ఆవనూనె, ఉల్లిరసం కలిపిన మిశ్రమాన్ని ఫైల్స్ ఉన్నచోట రాస్తే ఉపశమనం ఉంటుందని మన పూర్వీకుల నమ్మకం. ఆల్కహాల్ ఎక్కువ తాగేప్పుడు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 5 గ్రా. పసుపును ఒక గ్లాసు నీళ్ళలోగాని, మజ్జిగలోగాని కలిపి నెలరోజులపాటు తాగితే లివర్‌కు ప్రమాదం లేకుండా ఉంటుంది. క్యాన్సర్‌ను చంపే గుణం ఒక్క పసుపు లోనే ఎక్కువగా ఉంది. పసుపు శరీరంలోని ఊపిరితిత్తులు, రొమ్ము, గర్భాశయం, నోరు తదితర భాగాలలో కాన్సర్ రాకుండా నివారిస్తుంది. పసుపు శరీరంలో కాన్సర్ దరిచేరలేని పరిస్థితులు కల్పిస్తూ, శరీరంలోని వివిధ కణాలను కాన్సర్ ఎదుర్కొనేట్లు చేస్తుంది. ఎప్పుడైనా కణితి (ట్యూమర్) ఏర్పడితే దాన్ని నిర్మూలించేట్లు చేస్తుంది.పసుపుకు క్యాన్సర్ కణాలను తుదముట్టించే సామర్థ్యం ఉన్నట్లు , పసుపులో ఉండే కర్కుమిన్ అనే రసాయనానికి 24 గంటల్లోపే క్యాన్సర్ కణాలను చంపే శక్తి ఉన్నట్టు పరిశోధకులు తేల్చారు. కర్కుమిన్‌కు గాయాలు నయం చేయడంతోపాటు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పించే శక్తి ఉంది.

మెడపై నలుపును తొలగించండిలా!



మెడ నల్లగా మారడానికి చాలా కారణాలుంటాయి. క్లీన్ చేయకపోవడం, స్క్రబ్ చేయకపోవడం, ఆత్రంతా స్నానం చేయడం వల్ల మెడ శుభ్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల.. అక్కడ డెడ్ స్కిన్ సెల్స్ పేరుకుపోతాయి. దీనివల్ల అది నల్లగా మారుతుంది. ఇలాంటి డార్క్ నెక్‌ని తెల్లగా, మెరిసేలా మార్చుకోవాలని మీరు భావిస్తే.. కొన్ని హోంమేడ్ ప్యాక్ ట్రై చేయండి. కేవలం వారం రోజుల్లో మీ మెడ నలువుదనాన్ని పోగొట్టుకోవచ్చు.

హోమ్‌మేడ్ ప్యాక్‌ని రెగ్యులర్‌గా వారం రోజులు వేసుకోవాలి. ఇందుకు కావాల్సిన పదార్థాలు ఆలివ్ ఆయిల్ 1 టేబుల్ స్పూన్ ఉప్పు 2 టీ స్పూన్లు బేకింగ్ సోడా 1 టేబుల్ స్పూన్ మీ నెక్

వారం రోజుల్లో తెల్లగా మారాలంటే : ఈ ప్యాక్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. ఆలివ్ ఆయిల్, ఉప్పు, బేకింగ్ సోడా అన్ని చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. అలాగే చర్మ సంరక్షణపై శ్రద్ధ వహించాలి. ఆలివ్ ఆయిల్‌లో విటమిన్ ఈ ఉంటుంది. ఇది చర్మానికి పోషణను అందిస్తుంది. ఉప్పు న్యాచురల్ స్కిన్ ఎక్స్ ఫోలియేటింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఇది డెడ్ స్కిన్ సెల్స్‌ని బయటకు పంపి.. చర్మాన్ని స్మూత్‌గా మార్చేస్తుంది. బేకింగ్ సోడా న్యాచురల్ బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని తెల్లగా మార్చడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. **ప్యాక్ తయారు చేసే విధానం:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ.. ఒక గిన్నెలో మిక్స్ చేసుకోవాలి. అన్నింటినీ బాగా కలిపి.. పేస్ట్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని నల్లగా మారిన మెడకు పట్టించాలి. కొన్ని నిమిషాల పాటు బాగా మసాజ్ చేయాలి. 15 నిమిషాలు ఆరిన తర్వాత.. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.





సి.కళ్యాణ్ నిర్మాణంలో బాలయ్య-వినాయక్‌ల చిత్రం





నందమూరి బాలకృష్ణతో 'జై సింహా', వి.వి.వినాయక్‌తో 'ఇంటిలిజెంట్' సినిమాలు నిర్మించిన ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్.. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ భారీ చిత్రం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

మే చివరివారంలో ఈ చిత్రం మొదలు కానుంది. బాలకృష్ణ నటిస్తూ నిర్మిస్తున్న 'ఎన్టీఆర్ బయోపిక్' మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానుండడం తెలిసిందే.

అయితే ఎన్టీఆర్ బయోపిక్ కంటే ముందు వినాయక్ దర్శకత్వంలో బాలయ్యతో సి.కళ్యాణ్ నిర్మించే సినిమానే విడుదల కానుందని సమాచారం.

వి.వి.వినాయక్-బాలకృష్ణ కాంబినేషన్‌లో ఇంతకు ముందు 'చెన్నకేశవరెడ్డి' చిత్రం రూపొంది మంచి విజయం సాధించింది. మళ్లీ దాదాపు ఒకటిన్నర దశాబ్దం తర్వాత వీరిద్దరి కలయికలో రానున్న సినిమాను.. బాలయ్యతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన సి.కళ్యాణ్ నిర్మిస్తుండడం విశేషం!!

భాగ్యశ్రీ-లిజీ ప్రత్యేకాకర్షణలుగా





తమ కుమార్తె శివానీ తొలి చిత్రం పలు రకాలుగా ప్రత్యేకంగా ఉండేలా జీవిత-రాజశేఖర్ దంపతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

హిందీలో ఘన విజయం సాధించిన '2 స్టేట్స్' చిత్రం తెలుగు రీమేక్ శివానీ లాంచింగ్ ఫిలింగా ఎంపిక చేసుకొన్న ఈ జంట.. ఈ చిత్రంలో నిన్నటి మేటి హీరోయిన్లను క్యారెక్టర్ రోల్స్ కోసం ఎంపిక చేసేలా శ్రద్ధ తీసుకోవడం అందరి దృష్టినీ విశేషంగా ఆకట్టుకుంటోంది.

మలయాళంలో ఒక ఊపు ఊపి.. తెలుగులోనూ పలు చిత్రాల్లో నటించి, ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్‌ను పెళ్లి చేసుకున్నాక, సినిమాలకు స్వస్తి పలికిన లిజీ '2 స్టేట్స్' చిత్రంతో రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల ఈమె కొద్ది కాలం క్రితం ప్రియదర్శన్ నుంచి విడాకులు తీసుకున్నారు. లిజి కుమార్తె కళ్యాణి 'హలో' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం కావడం తెలిసిందే.

ఇక '2 స్టేట్స్' చిత్రంలో మరో ముఖ్యపాత్ర పోషిస్తున్న భాగ్యశ్రీ గురించి కూడా అందరికీ తెలిసిందే. సల్మాన్ ఖాన్ సరసన భాగ్యశ్రీ నటించిన 'మైనే ప్యార్ కియా' అప్పట్లో బాక్సాఫీస్ రికార్డులు తిరగరాసింది. 'ప్రేమ పావురాలు' పేరుతో ఈ చిత్రం తెలుగులోనూ అనూహ్య రీతిలో అసాధారణ విజయం సాధించింది. అయితే, ఆ సినిమా అనంతరం వెంటనే పెళ్లి చేసుకున్న భాగ్యశ్రీ.. తన భర్తను హీరోగా పెట్టి తీసే సినిమాల్లో మాత్రమే నటిస్తానని కండిషన్ పెట్టడంతో ఆమె కెరీర్ అంతంతమాత్రం అయిపోయింది.

అయితే అప్పటికీ, ఆమె కండిషన్ మేరకు ఆమె భర్తను హీరోగా, భాగ్యశ్రీని హీరోయిన్‌గా రెండు మూడు సినిమాలు తీసారు. అయితే అవేవీ విజయం సాధించకపోవడం, తన భర్తతో తప్ప వేరే హీరోలకు జోడీగా నటించను అంటూ భాగ్యశ్రీ భీష్మించుకుని ఉండిపోవడంతో.. ఆ తర్వాత నుంచి చెల్లెలి పాత్రలకు పరిమితమైపోయింది. అందులో భాగంగానే తెలుగులో ఒకటి రెండు సినిమాలు చేసింది.

అయితే ఇక్కడ గమనార్హమైన విషయం ఏమిటంటే.. లిజి, భాగ్యశ్రీ.. ఇద్దరూ రాజశేఖర్‌తో కలిసి నటించి ఉండడం. రాజశేఖర్‌తో లిజి 'మగాడు' సినిమా చేయగా, 'ఓంకారం' సినిమాలో రాజశేఖర్‌కి చెల్లెలిగా భాగ్యశ్రీ నటించింది. ఇది కాకుండా తెలుగులో భాగ్యశ్రీ నటించిన మరో చిత్రం.. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ ప్లే చేసిన 'రాణా'!!

ఊహించినదానికన్నా మిన్నగా



నీది నాది ఒకే కథ' చిత్రం తాము ఊహించినదానికన్నా మంచి విజయం సాధిస్తున్నదని థ్యాంక్స్ మీట్‌లో చిత్ర బృందం పేర్కొంది. యూనిట్ సభ్యులతోపాటు రాజ్ కందుకూరి, బెక్కం వేణుగోపాల్, తమ్మారెడ్డి, పవన్ సాదినేని, జి.నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీ భూపాల, వి.ఎన్.ఆదిత్య తదితర చిత్ర ప్రముఖులు పాల్గొని దర్శకుడు వేణు ఊడుగుల, హీరో శ్రీవిష్ణు, నిర్మాతల్లో ఒకరైన నారా రోహిత్‌ని అభినందించారు. ఇంత మంచి సినిమా నిర్మాణంలో భాగస్వామినయినందకు గర్వంగా ఉందని నారా రోహిత్ అన్నారు.

విరచిస్తా నేడే నవశకం నినదిస్తా నిత్యం జనహితం



సూపర్‌స్టార్ మహేష్, సూపర్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న భారీ చిత్రం 'భరత్ అనే నేను'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా, ఈ చిత్రంలోని మొదటి పాటను ఆదివారం ఉదయం 10 గంటలకు విడుదల చేశారు.

'విరచిస్తా నేడే నవశకం.. నినదిస్తా నిత్యం జనహితం.. నలుపెరుగని సేవే అభిమతం.. కష్టం ఏదైనా సమ్మతం,..భరత్ అనే నేను.. హామీ ఇస్తున్నాను.. బాధ్యుడ్నై ఉంటాను.. ఆఫ్ ద పీపుల్, బై ద పీపుల్, ఫర్ ద పీపుల్ ప్రతినిధిగా.. దిస్ ఈజ్ మి' అంటూ రామజోగయ్య శాస్త్రి రాసిన అద్భుతమైన సాహిత్యానికి దేవిశ్రీప్రసాద్ వీనుల విందైన సంగీతం తోడైంది. సంగీతం, సాహిత్యం సమపాళ్ళలో కుదిరిన ఈ పాటను డేవిడ్ సైమన్ అంతే అద్భుతంగా ఆలపించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్, విజన్ ఆఫ్ భరత్ టీజర్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. తాజాగా విడుదలైన మొదటి పాటతో సినిమాపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఉన్న అంచనాలు రెట్టింపు అయ్యాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా 'భరత్ అనే నేను' చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

సత్తారు సినిమా స్టార్టవ్వనుంది



ప్రస్తుతం త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో 'హలో గురు ప్రేమ కోసం' సినిమా చేస్తున్న హీరో రామ్.. దానితోపాటు మరో సినిమా కూడా చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

'గరుడ వేగ'తో తన సత్తా చాటుకున్న ప్రవీణ్ సత్తారు ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. రామ్ సరసన మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని నిర్మించేంది ఎవరన్నది మరి కొద్ది రోజుల్లో క్లారిటీ రానుంది!!

శ్రీవిష్ణు-ధనుష్‌లది ఒకే కథ



వేణు ఊడుగులను దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీవిష్ణు హీరోగా రూపొంది ఈ శుక్రవారం విడుదలైన 'నీది నాది ఒకే కథ' చిత్రం విమర్శకుల ప్రశంసలతోపాటు ఉత్తమాభిరుచి గల ప్రేక్షకుల ప్రశంసలు కూడా దండిగా పొందుతోంది. తాజా సమాచారం మేరకు ఈ చిత్రానికి లభిస్తున్న స్పందన తమిళనాడుకు కూడా పాకింది. ప్రముఖ నిర్మాత కలైపులి యస్.థాను ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని, తమిళంలో ధనుష్ నటించే అవకాశం ఉందని తెలుస్తోంది.కాగా.. వేణు ఊడుగుల దర్శకత్వంలో నటించేందుకు పలువురు యువ కథానాయకులు ఆసక్తి చూపిస్తుండడంతో పలు అగ్ర నిర్మాణ సంస్థలు వేణు ఊడుగులకు అడ్వాన్సులిచ్చి లాక్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారమందుతోంది!!

వెంకటేష్ అండ్ వరుణ్ తేజ్‌ల ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్





విభిన్నమైన సినిమాలు, పాత్రలు చేస్తూ కొత్తదనానికి పెద్ద పీట వేసే స్టార్ హీరో విక్టరీ వెకంటేశ్... ఫిదా, తొలి ప్రేమ చిత్రాలతో వరుస విజయాలను సాధించిన యువ కథానాయకుడు వరుణ్ తేజ్ కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్ రూపొందనుంది. ఎన్నో విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై హిట్ చిత్రాల నిర్మాత దిల్ రాజు నిర్మాణ సారథ్యంలో రూపొందనున్న ఈ సినిమాను యంగ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించనున్నారు. 'పటాస్, సుప్రీమ్, రాజా ది గ్రేట్' హ్యాట్రిక్ విజయాల తర్వాత అనిల్ రావిపూడి డైరెక్ట్ చేయనున్న ఈ సినిమాకు 'ఎఫ్ 2' టైటిల్‌ను ఖరారు చేశారు. 'ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్' ఉపశీర్షిక. మంచి మెసేజ్ తోపాటు ఔట్ అండ్ ఔట్ కమర్షియల్ సినిమాలను తెరకెక్కించడంలో మంచి పట్టు ఉన్న అనిల్ రావిపూడి 'ఎఫ్ 2' సినిమాను కూడా పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కించనున్నారు. జూలై నుండి సినిమా ప్రారంభమవుతుంది. ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ వివరాలను తెలియజేస్తామని యూనిట్ సభ్యులు తెలిపారు!!


మే 24 న రానున్న నేల టికెట్



ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై కళ్యాణ్‌కృష్ణ దర్శకత్వంలో రవితేజ హీరోగా రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న "నేల టిక్కెట్టు' మే 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

మరో మూడు పాటలతోపాటు కొంత టాకీ పార్ట్ పెండింగ్ ఉంది. రవితేజ సరసన మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, బ్రహ్మానందం, జయప్రకాశ్, రఘుబాబు, సుబ్బరాజు, ఆలి, పోసాని, అన్నపూర్ణమ్మ, ప్రియదర్శి, ప్రభాస్ శ్రీను, పృథ్వీ, సురేఖావాణి, ప్రవీణ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఫిదా ఫేం శక్తికాంత్ కార్తీక్ సంగీతం, ఛోటా కే ప్రసాద్ కూర్పు, బ్రహ్మ కడలి కళ, ముఖేష్ ఛాయాగ్రహణం సమకూరుస్తున్నారు.

షాదీ సన్నాహాల్లో సోనమ్



గత రెండేళ్లుగా సహజీవనం చేస్తున్న ఆనంద్ అహుజాతో.. ప్రముఖ బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కుమార్తె సోనమ్ కపూర్ పెళ్లి జరగనుంది. నిజానికి ఇందుకు సంబంధించిన వార్త ఇంతకుముందే వెలువడాల్సి ఉన్నప్పటికీ.. శ్రీదేవి ఆకస్మిక మృతి వల్ల వాయిదా వేయాల్సి వచ్చింది.

శ్రీదేవి అంత్యక్రియల్లో సోనమ్ కపూర్ వెన్నంటే ఉన్నాడు ఆనంద్ అహుజా. లండన్, దిల్లీ కేంద్రాలుగా పలు వ్యాపారాలు చేస్తుండే ఆనంద్ అహుజా-సోనమ్ కపూర్ గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఏడాది క్రితమే, వీరి ప్రేమకు ఇరు కుటుంబాల నుంచి ఆమోద ముద్ర కూడా లభించింది. అయితే ఇప్పుడిప్పుడే కెరీర్ రైజ్ అవుతున్న తరుణంలో పెళ్లి చేసుకోవడం మంచిది కాదని చెప్పడంలో ఇన్నాళ్లూ వాయిదా వేసుకొన్న ఈ జంట ఇక ఆగలేమంటూ ఒక్కటైపోనున్నారు.

తన కుమార్తె పెళ్లి వేడుకను జెనీవాలోనూ, వివాహ విందును ముంబైలోనూ అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అనిల్ కపూర్ సన్నాహాలు చేస్తున్నారు. అమితాబ్ తర్వాత బాలీవుడ్ సూపర్‌స్టార్ అనిపించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి, ఇంచుమించుగా ఆ స్థానం చేరుకున్న అనిల్ కపూర్ గత కొంతకాలంగా క్యారక్టర్ రోల్స్ చేస్తుండడం తెలిసిందే!!




బీజేపీకి వోటు వేసిన బీఎస్పీ ఎమ్మెల్యే: సస్పెండ్ చేసిన మాయావతి

లక్నో : రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి వోటు వేసిన బీఎస్పీ ఎమ్మెల్యే అనిల్ సింగ్‌పై ఆ పార్టీ చీఫ్ మాయావతి సస్పెన్షన్ వేటు వేశారు. పదో సీటును బీజేపీకి కోల్పోవడంపై మాయావతి మాట్లాడుతూ, బీఎస్పీ అభ్యర్థికి అఖిలేష్ యాదవ్ తొలి ప్రాధాన్యం ఇచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. ఎస్పీ చీఫ్ రాజకీయ అపరిపక్వత కారణంగానే ఇలా జరిగిందన్నారు. 'నేను కనుక అఖిలేశ్ యాదవ్ స్థానంలో ఉండి ఉంటే మా అభ్యర్థి కంటే ముందు అతడి అభ్యర్థికే తొలి ప్రాధాన్యం ఇచ్చి ఉండేదానిని' అని మాయావతి చెప్పారు. రాజ్యసభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఓడిపోయినంత మాత్రాన ఎస్పీ- బీఎస్పీ బంధానికి వచ్చిన ముప్పేమీ లేదని తేల్చి చెప్పారు. తమ అభ్యర్థి ఓటమికి అఖిలేశ్‌ను నిందించబోవడం లేదన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొత్తం 10 రాజ్యసభ స్థానాల్లో బీజేపీ బలాన్ని బట్టి ఆ పార్టీ 8 స్థానాలు, ఎస్పీ ఒకటి (జయా బచ్చన్) గెలుచుకోవడం ఖాయమని తేలిపోగా పదో స్థానంపై సందిగ్ధత నెలకొంది. అయితే ఎస్పీ, బీఎస్పీ ఓ అంగీకారానికి రావడంతో పదో స్థానానికి బీఎస్పీ రంగంలోకి దిగింది. భీమ్‌రావ్ అంబేద్కర్‌ను బరిలో నిలిపింది. తొమ్మిదో స్థానానికి కూడా అభ్యర్థిని నిలబెట్టింది. బీఎస్పీ ఎమ్మెల్యే అనిల్ సింగ్ క్రాస్ వోటింగ్‌కు పాల్పడి బీజేపీకి వోటు వేయడంతో భీమ్‌రావ్ పరాజయం పాలయ్యారు.

రెండు చోట్ల ఓటమి గురించే మాట్లాడుతున్నారు

- మా క్లీన్ స్వీప్ గురించి ఎవరూ మాట్లాడడం లేదు
- త్రిపురలో క్లీన్ స్వీప్ చేశాం: అమిత్ షా అసహనం
- సభను సాగనివ్వడం వారికి ఇష్టం లేదు
- అవిశ్వాస తీర్మానంపై స్పందించిన అమిత్ షా
- అవిశ్వాసంపై చర్చించాలని నిర్ణయానికి వచ్చిన బీజేపీ



న్యూఢిల్లీ : భారత సైన్యాన్ని ఉద్దేశిస్తూ బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ నుంచి వచ్చే ప్రతి బుల్లెట్‌కు బాంబుతో సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. టెర్రరిజాన్ని అరికట్టడానికి సరిహద్దుల్లో చొరబాట్లను నివారించడానికి ఇది ఒక్కటే పరిష్కార మార్గమని చెప్పారు. ఓ టీవీ చానల్‌తో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బుల్లెట్లు, బాంబుల మధ్య శాంతి చర్చలు నిర్వహించలేమని స్పష్టం చేశారు. సర్జికల్ స్ట్రైక్స్ జరిగిన తరువాత కూడా భారత్‌లోకి టెర్రరిస్టుల చొరబాట్లు ఎందుకు తగ్గలేదనే ప్రశ్నకు అమిత్ షా ఈ విధంగా స్పందించారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించబోతోందని షా అన్నారు. గోరఖ్‌పూర్, ఫూల్పూర్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమిపాలు కావడానికి కారణాలను అన్వేషించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. సాధారణంగా స్థానిక సమస్యల ఆధారంగానే ఉప ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు. ప్రతి స్థానిక ఎన్నికకు ఓ విభిన్నమైన నేపథ్యం ఉంటుందని చెప్పారు. సాధారణ ఎన్నికల్లో అయితే పెద్ద పెద్ద నేతలు, పెద్ద సమస్యలే కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని చెప్పారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆపరేషన్ 2019ని తాము చేపట్టామని తెలిపారు. మోడీ నాయకత్వంలో తాము ఘన విజయం సాధించబోతున్నామని షా చెప్పారు. గత నాలుగు సంవత్సరాల మోడీ పాలన పట్ల అన్ని రాష్ట్రాలు సంతోషంగా ఉన్నాయని, అభివృద్ధి బాటలో సాగుతున్నామని భావిస్తున్నాయని తెలిపారు. కాగా, గోరఖ్‌పూర్, ఫూల్పూర్‌లలో బీజేపీ ఓటమి గురించే అందరూ మాట్లాడుతున్నారని, త్రిపురలో తాము క్లీన్ స్వీప్ చేసిన విషయం గురించి ఎవరూ మాట్లాడడం లేదని అమిత్ షా అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్న విషయం తెలిసిందే. గువాహటిలో తాజాగా నిర్వహించిన బీజేపీ బూత్ యూనిట్ సమావేశంలో ఈ విషయంపై స్పందించిన బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా మాట్లాడుతూ, అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడానికి తమకు తగినంత మెజారిటీ ఉందని చెప్పారు. ఉభయ సభలను ప్రతిపక్షాలు స్తంభింపజేయడం సరి కాదని, ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రతి అంశంపైనా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ సభను సాగనివ్వడం లేదని చెప్పుకొచ్చారు. కాగా, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈశాన్య రాష్ట్రాల్లోని 25 ఎంపీ స్థానాలకు గాను 21 స్థానాలకు పైగా కైవసం చేసుకోవాలని అమిత్ షా తమ తన పార్టీ నేతలతో పిలుపు ఇచ్చారు. ఇదే తాను 2019 ఎన్నికల కోసం తమ నేతలు,



కార్యకర్తలకు ఇస్తున్న లక్ష్యమని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌ను కేంద్రం అడుగడుగునా మోసం చేస్తోందని ఆరోపిస్తూ టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవాలని మోడీ ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అవిశ్వాసానికి భయపడుతున్న ప్రభుత్వం అన్నా డీఎంకే, టీఆర్ఎస్ పార్టీలతో కలసి వెళ్లడమే సరైనదని బీజేపీ కార్యాలయంలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయానికి వచ్చారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై పలువురు ఎంపీలు ఆందోళన వ్యక్తం చేయడంతో అధిష్ఠానం ఈ నిర్ణయానికి వచ్చింది. చర్చకు సిద్ధం కావాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడంతో మంగళవారం అవిశ్వాసంపై చర్చ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శనివారం అసోంలోని గువాహటిలో ఓ ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా మాట్లాడుతూ, పార్లమెంటులో అవిశ్వాసం తీసుకురావాల్సిందిగా సవాలు విసరడం అందులో భాగమేనని చెబుతున్నారు. అలాగే ఈ సమావేశాల్లో ఆందోళన చేస్తున్న టీఆర్ఎస్, అన్నా డీఎంకేలకు నిర్దిష్ట హామీ కూడా ఇవ్వనున్నట్టు చెబుతున్నారు.

తెలుగు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు



న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్టు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఏపీకి పూర్తి స్థాయి గవర్నర్‌ను నియమించే యోచనలో ఉంది. ప్రస్తుతం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న కిరణ్ బేడీని ఏపీకి పంపాలనే యోచనలో కేంద్రం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ గవర్నర్‌గా మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ సివిఎస్‌కె శర్మ పేరు కూడా కేంద్రం ప్రతిపాదనలో ఉన్నట్టు తెలుస్తోంది. పార్లమెంటు సమావేశాలు పూర్తయిన వెంటనే ఏపీ, తెలంగాణలకు వేర్వేరుగా కొత్త గవర్నర్లను నియమించనుంది. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాలకు ఇఎస్ఎల్ నరసింహన్ ఉమ్మడి గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఏపీకి కొత్త గవర్నర్‌ను నియమించాలని ఇప్పటికే ఏపీ బీజేపీ నేతలు కేంద్రాన్ని కోరిన విషయం తెలిసిందే. ఇదే విషయంపై జనవరి 11న కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఏపీ బీజేపీ అధ్యక్షుడు హరిబాబు లేఖ రాశారు. హైదరాబాద్ నుంచి నరసింహన్ పని చేస్తుండడంతో ఏపీకి ఆయన తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే అసంతృప్తితో ఏపీ ప్రజలు ఉన్నారని, ఏపీకి ప్రత్యేక గవర్నర్ ఉంటే బాగుంటుందనే విషయాన్ని ఆయన లేఖలో పేర్కొన్నారు. మరో పక్క, ఎన్డీయేకు టీడీపీ గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో, ఏపీ గవర్నర్‌గా కిరణ్ బేడీనే సరైన చాయిస్ అని బీజేపీ అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం. ఏపీలో రాజ్ భవన్ లేకపోయినప్పటికీ గవర్నర్‌కు తాత్కాలికంగా సౌకర్యాలు కల్పించవచ్చని బీజేపీ నేతలు తమ హైకమాండ్‌కు సూచించినట్టు తెలుస్తోంది.

'రాహుల్ మాటలు నమ్మవద్దు'



న్యూఢిల్లీ : నమో యాప్‌లో డేటా ఉల్లంఘనలపై మోడీసర్కార్‌ను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. 'మీ డేటాను అమెరికాలోని ప్రైవేట్ కంపెనీకి ప్రధాని నరేంద్ర మోడీ అప్పగిస్తారని మీరు అనుకుంటు న్నారా? ఇలాంటి అవాస్తవ కథనాలను విశ్వసించకండి' అని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయ మంత్రి కేజే అల్ఫో న్స్ అన్నారు. ఆధార్‌లో ప్రజలు పేరు, చిరునామాలే ఇస్తారని, యూఐడీఏఐ వద్ద ఉండే బయోమెట్రిక్ డేటా బహిర్గతం కాదని తాను ప్రజలకు హామీ ఇస్తానని ఆయన తెలిపారు. అయితే ఆధార్ సమాచారాన్ని ఉపయోగించుకునేందుకు ప్రభుత్వ ఏజెన్సీలకు తాము అనుమతిస్తామని స్పష్టం చేశారు. కాగా, కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ నమో యాప్ డేటా ఉల్లంఘనలకు పాల్పడుతోందని ట్వీట్ చేశారు. అమెరికన్ కంపెనీలకు యూజర్ల సమాచారాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అమ్ముకుంటున్నారని ఫ్రెంచ్ హ్యాకర్ ప్రకటనల ఆధారంగా రాహుల్ ప్రధానిని టార్గెట్ చేస్తూ ట్వీట్ల దాడి సాగించారు. కీలకమైన ఈ వ్యవహారాన్ని ఎత్తిచూపడంలో మీడియా అలసత్వం ప్రదర్శిస్తోందని కూడా రాహుల్ ఆరో పించారు.

నేను బొద్దింకనైనా అయి ఉంటే బాగుండేది

దైవ దర్శనం కలిగేది: ఏసుదాస్ ఆవేదన

గురువాయూర్ మందిరంలోకి అనుమతి నిరాకరణ



ఎర్నాకుళం : తాను కనీసం బొద్దింకనైనా అయి ఉంటే ఎంతో బాగుండేదని ప్రముఖ గాయకుడు కేజే ఏసుదాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పురుగులకు ఉన్న అదృష్టం కూడా తనకు లేకుండా పోయిందన్నారు. ఎర్నాకుళంలోని త్రిపునితురలో తన తండ్రి అగస్టిన్ జోసెఫ్ పేరిట ఏర్పాటు చేసిన సంస్థ తరపున అవార్డులు బహూకరణ కార్యక్రమంలో ఏసుదాస్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీకృష్ణుడంటే ఎంతో ఇష్టం ఉన్న ఏసుదాస్‌కు ఇప్పటి వరకు గురువాయూర్‌లో కొలువై ఉన్న తన ఇష్ట దైవాన్ని దర్శించుకోలేకపోయారు. అన్య మతస్థులకు ఇక్కడ ప్రవేశం లేకపోవడమే కారణం. ఆలయంలోకి వెళ్లాలని పలు మార్లు ప్రయత్నించిన ఏసుదాస్ విఫలమయ్యారు. దీనితో దేవాలయం బయటే నిలబడి పలు మార్లు శ్రీకృష్ణుడిపై భక్తి పాటలు పాడారు. తాజాగా ఏసుదాస్ మాట్లాడుతూ, తాను బొద్దింకను కానీ, మరే క్రిమికీటకాన్నో అయి ఉంటే ఈపాటికే గురువాయూర్ మందిరంలోకి ప్రవేశించి స్వామి వారిని దర్శించుకుని ఉండేవాడినని అన్నారు. ఆ పాటి అదృష్టం కూడా తనకు లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి ఏసుదాస్ రోమన్ కేథలిక్ కుటుంబంలో పుట్టినప్పటికీ హైందవ సంప్రదాయాలనే అనుసరిస్తారు. గత ఏడాది తిరువనంతపురంలోని పద్మనాభ స్వామి ఆలయంలో ప్రార్థనకు అనుమతి కోరడంతో ఆలయ కమిటీ అనుమతులు మంజూరు చేసింది. విజయ దశమి సందర్భంగా ఆలయ ప్రవేశానికి అనుమతి ఇచ్చినప్పటికీ ఆయన వెళ్లలేదు. ఈ విషయంలో తాను తొందర పడదలచుకోలేదని, దేవుడు పిలిచినప్పుడే వెళతానని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏసుదాసుకు మలప్పురంలోని కదంపుళా దేవి దర్శనానికి అనుమతి లభించలేదు.

అమ్మవారి కోసం కళ్లు దానం చేసిన బాలిక

చికిత్స కోసం ఆసుపత్రికి తరలింపు

ఇలా చేయడం మూర్ఖత్వమని ఆలయ అర్చకుడి వెల్లడి

పాట్నా : బీహార్‌లోని దర్భాంగ జిల్లాలో ఆదివారం ఉదయం ఓ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, దుర్గా మాత భక్తురాలైన ఓ బాలిక తన రెండు కళ్లను పెకలించి అమ్మవారికి దానం చేసింది. దర్భాంగ జిల్లా బహేరీ బ్లాక్ సిరువా గ్రామంలోని దుర్గామాత ఆలయంలో చైత్ర నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన కోమల్ కుమారి రోజూ గుడికి వచ్చి పూజలు చేస్తోంది. ఏడో రోజైన ఆదివారం అమ్మవారికి పూజలు జరుగుతున్న సమయంలో ఆమె తన రెండు కళ్లను బలవంతంగా పెకలించుకుని దేవతకు అర్పించే ప్రయత్నం చేసింది. బాలిక కళ్ల నుంచి రక్తం ధారలా కారిపోతుండడంతో అక్కడ ఉన్న వారు అప్రమత్తమై ఆమెను హుటాహుటిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. దుర్గా మాత తన కలలోకి వచ్చి తన శరీరంలోని ఏదో ఒక అవయవాన్ని అర్పించమని తనను కోరేదని కోమలి తన మిత్రులతో చెప్పుకునేదట. అందుకే ఆమె ఇలా చేసి ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ ఘటనపై ఆలయ అర్చకుడు భవ్‌నాథ్ ఝూ స్పందిస్తూ, నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి ఆదివారం కంటి ఆకారంలో ఉండే బెల్ పండ్ల గింజలను సమర్పిస్తామని చెప్పారు. అయితే, మూర్ఖత్వంతో కోమల్ ఇలా తన రెండు కళ్లను పెకిలించుకుందని, ఏ దేవతా ఇలా కోరదని ఆయన అన్నారు.

రాజ్యసభ సభ్యుల్లో 90 శాతం కోటీశ్వరులే

- 229 మంది సిట్టింగ్ రాజ్యసభ సభ్యుల్లో ఒక్కో ఎంపీ సరాసరి ఆస్తి రూ. 55 కోట్లు
- రూ. 4078.41 కోట్లతో అగ్ర స్థానంలో జేడీయూ ఎంపీ మహేంద్ర ప్రసాద్
- రెండో స్థానంలో జయా బచ్చన్ (రూ. 1001.64 కోట్లు), మూడో స్థానంలో రవీంద్ర కిశోర్ (రూ. 857.11 కోట్లు)



న్యూఢిల్లీ : రాజకీయ నాయకుల ఆస్తులు అమాంతం పెరిగిపోతున్నాయనడానికి అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తాజాగా విడుదల చేసిన నివేదిక ఓ నిదర్శనం. దాదాపుగా 90 శాతం మంది రాజ్యసభ సభ్యులు కోటీశ్వరులేనని, ఒక్కో రాజ్యసభ సభ్యుడి సగటు ఆస్తి రూ. 55 కోట్లు అని ఏడీఆర్ తాజాగా తెలిపింది. మొత్తం 233 మంది సిట్టింగ్ రాజ్యసభ సభ్యుల్లో 229 మంది స్వయంగా దాఖలు చేసిన అఫిడవిట్‌ల ఆధారంగా ఈ డేటాను రూపొందించినట్లు ఏడీఆర్ వెల్లడించింది. 229 మంది సిట్టింగ్ ఎంపీల్లో 201 మంది (88 శాతం) కోటీశ్వరులేనని, ఒక్కో రాజ్యసభ సభ్యుని సరాసరి ఆస్తి రూ. 55.62 కోట్లు అని నివేదిక తెలిపింది. ఎంపీల జాబితాలో మహేంద్ర ప్రసాద్ (జనతా దళ్-యునైటెడ్) అత్యధికంగా రూ. 4078.41 కోట్ల ఆస్తి కలిగి ఉన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ, నటి జయా బచ్చన్ రూ. 1001.64 కోట్లతో రెండో స్థానంలోనూ, బీజేపీకి చెందిన రవీంద్ర కిశోర్ సిన్హా రూ. 857.11 కోట్లతో మూడో స్థానంలోనూ ఉన్నారు. పార్టీల వారీగా చూస్తే, 64 మంది బీజేపీ ఎంపీల్లో ఒక్కో ఎంపీ సరాసరి ఆస్తి విలువ రూ. 27.80 కోట్లుగా ఉంది.

50 మంది కాంగ్రెస్ ఎంపీల విషయానికి వస్తే ఒక్కో ఎంపీ సరాసరి ఆస్తి రూ. 40.98 కోట్లు. 14 మంది ఎంపీలు ఉన్న సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఒక్కో ఎంపీ సరాసరి ఆస్తి విలువ రూ. 92.68 కోట్లు. కాగా, 229 మంది రాజ్యసభ సభ్యుల్లో 51 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. సుమారు 20 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. మరో వైపు 154 మంది ఎంపీలు పలు రుణ వితరణ సంస్థలకు బాకీ పడి ఉన్నారు. వారిలో సంజయ్ దత్తాత్రేయ కఖడే అత్యధికంగా రూ. 304.60 కోట్లతో అగ్ర స్థానంలో ఉన్నారు.

12 ఎక్స్‌ప్రెస్ హైవేలను తీసుకువస్తున్నాం: గడ్కరీ



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 12 ఎక్స్‌ప్రెస్ హైవేలను, 2 లక్షల కిలో మీటర్ల మేర జాతీయ రహదారులను నిర్మించనున్నట్టు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల సాయం కూడా తీసుకోనున్నట్టు మంత్రి తెలిపారు.

సీఐఐ నిర్వహించిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ప్రతి రోజు 28 కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం జరిగినట్టు చెప్పారు. రానున్న ఆర్థిక సంవత్సరం (2018-19)లో రోజూ 40 కిలో మీటర్ల మేర రహదారుల నిర్మాణం చేయాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు.

రోడ్లు, పోర్టులు, షిప్పింగ్, నదీ మార్గాలకు సంబంధించి రూ. 8.5 లక్షల కోట్ల ప్రాజెక్టులపై ఒప్పందాలు జరిగినట్టు చెప్పారు. కాలుష్యంపై స్పందిస్తూ ఆటోమొబైల్ కంపెనీలు విద్యుత్, ఎథనాల్, మెథనాల్ తరహా పర్యావరణ అనుకూల ఇంధనాలతో నడిచే వాహనాలను తయారు చేయాలని గడ్కరీ కోరారు.

చంద్రబాబు పోరాటాన్ని మెచ్చుకుంటూ మమతా బెనర్జీ ట్వీట్



కోలకతా : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై పోరాడే క్రమంలో ఎన్డీఏ సర్కార్ ప్రజలను మభ్యపెడుతున్న తీరుపై విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించి చంద్రబాబు నాయుడిని అభినందించారు. అసత్యాలు ప్రచారం చేసే నాయకులు చాలా మంది ఉన్నారని, అది వారికి అలవాటుగా మారిందని అన్నారు. రాష్ట్రాలకు నిధులిస్తూ సహకరిస్తున్నట్లు చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారని, కేంద్ర సర్కార్ ఇలా చేయడం నకిలీ సమాఖ్య విధానానికి నిదర్శనమని ఆమె అన్నారు.



24 గంటల్లో ఆరు ఎన్‌కౌంటర్లు



లక్నో : యోగి అదిత్యనాథ్ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేరస్థుల ఏరివేత లో కొత్త చరిత్రను లిఖిస్తున్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా నేరస్థులలను అంతమొందించడానికి యోగి పోలీసు లకు విస్తృత అధికారాలు కల్పించారు. యోగీ ప్రభుత్వ హయాంలో జరుగు తున్న ఎన్‌కౌంటర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నా ఆయన ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. లొంగిపోవడమో, ఎన్‌కౌంటర్‌కు గురి కావడమో తేల్చు కోవాలని నేరస్థులకు స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు. తాజాగా యూపీలో 24 గంటల వ్యవధిలో జరిగిన ఆరు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు క్రిమినల్స్ మృతి చెందగా, పలువురికి బుల్లెట్ గాయాలయ్యాయి. ఈ ఎన్‌కౌంటర్లలో పలువురు పోలీసులు కూడా గాయపడ్డారు. ఈ సందర్భంగా మొత్తం 182 మంది నేర స్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నోయిడా, ఘజియాబాద్, సహ రాన్‌పూర్, ముజఫర్‌నగర్‌లలోని పలు ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్లు జరిగినట్టు తెలుస్తోంది. వీరిలో చాలా మందిపై యూపీ ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు ఉన్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు పోలీసుల ఎన్‌కౌంటర్లలో 12 మంది క్రిమినల్స్ మరణించారు.

చైనాకు భారత్ వార్నింగ్



న్యూఢిల్లీ : డొక్లాంలో ఎలాంటి పరి స్థితులను ఎదుర్కొవడానికైనా భారత్ సిద్ధంగా ఉందని రక్షణ శాఖ మంత్రి ని ర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శత్రు వులతో పోరాడడానికి చైనా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో డొక్లాం సమస్యపై నిర్మల ఘాటు వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. శనివారం భారత రాయబారి గౌతమ్ బంబావాలే మాట్లాడుతూ, భారత సరిహద్దులో స్టేటస్ కోను చైనా ఉల్లంఘిస్తే మళ్లీ డొక్లాం వంటి ఘటన పునరావృతమవుతుందని అన్నారు. మునుపెన్నడూ చూడని ఘటనలను సైతం సరిహద్దులో భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. గత నెలలో రక్షణ శాఖ మంత్రి చైనా డొక్లాంలో హెలికాప్టర్లు, సెంట్రీ పోస్టులు, ట్రెంచెస్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తోందని పార్లమెంట్‌లో పేర్కొన్నారు. గత ఏడాది జూన్ 16 నుంచి ఆగష్టు 18ల వరకూ చైనా, భారత్ మధ్య డొక్లాం ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే.

ఆస్ట్రేలియా క్రికెట్ టీమ్ కెప్టెన్ స్మిత్‌పై వేటు

- బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలతో ఆస్ట్రేలియా టీమ్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌లపై వేటు
- గవర్నింగ్ బాడీతో చర్చల అనంతరం క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) నిర్ణయం
- తాత్కాలిక కెప్టెన్‌గా వికెట్‌కీపర్ టిమ్ పైనీ



మెల్‌బోర్న్ : దక్షిణాఫ్రికా జట్టుతో కేప్ టౌన్‌లో జరుగుతున్న మూడో టెస్టులో బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ స్టీవ్ స్మిత్‌తో పాటు వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌లపై క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) వేటు వేసింది. గవర్నింగ్ బాడీతో చర్చల అనంతరం వారిద్దరూ తమ పదవుల నుంచి తప్పుకునేందుకు అంగీకరించారని తెలిపింది. ప్రస్తుతం జరుగుతున్న ఈ టెస్టుకు తాత్కాలిక కెప్టెన్‌గా వికెట్‌కీపర్ టిమ్ పైనీ వ్యవహరిస్తాడని వెల్లడించింది. 'ఈ టెస్ట్ మ్యాచ్ కొనసాగాలి. అత్యవసరమనుకుంటే ఈ వ్యవహారాన్ని మ్యాచ్ ముగిసేలోగానే మేము విచారిస్తాం' అని సీఏ సీఈఓ జేమ్స్ సుదర్లాండ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం తాను చెప్పినట్లుగానే క్రికెట్ ఆస్ట్రేలియాతో పాటు ఆస్ట్రేలియా క్రికెట్ అభిమానులు తమ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెటర్ల నుంచి సత్ప్రవర్తనను ఆశిస్తున్నారు. కేప్ టౌన్ టెస్టు మ్యాచ్ సందర్భంగా అలాంటి ప్రవర్తన నియమావళి కనిపించలేదని సుదర్లాండ్ వ్యాఖ్యానించారు. కాగా, నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచాయి. అయితే ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్‌లో ఆతిథ్య సౌతాఫ్రికా బలమైన స్థితిలో ఉన్న సమయంలో ఆస్ట్రేలియా ఇలా బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడడంతో ఆ జట్టుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో టెస్టులో బాల్ ట్యాంపరింగ్ చేస్తూ ఆస్ట్రేలియా క్రికెటర్ కేమరాన్ బాన్‌క్రాఫ్ట్ అడ్డంగా బుక్కైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆటలో గెలుపు కోసం ఆస్ట్రేలియా ఎంతకైనా దిగజారుతుందంటూ ఆ జట్టుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ ఘటనపై ఆస్ట్రేలియా ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆసీస్ ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ దీనిపై స్పందిస్తూ, తాను షాక్‌కు గురయ్యానని చెప్పారు. ఇదే సమయంలో కెప్టెన్ స్టీవ్ స్మిత్‌తో పాటు ఇందులో భాగస్వాములైన ఆటగాళ్లపై వేటు వేయాలని ఆస్ట్రేలియా స్పోర్ట్స్ కమిషన్ ఆదేశించింది. ట్యాంపరింగ్ గురించి ముందే తెలిసిన కోచింగ్ స్టాఫ్‌ను కూడా తప్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఏ ఆటలోనైనా మోసపూరిత చర్యలకు పాల్పడితే స్పోర్ట్స్ కమిషన్ సహించదని తెలిపింది. ఇలాంటి చర్యలతో దేశానికి చెడ్డ పేరు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆస్ట్రేలియా ప్రధాని టర్న్‌బుల్ మాట్లాడుతూ, బ్యాగీ గ్రీన్ క్యాప్ పెట్టుకుని దేశానికి ప్రాతినిధ్యం వహించే క్రికెటర్లను చూసి దేశం మొత్తం గర్విస్తుందని అన్నారు. రాజకీయ నేతల కంటే వారికే ఎక్కువ విలువ ఉంటుందని, అలాంటివారు తప్పు చేయడం క్షమించరాని నేరమని చెప్పారు. ట్యాంపరింగ్‌కు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియాను ఆయన ఆదేశించారు.

కర్నాటకలో జేడీఎస్‌కు భారీ ఎదురుదెబ్బ



బెంగళూరు : కర్నాటకలో జేడీఎస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు రెబల్ ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేశారు. వారు కాం గ్రెస్‌లో చేరనున్నారు. రాజ్యసభ ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వోటు వేశామని చెప్పిన వారంతా శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధమైంది. జమీర్ అహ్మద్ ఖాన్, అఖండ శ్రీనివాస్ మూర్తి, చలువరాయ స్వామి, ఇక్బాల్ అన్సారీ, బాలకృష్ణ, రమేశ్ బండి సిద్దె గౌడ, భీమా నాయక్ పార్టీకి రాజీనామా చేసినట్టు జేడీఎస్ అధికార ప్రతినిధి రమేశ్‌బాబు తెలిపారు. 2016 రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ విప్‌ను ధిక్కరించి కాంగ్రెస్‌కు వోటు వేసిందుకు జేడీఎస్ వారందరినీ గతంలో సస్పెండ్ చేసింది. శుక్రవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో వారంతా కాంగ్రెస్ మూడో అభ్యర్థి అయిన జీసీ చంద్రశేఖర్‌కు వోటు వేశారు. రాజీనామా చేసిన వారిలో నలుగురు తమ సొంత నిర్ణయానుసారమే రాజీనామా చేసినట్టు పేర్కొ నడంతో వారి రాజీనామాలు ఆమోదించినట్టు స్పీకర్ కేబీ కోలివడ్ తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·

ఆకర్షణీయమైన బి.యస్.ఎన్.ఎల్ మొబైల్ టారిఫ్ ప్లాన్స్

BSNL Connecting India Faster

బి.యస్.ఎన్.ఎల్ (ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్) పోస్ట్ పెయిడ్ టారిఫ్ ప్లాన్స్

టారిఫ్ ప్లాన్ వివరాలు (rows 7 and 10: వాయిస్ ; వీడియో)

క్రమం	సేవల వివరాలు	వివరాలు	ప్లాన్ - 99	ప్లాన్ - 225	ప్లాన్ - 325	ఘర్ వాపసీ ప్లాన్	ప్లాన్ - 525	ప్లాన్ - 725	ప్లాన్ - 799	ప్లాన్ - 1125	ప్లాన్ - 1525	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ 149
1	రిజిస్ట్రేషన్ చార్జీలు రూ॥లలో		లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు
2	యాక్టివేషన్ చార్జీలు రూ॥లలో		100	100	100	100	100	100	100	100	100	100
3	సెక్యూరిటీ డిపాజిట్ (తిరిగి ఇవ్వబడని ఏమైనా) ఉంటే రూ॥లలో	లోకల్ / యస్.టి.డి	500	500	500	500	500	500	500	500	500	500
		అంతర్జాతీయ రోమింగ్	5000	5000	5000	5000	5000	5000	5000	5000	5000	5000
4	నెలవారి రెంట్ / కనీస బిల్లింగ్ రుసుము, మొ॥ రూ॥లలో		99	225	325	399	525	725	799	1125	1525	149
5	ఉచిత/డిస్కౌంట్ కాల్స్ / ఎస్.ఎమ్.ఎస్/ అనుమతించబడిన డాటా ట్రాన్స్‌ఫర్ (వర్తించబడిన షరతులు ఏమైనా) / వాడకపు విలువ	లోకల్	లేవు	లేవు	లేవు	అన్‌లిమిటెడ్	లేవు	అన్‌లిమిటెడ్*	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	100 ని॥
		యస్.టి.డి	లేవు	లేవు	లేవు	అన్‌లిమిటెడ్	లేవు	1200 ని॥*	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	
		రోమింగ్‌లో ఉచిత అవుట్ గోయింగ్ కాల్స్ నిలలో	లేవు	లేవు	లేవు	అన్‌లిమిటెడ్	లేవు	100 ని॥	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	లేవు
		ఎస్.ఎం.ఎస్	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	500	లేవు	250	250	100
		డాటా	500 MB	3000 MB	7000 MB	30GB	15000 MB	30 GB	60 GB	90 GB	ఎలాంటి అంక్షలు లేని అన్‌లిమిటెడ్ స్పీడ్	500 MB
		వాడకపు విలువ	రు.50	రు.180	రు.270	లేవు	రు.450	లేవు	లేవు	లేవు	లేవు	లేవు
6	పల్స్ రేటు		60 సె॥	1 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥
7	కాల్ చార్జీలు (రూ॥లలో)		వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో
	ఎ) లోకల్	బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్	0.7/ని॥ ; 0.7/ని॥	0.011/సె॥ ; 0.7/ని॥	0.3/ని॥ ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	0.3/ని॥ ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	1 ; 1/ని॥
		ఇతర నెట్‌వర్క్	0.7/ని॥ ; 0.7/ని॥	0.013/సె॥ ; 0.7/ని॥	0.5/ని॥ ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	0.3/ని॥ ; 0.7/ని॥	0.4/ని॥ ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	0 ; 0.7/ని॥	1 ; 1/ని॥
	బి) యస్.టి.డి	బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్	1/ని॥ ; 1/ని॥	0.013/సె॥ ; 1/ని॥	0.5/ని॥ ; 1/ని॥	0 ; 1/ని॥	0.4/ని॥ ; 1/ని॥	0.4/ని॥ ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	1 ; 1.5/ని॥
		ఇతర నెట్‌వర్క్	1/ని॥ ; 1/ని॥	0.013/సె॥ ; 1/ని॥	0.5/ని॥ ; 1/ని॥	0 ; 1/ని॥	0.4/ని॥ ; 1/ని॥	0.5/ని॥ ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	1 ; 1.5/ని॥
	సి) ఐ.యస్.డి		పి.ఎస్.టి.ఎన్. చార్జీల ప్రకారం PSTN									
8	ఎస్.ఎం.ఎస్ (రూ॥లలో)	లోకల్	1	0.5	0.5	0.5	0.3	0.0 onnet/0.3 Offnet	0.5	0.5	0.5	1.00
		నేషనల్	1	0.5	0.5	0.5	0.5	0.4	0.5	0.5	0.5	1.00
		ఇంటర్‌నేషనల్	5	5	5	5	5	5	5	5	5	5.00
9	డాటా (రూ॥లలో)	హోమ్	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	0	రు.0.01/10KB
		రోమింగ్	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	0	రు.0.01/10KB
10	జాతీయ-రోమింగ్‌లో చార్జీలు (రూ॥లలో)		వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో
		లోకల్ అవుట్ గోయింగ్	0.80/ని॥ ; 1.5/ని॥	0.012/సె॥ ; 1.5/ని॥	0.5/ని॥ ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0.5/ని॥ ; 1.5/ని॥	0.5/ని॥ ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0.8/ని॥ ; 1.5/ని॥
		యస్.టి.డి. అవుట్ గోయింగ్	0.80/ని॥ ; 1.5/ని॥	0.012/సె॥ ; 1.5/ని॥	0.5/ని॥ ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0.5/ని॥ ; 1.5/ని॥	0.5/ని॥ ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0 ; 1.5/ని॥	0.8/ని॥ ; 1.5/ని॥
		ఇన్‌కమింగ్	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥
		ఎస్.ఎమ్.ఎస్ (లోకల్/ఎస్.టి.డి/ఐ.ఎస్.డి)	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5	0.25/0.25/ 5
11	2018 యొక్క బ్లాక్ అవుట్ రోజులు (5 రోజులు)		• జనవరి 1 నూతన సంవత్సరం • మార్చి 2 హోళి • నవంబరు 5 దీపావళి ముందు రోజు • నవంబరు 6 దీపావళి రోజు • డిసెంబరు 31 సంవత్సరం చివరి రోజు									
			బి.యస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ కాల్స్ వర్తించును*									
12			ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ (రూ॥)									
	ఎ) 100 నిమిషాలు		147	262	377	వర్తించవు	607	862	వర్తించవు	1297	1757	175
	బి) 200 నిమిషాలు		235	262	377	వర్తించవు	607	887	వర్తించవు	1297	1757	290
	సి) 500 నిమిషాలు		498	476	377	వర్తించవు	607	961	వర్తించవు	1297	1757	635
	డి) 1000 నిమిషాలు		937	897	549	వర్తించవు	607	1084	వర్తించవు	1297	1757	1210

For any service details or complaints : Dial our 24 X 7 Mobile Call Centre 1800 180 1503 or 1503 (from BSNL Numbers)

బి.యస్.ఎన్.ఎల్ (ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్) ప్రీ - పెయిడ్ టారిఫ్ ప్లాన్స్

టారిఫ్ ప్లాన్ వివరాలు (rows 7 and 9: వాయిస్ ; వీడియో)

క్రమం	సేవల వివరాలు	వివరాలు	నేస్తం	పర్ సెకండ్ ప్లాన్	పర్ మినిట్ ప్లాన్	ప్రతిభా ప్లాన్	ఫైర్‌మాక్స్ ప్లాన్*	జై జవాన్
1	ఒకసారి చార్జీలు (MRP ప్లాన్ ఓచర్)		రు. 29	రు. 36	రు. 37	రు. 49	రు. 97	రు. 113
2	ఉచిత కాల్స్ / ఎస్.ఎమ్.ఎస్/ డాటా ట్రాన్స్‌ఫర్, ఏమైనా (ఒకసారి చార్జీతో పొందదగిన) రూ॥లలో		ఫ్రీ వాయిస్ కాల్స్ 600 సె బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ & 600 సె ఇతర నెట్‌వర్క్ SMSలు నెలకు 60 50MB ఫ్రీ డాటాను మొదటి మూడు నెలలకు	లేవు	లేవు	రూ 20 వాడుక విలువ, 30 రోజులకు 300 SMS లు & 1GB డేటా /నెలకు చొప్పున 3 నెలలకు	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + అపరిమిత డేటా (5GB తరువాత 80 kbps కు వేగం తగ్గించబడుతుంది)+10 SMS లు 28 రోజులకు	2700 సె లోకల్ సె.వ, 2700 సె ఇతర సె.వ 30 రోజుల లోగా వినియోగించుకోవచ్చును
3	సిమ్ రూ / అకౌంట్ చెల్లుబాటు కాలం రోజులలో		10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు
4	టారిఫ్ చెల్లుబాటు కాలం (ప్రారంభ / ప్రచార/ బేస్)		లైఫ్‌టైమ్	180 రోజులు	180 రోజులు	180 రోజులు	365 రోజులు	30 రోజులు
5	ప్లాన్ కాలపరిమితి పెరుగుటకు		ప్రతి 180 రోజులకు రూ. 200ల టాప్అప్	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా
6	పల్స్ రేటు		1 సె॥	1 సె॥	60 సె॥	1 సె॥	60 సె॥	1 సె॥
7	కాల్ చార్జీలు (ప్రారంభ / ప్రచార / బేస్, ఏమైనా ఉంటే రూ॥)		వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో
(a)	లోకల్ (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	0.012/సె॥ ; 0.04/సె॥	0.02/సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.01 సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.012/సె॥ ; 1.5/ని॥
		ఇతర నెట్‌వర్క్	0.015/సె॥ ; 0.04/సె॥	0.02/సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.01 సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.015/సె॥ ; 1.5/ని॥
		ఫిక్స్‌డ్ / విల్	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ 0.012/సె॥ ఇతర నెట్‌వర్క్ 0.015/సె॥ ; వర్తించవు	0.02/సె॥ ; వర్తించవు	1/ని॥ ; వర్తించవు	0.01 సె॥ ; వర్తించవు	1/ని॥ ; వర్తించవు	[illegible] ; వర్తించవు
(b)	యస్.టి.డి (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	0.012/సె॥ ; 0.04/సె॥	0.024/సె॥ ; 0.04/సె॥	1.3/ని॥ ; 2/ని॥	0.01 సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.012/సె॥ ; 1.5/ని॥
		ఇతర నెట్‌వర్క్	0.015/సె॥ ; 0.04/సె॥	0.024/సె॥ ; 0.04/సె॥	1.3/ని॥ ; 2/ని॥	0.01 సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.015/సె॥ ; 1.5/ని॥
		ఫిక్స్‌డ్ / విల్	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ 0.012/సె॥ ఇతర నెట్‌వర్క్ 0.015/సె॥ ; వర్తించవు	0.024/సె॥ ; వర్తించవు	1.3/ని॥ ; వర్తించవు	0.01 సె॥ ; వర్తించవు	1/ని॥ ; వర్తించవు	[illegible] ; వర్తించవు
(c)	ఐ.యస్.డి.		ISD టారిఫ్ కొరకు visit : www.bsnl.co.in					
(d)	ఎస్.ఎం.ఎస్ (రూ॥)	లోకల్	0.5	0.8	0.8	0.4	0.8	06 బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ / 07 ఇతర నెట్‌వర్క్
		నేషనల్	0.6	1.2	1.2	0.4	1.2	06 బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ / 07 ఇతర నెట్‌వర్క్
		ఇంటర్‌నేషనల్	5	5	5	5	5	5
8	డాటా (రూ॥)	హోమ్ / రోమింగ్	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB
9	జాతీయ-రోమింగ్ చార్జీలు (రూ॥లలో)		వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో
		లోకల్ అవుట్ గోయింగ్	0.8/ని॥ ; 0.05/సె॥	0.8/ని॥ ; 0.05/సె॥	0.8/ని॥ ; 2/ని॥	0.8/ని॥ ; 0.05/సె॥	0.8/ని॥ ; 2/ని॥	0.8/ని॥ ; 0.05/సె॥
		యస్.టి.డి అవుట్ గోయింగ్	1.15/ని॥ ; 0.05/సె॥	1.15/ని॥ ; 0.05/సె॥	1.15/ని॥ ; 2/ని॥	1.15/ని॥ ; 0.05/సె॥	1.15/ని॥ ; 2/ని॥	1.15/ని॥ ; 0.05/సె॥
		ఇన్‌కమింగ్	0.00 ; 0.05/సె॥	0.00 ; 0.05/సె॥	0.00 ; 1/ని॥	0.00 ; 0.05/సె॥	0.00 ; 1/ని॥	0.00 ; 0.05/సె॥
		ఎస్.ఎం.ఎస్ (లోకల్/యస్.టి.డి./ఐ.ఎస్.డి) (రూ॥)	0.25/0.38/ /5	0.25/0.38/ /5	0.25/0.38/ /5	0.25/0.35/ /5	0.25/0.35/ /5	0.25/0.38/ /5
10	స్పెషల్ బెనిఫిట్స్ ఏమైనా		1. తగ్గించబడిన లోకల్ వాయిస్ కాల్స్ చార్జీలు 5 నెలలకు (రూ 0.15/ని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ మరియు రూ 0.35/ని ఇతర నెట్‌వర్క్)	1. ఫ్రీ బండిల్ రూ.100 టాక్ విలువ FRC రూ.108తో 2. ఫుల్ టాక్ విలువ టాక్ అప్ రూ.500 నుండి రూ. 1100 మరియు రూ.1,500 రూ.2,000 రూ.2,200, రూ.2,500, రూ.3,000లకు మాత్రమే 3. [illegible]	1. ఫ్రీ బండిల్ రూ.100 టాక్ విలువ FRC రూ.107తో 2. ఫుల్ టాక్ విలువ టాక్ అప్ రూ.500 నుండి రూ. 1100 మరియు రూ.1,500 రూ.2,000 రూ.2,200, రూ.2,500, రూ.3,000లకు మాత్రమే 3. [illegible]	1. ఒక లోకల్ బి.యస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ నెంబర్ కు అపరిమిత ఉచిత కాలింగ్ 2. ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 200 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500, రూ.2000, రూ.2200, రూ.2500 & రూ.3000.	ఈ ప్లాన్ తో ప్రత్యేక STV -97 అనుమతించబడదు. FRC - 97 కి వర్తించు ఫ్రీ బెనిఫిట్లు [illegible] గమనిక: ఈ ప్లాన్ ఫైర్‌మాక్స్ ఫేజ్-1 ప్యాక్ సెట్ కొనుగోలు చేయు వినియోగదారులకు మాత్రమే వర్తించును.	1. రెండు BSNL లోకల్ నంబర్స్ మీద వాయిస్ కాల్ చార్జెస్ రూ.0.4 /ని తగ్గించబడ్డాయి. 2. రెండు BSNL నంబర్స్ కు ఉచితంగా రోజుకు 20 ని ఉపయోగించుకోవచ్చును.

క్రమం	సేవల వివరాలు	వివరాలు	అమూల్య	ప్లాన్ - 186	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ -199	ప్లాన్ - 429	ప్లాన్ - 485	ప్లాన్ -సిక్సర్	మహా ప్లాన్ - 949	ప్లాన్ మాక్సిమమ్ - 999
1	ఒకసారి చార్జీలు (MRP ప్లాన్ ఓచర్)		రు. 119	రు. 186	రు. 199	రు. 429	రు. 485	రు. 666	రు. 949	రు. 999
2	ఉచిత కాల్స్ / ఎస్.ఎమ్.ఎస్/ డాటా ట్రాన్స్‌ఫర్, ఏమైనా (ఒకసారి చార్జీతో పొందదగిన) రూ॥లలో		రూ.100 టాక్ వేల్యూ & ఉచిత 1GB డేటా 30 రోజుల లోగా వినియోగించుకోవచ్చును	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1GB డేటా/రోజుకు +100 SMS లు/రోజుకు , 28 రోజులకు.	బి.యస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ పై 2000 సె. ఉచిత వాయిస్ కాల్స్ & 2000 సె.ఇతర నెట్ వాయిస్ కాల్స్ ని 30 రోజులలోగా వినియోగించుకోవచ్చును.	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1GB డేటా/రోజుకు +100 SMS లు/రోజుకు , 81 రోజులకు.	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1.5GB డేటా/రోజుకు +100 SMS లు/రోజుకు, 90 రోజులకు	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1.5GB డేటా/రోజుకు +100 SMS లు/రోజుకు ,129 రోజులకు.	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + అపరిమిత డేటా (1GB/రోజుకు తరువాత వేగం 40kbps కు తగ్గించబడుతుంది) + 100 SMS లు/రోజుకు ,157 రోజులకు	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + అపరిమిత డేటా (1GB/రోజుకు తరువాత వేగం 40 kbps కు తగ్గించబడుతుంది) +100 SMS లు/రోజుకు, 181 రోజులకు
3	సిమ్ రూ / అకౌంట్ చెల్లుబాటు కాలం రోజులలో		10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు
4	టారిఫ్ చెల్లుబాటు కాలం (ప్రారంభ / ప్రచార/ బేస్)		180 రోజులు	180 రోజులు	180 రోజులు	180 రోజులు	180 రోజులు	180 రోజులు	365 రోజులు	365 రోజులు
5	ప్లాన్ కాలపరిమితి పెరుగుటకు		ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా
6	పల్స్ రేటు		1 సె॥	60 సె॥	1 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥
7	కాల్ చార్జీలు (ప్రారంభ / ప్రచార / బేస్, ఏమైనా ఉంటే రూ॥)		వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో
(a)	లోకల్ (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	0.012/సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.015/సె॥ ; 0.04/సె॥	0.50/ని॥ ; 2/ని॥	1/ని॥ ; 2/ని॥	0.50/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥
		ఇతర నెట్‌వర్క్	0.012/సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.015/సె॥ ; 0.04/సె॥	0.50/ని॥ ; 2/ని॥	1/ని॥ ; 2/ని॥	0.50/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥
		ఫిక్స్‌డ్ / విల్	0.012/సె॥ ; వర్తించవు	1/ని॥ ; వర్తించవు	0.015/సె॥ ; వర్తించవు	0.50/ని॥ ; వర్తించవు	1/ని॥ ; వర్తించవు	0.50/ని॥ ; వర్తించవు	0.60/ని॥ ; వర్తించవు	0.60/ని॥ ; వర్తించవు
(b)	యస్.టి.డి (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	0.012/సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.015/సె॥ ; 0.04/సె॥	0.50/ని॥ ; 2/ని॥	1/ని॥ ; 2/ని॥	0.50/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥
		ఇతర నెట్‌వర్క్	0.012/సె॥ ; 0.04/సె॥	1/ని॥ ; 2/ని॥	0.015/సె॥ ; 0.04/సె॥	0.50/ని॥ ; 2/ని॥	1/ని॥ ; 2/ని॥	0.50/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥
		ఫిక్స్‌డ్ / విల్	0.012/సె॥ ; వర్తించవు	1/ని॥ ; వర్తించవు	0.015/సె॥ ; వర్తించవు	0.50/ని॥ ; వర్తించవు	1/ని॥ ; వర్తించవు	0.50/ని॥ ; వర్తించవు	0.60/ని॥ ; వర్తించవు	0.60/ని॥ ; వర్తించవు
(c)	ఐ.యస్.డి.		ISD టారిఫ్ కొరకు visit : www.bsnl.co.in							
(d)	ఎస్.ఎం.ఎస్ (రూ॥)	లోకల్	0.4	0.8	1.0	0.25	0.8	0.25	0.25	0.25
		నేషనల్	0.4	1.2	1.5	0.35	1.2	0.35	0.35	0.35
		ఇంటర్‌నేషనల్	5	5	5	5	5	5	5	5
8	డాటా (రూ॥)	హోమ్ / రోమింగ్	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB
9	జాతీయ-రోమింగ్ చార్జీలు (రూ॥లలో)		వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో	వాయిస్ ; వీడియో
		లోకల్ అవుట్ గోయింగ్	0.8/ని॥ ; 0.05/సె॥	0.8/ని॥ ; 2/ని॥	0.0133/సె॥ ; 0.05/సె॥	0.5/ని॥ ; 2/ని॥	0.8/ని॥ ; 2/ని॥	0.50/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥
		యస్.టి.డి అవుట్ గోయింగ్	1.15/ని॥ ; 0.05/సె॥	1.15/ని॥ ; 2/ని॥	0.019/సె॥ ; 0.05/సె॥	0.5/ని॥ ; 2/ని॥	1.15/ని॥ ; 2/ని॥	0.50/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥	0.60/ని॥ ; 2/ని॥
		ఇన్‌కమింగ్	0.00 ; 0.05/సె॥	0.00 ; 1/ని॥	0.00 ; 0.05/సె॥	0 ; 1/ని॥	0.00 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥	0 ; 1/ని॥
		ఎస్.ఎం.ఎస్ (లోకల్/యస్.టి.డి./ఐ.ఎస్.డి) (రూ॥)	0.25/0.35/ /5	0.25/0.38/ /5	0.25/0.38/ /5	0.25/0.35/ /5	0.25/0.38/ /5	0.25/0.35/ /5	0.25/0.35/ /5	0.25/0.35/ /5
10	స్పెషల్ బెనిఫిట్స్ ఏమైనా		ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 200 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500, రూ.2000, రూ.2200, రూ.2500 & రూ.3000. నైట్ కాలింగ్ చార్జీలు (రా.9 గం నుండి ఉ.7 గం) పై సెకండ్ కాల్ [illegible] @ 25 పై. లోకల్ /STD.	లేవు	లేవు	ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 500 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500, రూ.2000, రూ.2200, రూ.2500 & రూ.3000.	లేవు	ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 500 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500, రూ.2000, రూ.2200, రూ.2500 & రూ.3000.	లేవు	లేవు
11	2018 యొక్క బ్లాక్ అవుట్ రోజులు (5 రోజులు)		• జనవరి 1 నూతన సంవత్సరం • మార్చి 2 హోళి • నవంబరు 5 దీపావళి ముందు రోజు • నవంబరు 6 దీపావళి రోజు • డిసెంబరు 31 సంవత్సరం చివరి రోజు							

BSNL Connecting India Faster

Follow us on: Facebook : www.facebook.com.BSNLcorporate Twitter: www.twitter.com.BSNLcorporate Instagram : www.instagram.com.BSNLcorporate YouTube: www.youtube.com.BSNLsocialmedia

For Details: Please visit BSNL Customer Care Centre (or) Call Dial our 24 X 7 Mobile Call Centre 1503 (or) 1800 180 1503 Regd. & Corporate Office: Bharat Sanchar Bhavan, H.C. Mathur Lane, Janpath, New Delhi - 110001, Corporate Identity Number (CIN): U74899DL2000GOI107739, WWW.BSNL.CO.IN

Dial our 24 X 7 Mobile Call Centre